# అభినయ

మే 2006

అభినయ మాధ్యమాల మాసపత్రిక రూ10



గానకోకిల

Editor
**Gadde Srinivasa Rao**
Associate Editor
**Gandavaram Subbarami Reddy**
Sub Editor
**P. Narayana Rao**
Parishad Reporter: **Adivi Shankar Rao**

**The only Monthly Magazine on Theatre Arts**
**With Multi Colour Title and Quality Paper & Production**

# అభినయ

అభినయ మాధ్యమాల మాసపత్రిక

**Vol. 3 RNI-APTEL/04/12589 May 2006 Issue: 5**


## Correspondents


**GUNTUR**
Karanam Suresh - 9885279328
**NARASARAOPET**
Sastry - 08647-229990
**MARKAPUR (PRAKASAM Dt.)**
Akbar Ali - 08596-225780
**TIRUPATI**
K.N.Raja - 9347046608
**VIJAYAWADA**
G.V. Hanumantha Rao - 9397832836
**TANUKU**
K. Rajyam - 9848903985
**KAKINADA**
Dr. Prasad - 98484 51201
**PALAKOLLU**
Peluri Das- 08814 - 227969
**VIZAG**
Hema - 98481 33681
**SRIKAKULAM**
M.Rama Chandra Rao - 08941-255423
**WARANGAL**
Dr.B.Umamaheswara Rao-0870-3090780
**SHAD NAGAR (MAHABUB NAGAR)**
T.V. Rangaiah - 9866258946
**NIZAMABAD**
V. Ramana Murthy - 9440633114
**MANCHARIAL**
Gollapalli Jayaraju - 9247496185
**KARIMNAGAR**
M.A. Karim - 94404 88571
**BELLARY (KARNATAKA)**
Raju. S. Kulkarni - 09880132147
**BANGLORE**
P. Venkateswarlu- 09341320597
**PUNE**
V. Ravindar - 020-56218925
**CHENNAI**
Gudimetla Chennaiah - 044-25541572
**PONDICHERY**
K. Venkata Krishna - 9442253558


తెలుగు నాటక యుగకర్త కందుకూరి జయంతిని తెలుగు నాటక రంగ దినోత్సవంగా ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం ప్రకటించటంతో ఆంధ్ర దేశంలోని కళాకారులకు మరొక స్వప్నం నెరవేరినట్లయింది. ఇక నుండి ఏప్రిల్ 16 ప్రభుత్వం జరిపే తెలుగు నాటక రంగ దినోత్సవమౌతుంది. ఈ పండుగ ముఖ్యమంత్రి సమక్షంలో ప్రతిసంవత్సరం జరిపితే తెలుగు నాటక రంగ దినోత్సవం ప్రయోజనమౌతుంది. తెలుగు నాటక రంగ అభివృద్ధికి మార్గ దర్శకాలను రూపొందించాల్సిన సమయం వచ్చింది. తెలుగు నాటక రంగ దినోత్సవాన్ని అతి తక్కువ సమయంలో జి. ఒ తెచ్చి ప్రకటించడానికి కృషి చేసిన నాటకాభిమానులైన అధికారులకు, నాటక రంగ పెద్దలకు కళాకారుల తరఫున అభినయ కృతజ్ఞతలు తెలియజేస్తుంది.

'అభినయ' ప్రారంభించిన ముఖ్య ఉద్దేశం తెలుగు నాటకాభివృద్ధి జరగాలని. నాటక ప్రదర్శనల నాణ్యత ఎన్నో సంవత్సరాల నుండి మెరుగు పడక పోవడంతో 'అభినయ' ఆవైపు దృష్టి సారించింది. ప్రదర్శన అయిన వెంటనే అందరు బాగా వచ్చిందనే చెబుతారు. బాగాలేనిది బాగాలేదని చెబితే మనకి నచ్చదు. అందుకే ఆ బాధ్యత 'అభినయ' తీసుకుంది. ప్రఖ్యాత నటులు, పండితులు బుర్రా సుబ్రహ్మణ్య శాస్త్రి గారిని 'నంది' 2003 పద్య నాటకాలపై సమీక్షలు రాయమని కోరగా ఆయన సహృదయంతో అంగీకరించారు. వ్యతిరేక పరిస్థితులలో అభినయ సమీక్షలు మొదలైనాయి. పొగడ్తలకు అలవాటు పడ్డ కళాకారులకు సమీక్షలు విషగుళికలుగా అనిపించాయి. ఆ తరువాత 'నంది' 2004లో ప్రదర్శించిన 32 నాటకాలు, నాటికలని ప్రముఖ రచయిత, నాటక విమర్శకులు గండవరం సుబ్బరామిరెడ్డి గారు సమీక్షించారు. గత సంవత్సరం తిరుపతిలో జరిగిన వెంకటేశ్వర నాట్య కళా పరిషత్ పద్య నాటక సమీక్షని అనేక విభాగాల్లో అనుభవం గడించిన గేదెల రామారావు గారు చేశారు. 'నంది' 2005 సమీక్షని పద్య నాటకాన్ని గేదెల రామారావుగారు సాంఘిక నాటకాలు, నాటికల్ని గండవరం సుబ్బరామిరెడ్డి గారు సమీక్షిస్తున్నారు. గత రెండేళ్లుగా చేస్తున్న సమీక్షల వల్ల విష గుళికలనిపించినవి కాస్తా హోమియో గుళికలుగా పని చేస్తున్నాయి. అనేక మంది సీనియర్ నటులు కూడా సమీక్షల ద్వారా తప్పుల్ని సరిదిద్దు కున్నామని చెప్పారు. సమీక్షలకు పాఠకుల నుండి, కళాకారుల నుండి విపరీతమైన స్పందన లభిస్తుంది. సమీక్షలు నిష్ణాతులైన వారిచేతనే రాయిస్తున్నాం. ఎవరిని ఆకాశానికి ఎత్తాలనికాని, పాతాళానికి తొక్కాలని కాని, బురద చల్లే ఉద్దేశ్యం కాని 'అభినయ' కు లేదు. ఎప్పటికి రాదు. 'అభినయ' సమీక్షలని నిశితంగా గమనించి, ఆ తరువాతనే ప్రచురిస్తుంది. సమీక్షలు రచయిత వ్యక్తిగత అభిప్రాయమే కాని అది 'అభినయ' అభిప్రాయంగా భావించకూడదు.

మీ...

గద్దె శ్రీనివాసరావు
ఎడిటర్


Cover Page : **Abburi Vara Prasada Rao** Artist : **S. Rambabu**



*Address for Correspondence*

A B H I N A Y A **Telugu Theatre Monthly**
**# 6-1-181/1, Old C.I.B. Quarters, Opp. Line to Trinethra Super Market,**
**Khairatabad, Hyderabad - 500 004. A.P.**
*Cell: 9391111622 Fax: 040 - 40209930*
**Website : www.avkf.org**
**E-mail : abhinayamonthly@yahoo.co.in**



**Published with the Financial aid of**
**Sangeet Natak Akademi (New Delhi)**

# బాలల నాటక రంగం - ఆవశ్యకత

అల్తాఫ్

పిల్లల్లో కలిగే తాత్కాలికమైన సంతోషం, వారు అనుభవించబోయే జీవిత కాలపు తృప్తిని నాటకాలు అందిస్తాయనడంలో అనుమానం లేదు. నిజానికి చిన్నపిల్లలకు నాటకాల వల్ల అనేక ఉపయోగాలు ఉన్నాయి. నాటకాల్లో ప్రతిబింబించే పెద్దల జీవితాలు, వారి మధ్య జరిగే సంబంధాలు, అనుబంధాలు ఇవ్వన్నీ కూడ, వారు గడప బోయే జీవితాలకు పాఠాలుగా ఉపయోగపడుతాయి. వారికి తెలియకుండానే వారిలో మానవ జీవిత సంబంధాలు పట్ల ఒక స్పష్టమైన అవగాహన ఏర్పడుతుంది. సృజనాత్మకత, కల్పనాశక్తి పెంపొందింపబడతాయి. సామాజికపరమైన సమస్యల పట్ల సరైన అవగాహన కలగడమే కాకుండా, వారు శారీరకంగాను, మానసికంగాను వృద్ధి చెందడానికి నాటకాలు ఎంతగానో తోడ్పడ తాయి.

నాటకం అన్నది వివిధ కళలతో సంబంధం కలిగి ఉన్న ప్రక్రియ. సంగీతం, నాట్యం, అభినయం దీనిలో అంతర్భాగాలు. మన దేశంలో సంస్కృత నాటకాల తరవాత అనేక రకాలైన నాటక ప్రక్రియలు వచ్చాయి. కొన్ని కాల గర్భంలో కలిసిపోతే మరికొన్ని ప్రయోగాలకే పరిమితమైనాయి. మిగిలినవి అనాదరణకు గురై కొడిగడుతుంటే, మరికొన్ని ఓత్సాహికుల ఆదరణ తో వర్ధిల్లుతున్నాయి. వీటన్నిటికి భిన్నమైనది బాలల నాటక రంగం.

చిన్న పిల్లలు నటించిన లేదా పెద్ద వాళ్ళు చిన్నపిల్లల కోసం ప్రదర్శించిన, ఆ నాటకాలను ఎక్కువ సంఖ్యలో పిల్లలు వీక్షించి నప్పుడే అది బాలల నాటకం అవుతుంది. ఆధునిక నాటక రంగం మాదిరిగానే బాలల నాటక రంగం లో క్రియేటివ్ డ్రామా, థియేటర్ ఫర్ ఎంగ్ ఆడియన్స్, పాటిస్పెషన్ థియేటర్, థియేటర్ ఫర్ చిల్డ్రన్స్ అండ్ యూత్, చిల్డ్రన్స్ మైమ్ థియేటర్, చిల్డ్రన్స్ ఇంప్రువైజేషనల్ థియేటర్, చిల్డ్రన్స్ ఫోక్ థియేటర్, చిల్డ్రన్స్ ఏప్పేట్ర్ థియేటర్, చిల్డ్రన్స్ మ్యూజికల్ థియేటర్, చిల్డ్రన్స్ సింగింగ్ థియేటర్, చిల్డ్రన్స్ మాస్క్ థియేటర్ అంటు పలు ప్రదర్శనా పద్ధతులు ఉన్నాయి. అయితే వీటిలో కొన్నిటిని మాత్రమే మనదేశంలో అనుసరిస్తూ, పిల్లల చేత నాటకాలు ప్రదర్శింపజేస్తున్నారు.

బ్రిటిష్ వారి కాలంలో చిన్న పిల్లల చేత రిహార్సల్స్ చేయించి, పాఠశాలల వార్షికోత్సవా లలో వారి చేత విరివిగా నాటకాలు ప్రదర్శింప జేసేవారు. ఆ తరువాత దేశంలో అక్కడక్కడ చిల్డ్రన్స్ థియేటర్ పేరున అనేక సంస్థలు పుట్టి, బాలల నాటక రంగ వికాసానికి ఇతోధికంగా కృషి చేసాయి. కాని ఆ ప్రయత్నం స్వాతంత్ర్యానంతరం అంత సంతృప్తికరంగా సాగినట్లు లేదు. ముఖ్యంగా ఆనాటి రేడియో కార్యక్రమాలలో చిన్నపిల్లల నాటకాలు క్రమం తప్పకుండా వచ్చేవి. ఆకాశవాణి కాస్తా ప్రసార భారతిగా రూపుదాల్చే సరికి మిగిలిన కార్యక్రమాలతో పాటు బాలల నాటకాలు కూడ మందగించాయి. ప్రస్తుతం హైదరాబాదు వంటి మహానగరాలలో ఈ చిన్న పిల్లల నాటకాలు, బాలల నాటక రంగంపై అభిమానం, ఆసక్తి ఉన్నవారి ప్రోత్సాహంతో, పరిషత్తుల పద్ధతుల్లో ఏర్పాటు చేయడం జరుగుతున్నాయి. ఇక నిన్నటి వరకు పాఠశాలల వార్షికోత్సవాలలో క్రమం తప్పకుండా ప్రదర్శింపబడుతూ వచ్చిన బాలల నాటకాల స్థానంలో, రికార్డింగ్ డాన్స్‌లు ప్రవేశ పెట్టబడడం, నేడు దిగజారుతున్న విద్యా సంస్థల వ్యాపార ధోరణికి అద్దం పడుతున్నాయి.



బాలల నాటికలో ఒక దృశ్యం

టి.వి., కంప్యూటర్ వంటి ఆధునిక ప్రచార సాధనాల ప్రభావంతో పాటు, డాక్టర్, ఇంజనీర్ వంటి పట్టాల కోసం తల్లిదండ్రుల నుండి వస్తున్న ఒత్తిడి వల్ల నేడు పిల్లలు బాలల నాటక రంగానికి దూరమౌతున్నారు. దాంతో వారిలో సృజనాత్మకత కొరవడుతున్నది. ఈ స్థితి మరింత కాలం కొనసాగితే మన విద్యా, సాంస్కృతిక, సామాజిక రంగాల్లో చైతన్య వంతులైన, ప్రతిభవంతులైన వారి కరువును మనం ఎదుర్కో వలసి ఉంటుంది. ప్రతిది వ్యాపార ధోరణితో ఆలోచించి, ఆచరిస్తున్న నేటి కాలంలో, తల్లిదండ్రులు తమ పిల్లలను సంపాధించే సాధనాలుగా చూస్తున్నారే తప్ప, వారిలోని కళాత్మకతను గుర్తించలేక పోతున్నారు. నిన్నటి వరకు కళారంగంలో ధృవతారలుగా వెలిగిన నటీనటులు, దర్శకులు, రచయితలు, కవులు, భావుకులు నేడు మనకు కనిపించక పోవడానికి కారణమిదే. ఆ ప్రమాదాన్ని పసికట్టి నందునే మన కేంద్ర ప్రభుత్వం వివిధ కళలతో పాటు బాలల నాటక రంగానికి విద్యాపరంగా పెద్ద పీఠ వేసింది. సెంట్రల్ నార్మల్ సిలబస్‌లో పిల్లల చేత నాటకాలు వేయించడం తప్పని సరి చేసింది. దీనికి రాష్ట్ర ప్రభుత్వం కూడ ఇంకా స్పందించ వలసి ఉంది. ఈ నటక ప్రక్రియ వల్ల పిల్లలకు అనేక ప్రయోజనాలు ఉన్నాయి.

వివరీతమైన మానసిక ధోరణులు అలవడక పోవడం, నలుగురిలో కలిసి పోయే కలివిడి తనం, సరైన సమయంలో సరైన నిర్ణయాలు తీసుకునే చురుకుదనం, ప్రతి విషయాన్ని కూలంకుషంగా అర్థం చేసుకోవడం, ప్రతి పనిలో చురుగ్గా పాల్గొనడం, ప్రతి విషయంలో ముందుండే తత్వం, సరైన ఋజువర్తన కలిగిన గుణం

ఇత్యాది సుగుణాలను బాలల్లో పెంపొం దింప జేసే నాటక ప్రక్రియ పట్ల పిల్లలను ఆకర్షించజేయడంలో ప్రభుత్వాలతో పాటు, తల్లిదండ్రులు కూడ చొరవ తీసుకో గలిగినప్పుడే మన బాలల నాటక రంగం ఉజ్వలంగా వెలు గొందే అవకాశం ఏర్పడుతుంది.

కవర్ స్టోరీ

# రంగస్థలాన్ని 'రాగ' రంజితం చేసిన 'అబ్బూరి'

కనమాల రాఘవులు

అదొక తియ్యని ముచ్చట, నలభై అయిదేళ్ళ నాటి ముచ్చట. నా చిన్ననాటి ముచ్చట. నా ఒక్కడిదే ఏమిటి? పల్లెటూరి పిల్లగాళ్ళ కేరింతల ముచ్చట. పెళ్ళి పందిట్లో 'మైకు' మోగందే 'మజా'యే లేదు. ఆ మోగడం, అలా ఇలా కాదు. గుబలదిరి పోవాలి. గుండెలు కువకువ లాడాలి. ఘంటసాల గారి'నమో వెంకటేశా... నమో తిరుమలేశా' అనే పాటతో



అబ్బూరి వరప్రసాద రావు

మొదలయ్యేది మైకు గోల. ఆ తర్వాత సినిమా పాటలతో ఊరు ఊరంతా హోరెత్తి పోయేది. మధ్య మధ్యలో ఆట విడుపుగా పౌరాణిక నాటకాల్లోని పద్యాల్ని గురిపెట్టి, జనం గుండెలపైకి వదిలేది మైకు. పద్యాల రుచి తెలిసిన పెద్దలు మైమరచి వినే వాళ్ళు. మాలాంటి పిల్లలం పద్యాల్ని వల్లె వేయడంలో, రాగాల్ని అనుకరించడంలో పోటీ పడే వాళ్ళం. పెళ్ళి సందడి ముగిసిన మరుక్షణం మా సందడి మొదలయ్యేది. నాలుగు కర్రల్ని భూమిలో దిగేసి, దుప్పట్లతో నాలుగు దిక్కుల్నీ కప్పేసి, ముఖాలకు బూడిదో, నాసిరకం పౌడరో మప్పేసి, చిత్రాతి చిత్రమైన వేషాలతో రంగస్థలం మీద తయారయ్యే వాళ్ళం. మా పిల్ల చేష్టల్ని పెద్దలు మురిపెంగా చూసేవారు. పద్యాలు... పద్యాలు... ఎన్నెన్ని పద్యాలు... వచ్చీరాని పద్యాలు రాయబారం పద్యాలు, కర్ణ సంవాదం పద్యాలు, శ్రీ రామాంజనేయ యుద్ధం పద్యాలు, భీమాంజనేయ యుద్ధం పద్యాలు...ఒకటేమిటి? మాకు రాని పద్యాలు లేవు. అలాగని, పూర్తిగా వచ్చిన పద్యాలూ లేవు.

ఆ వచ్చీరాని పద్యాలకే జనం మురిసి పోయే వాళ్ళు. ఏదేదో బాణీ అనే వాళ్ళు... ఇతను పాడింది అదిగో... ఆయన 'ఫక్కీ'లో అనే వాళ్ళు. ఈ 'ఫక్కీ' అనే పదంలో ఎక్కువగా 'అబ్బూరి ఫక్కీ' అనే మాట తరచుగా దొర్లుతుండేది నాటక ప్రియుల మాటల్లో. ఇంతకూ ఎవరీ 'అబ్బూరి'? ఎందుకు ప్రజలంతగా మెచ్చుకున్నారు ఆయన బాణీని? ఆనాటి రసజ్ఞులింకా ఎందుకు మర్చిపోలేకుండా ఉన్నారు ఆయన సంగీతాన్ని?

ఈ తరం మరిచి పొయిన మధుర గాయకుడు, మహానటుడు కీర్తిశేషులు అబ్బూరి వరప్రసాద రావు. సుమధుర సంగీత నాటక సామ్రాజ్యంలో ఆయనదొక విలక్షణమైన బాణీ. పౌరాణిక నాటకరంగ చరిత్రలో ఆయనదో ప్రత్యేక మైన పేజీ. వీరిది కృష్ణాజిల్లా, ఉయ్యూరుకు దగ్గర్లోని పెనుమకూరు. వీరి తండ్రి నరసింహారావు గారు కరణీకం చేసేవారు. నరసింహారావు చల్లమ్మ దంపతుల ఆరుగురు కొడుకుల్లో ఆఖరివాడు అబ్బూరి. ఆరుగురు కొడుకుల్లో అయిదుగురు రంగస్థల కళాకారులు కావడం, నాటకరంగ సేవచేయడం, అరుదైన విషయమే కాదు, ఆ తల్లి దండ్రులు చేసుకున్న పూర్వజన్మ సుకృతం. వరప్రసాద రావు స్కూలు ఫైనల్ వరకు చదువు కున్నారు. కొన్నాళ్ళ పాటు గవర్నమెంటు ఉద్యోగం చేశారు.

వరప్రసాదరావు తన అన్నయ్యలతో పాటు తెనాలి వెళ్ళి అక్కడ స్థిరపడ్డారు. అప్పట్లో తెనాలి కళలకు కాణాచిగా సుప్రసిద్ధమై ఒక వెలుగు వెలుగుతోంది. అబ్బూరి సోదరులు 'ఆంధ్ర డ్రమెటిక్ కంపెనీ' స్థాపించి, ఆంధ్రదేశ మంతటా నాటక ప్రదర్శనలిస్తుండే వారు. వరప్రసాదరావు అచిరకాలంలోనే గొప్ప గాయకుడిగా గుర్తింపు పొందారు. చక్కని రూపం, ఎత్తరి విగ్రహం, శ్రావ్యమైన గాత్రం, దిగ్గంతులైన అన్నల ప్రోత్సాహం, వెరశి అబ్బూరి పరిపూర్ణ గాయకుడి గా, మహానటుడిగా రూపాంతరం చెందాడు. రంగస్థలంపై 'సైరన్' మోతలా వినిపించే ఆయన కంఠం మెల్లగా, సుతిమెత్తగా, పీలగా ఉండేదట; ఇంట్లో మాట్లాడేటప్పుడు. 'ఇంత సిగ్గరివి... నంగనాచిలా మాట్లాడే వాడికి స్టేజిపైన అంత గొంతెలా వస్తుందయ్యా నీకు' అని వదినెలు పరిహాసాలాడే వారట. ఆయన నవ్వి ఊరుకునే వాడట.

### శ్రీ కృష్ణపాత్రను చిరస్మరణీయం చేసిన అబ్బూరి

తిరుపతి వేంకటకవుల అపూర్వ సృష్టి 'పాండవోద్యోగ విజయాల'ను అజరామరం చేసిన మహాశిల్పుల్లో అగ్రగామి అబ్బూరి. శ్రీకృష్ణ పాత్రను రాగ రంజితం చేసి, ఆ పాత్ర పట్ల 'క్రేజ్'



అబ్బూరి వరప్రసాద రావు



'అభినయ' ఏప్రిల్ సంచికని కందుకూరి విగ్రహం వద్ద తెలుగు నాటక దినోత్సవం సందర్భంగా ఆవిష్కరిస్తున్న తాళ్లూరి శివరామ కృష్ణారావు చిత్రంలో అనేక మంది నాటక ప్రముఖులు

పెంచిన వాడు అబ్బూరేనని ఆయన సహనటులు అంటుంటారు. డ్రామా కాంట్రాక్టర్లకు కనక వర్షం కురిపించిన పాత్ర ఆయన శ్రీకృష్ణ పాత్ర. ఒకే రాత్రి మూడు పట్టణాల్లో శ్రీ కృష్ణునిగా దర్శన మిచ్చిన గాయక నటుడు అబ్బూరి. విజయవాడలో ఒకటో కృష్ణుడు; మంగళగిరిలో రెండో కృష్ణుడు; గుంటూరులో మూడో కృష్ణుడు... ఇలా సాగేది ఆయన జైత్రయాత్ర కాలవ్యవధిని దృష్టిలో వుంచుకొని వేషం విప్పనీయకుండా, నాటకాల కాంట్రాక్టర్లే ఆయనను కార్లలో తిప్పేవారట. 'అబ్బూరి' లేని నాటకమా అని ప్రేక్షకులు పెదవి విరిచేవారట. ఆయన పాత్ర ముగిసిన తర్వాత థియేటర్లు ఖాళీ అయిన సందర్భాలు అనేకం.

**హరిశ్చంద్ర పాత్రకు వన్నె తెచ్చిన అబ్బూరి**

బలిజేపల్లివారి సత్యహరిశ్చంద్రీయం ఆంధ్ర దేశాన్ని ఉర్రూత లూగిస్తున్న రోజులవి. గుంటూరుకు చెందిన హరి ప్రసాదరావు, బందరు నివాసి డి.వి. సుబ్బారావు తదితరులు హరిశ్చంద్ర పాత్రకు తమకు తామే సాటి అనిపించుకున్నారు. ఆ పాత్రను ఇంకా సానబెట్టాలనే తపనతో అబ్బూరి ప్రత్యేకంగా కృషి చేశారు. హరిశ్చంద్ర పాత్ర పోషణలో ఒక కొత్త ఒరవడిని సృష్టించాడు. శ్రీ కృష్ణుడి పాత్ర నన్ను గాయకుణ్ణి చేస్తే, హరిశ్చంద్రుడి పాత్ర నటుడ్ని చేసిందని ఆయన చెప్పుకునే వారట. తను నటించిన పాత్రలలో, అత్యంత ప్రీతీ పాత్రమైనది హరిశ్చంద్రుడి పాత్రేనని సన్నిహితుల్తో చెప్పేవారట.

చిలకమర్తి గారి గయోపాఖ్యానం లోని కృష్ణార్జునుల పాత్రల్ని కూడా ఆయన అవలీలగా పోషించే వారు. చింతామణిలో బిల్వమంగళుడు, పాదుకాపట్టాభిషేకంలో శ్రీరాముడు, బొబ్బిలి యుద్ధంలో విజయ రామరాజు, శ్రీరామాంజనేయ యుద్ధంలో శ్రీరాముడు, తులాభారంలో శ్రీ కృష్ణుడు, ఇలా ఆనాడు ప్రఖ్యాతి గన్న నాటకాలన్నింటిలోనూ ముఖ్యపాత్రలు ధరించి వేలాది అభిమానుల్ని సంపాదించుకున్నాడు అబ్బూరి.

**ఊరూరా సన్మానాలు – నిలువెత్తు నీరాజనాలు**

సమకాలీకుల్లో లబ్దప్రతిష్టులైన మహా నటులందరితోనూ నటించిన ఘనత ఆయనది. స్థానం వారు చిత్రాంగి – అబ్బూరి సారంగధరుడు; బేతా వెంకట్రావు ఆంజనేయుడు – అబ్బూరి శ్రీరాముడు; సూరిబాబు దశరథుడు – అబ్బూరి శ్రీరాముడు; ఇలా ఎన్నెన్నో కాంబినేషన్‌లు ఊరూరా సన్మానాలు. ఈ కాంబినేషన్లు ఒక ఎత్తు, పులిపాక వెంకటప్పయ్య గారితో అబ్బూరి కాంబినేషన్ ఒక్కటే ఒక ఎత్తు. పౌరాణిక నాటకాల్లో కాస్తో కూస్తో పరిచయం ఉన్న ప్రతి ప్రేక్షకుడికి 'కర్ణసందేశం' గ్రామఫోను రికార్డు పరిచయమే. రంగ స్థలంపై వారిద్దరూ పోటీ పడి పద్యాలు పాడేవారట. ఎవరు గొప్పగా పాడారని తేల్చి చెప్పడం కష్టంగా ఉండేది. వీరిద్దరి కాంబినేషన్‌లో 'కర్ణ సందేశం' పద్యాల్ని రికార్డు చేసి ఆంధ్ర దేశంపై వదలాలని హెచ్.ఎం.వి. గ్రామ ఫోను కంపెనీ వారు చాలా కాలం ప్రయత్నించి, చివరికి పి. సూరి బాబు గారి చొరవతో సాధించ గలిగారు. అలాగే 'రాయబారం' గ్రామ ఫోను రికార్డులు కూడా, అబ్బూరికి ఎంతో పేరు ప్రఖ్యాతులు తెచ్చి పెట్టాయి. 'చెల్లియొ... చెల్లకో..., అలు గుటయే యెరుంగని అజాత శత్రువు; జెండాపై కపిరాజు... సంతోషంబున సంధి చేయుదువె... ఈ నాలుగు పద్యాలు పాడిన తర్వాత రికార్డులో కొంత ఖాళీ మిగిలి పోయిందట. ఆ ఖాళీ పూరించడానికి ఆ పద్యాల్లోని ఒక్కొక్క చరణాన్ని రిపీట్ చేశారట అబ్బూరి. ఆ రికార్డులో అదే విశేషమై కూర్చుంది. ప్రేక్షకులకు ఆ 'వరవడి' విపరీతంగా నచ్చింది. రికార్డు వచ్చిన తర్వాత నటించిన నాటకాల్లో అలాగే పాడాలని ప్రేక్షకులు 'వన్స్‌మోర్'లు కొట్టారు. ఈ విషయం అబ్బూరి అన్నగారి కుమారుడు రామకృష్ణ ప్రసాద్ చెప్పారు.

రాగాన్ని విపరీతంగా సాగదీసి, గిరికీలు కొట్టించి, పద్యాల అందాల్ని పాడుచేసే ప్రక్రియ అబ్బూరితోనే మొదలయ్యిందని కొందరి నాటక ప్రియుల వాదన. ఈ వాదనలో కొంత నిజం ఉన్నట్లు అనిపించినా, ఆయన పద్యంలోని అర్థాన్ని, అందాల్ని పాడు చేశాడని అంటే ఏకీభవించలేం. అందుకు సాక్ష్యం ఇప్పటికీ అందుబాటులో వున్న ఆయన గ్రామఫోను రికార్డులే, ఆయన పాడిన పద్యాలు భావస్ఫోరకంగా ఉంటాయి. పద్యంలో అర్థం ఎక్కడా చెడదు. ఎందుకంటే, ఈ తరానికి చెందిన చాలా మంది నటుల్లా ఆయన పద్యం మధ్యలో పదానికి పదానికి



కళావాణి రాజమండ్రివారి 'కౌముది' అవార్డు అందుకున్న డా॥ జి. రవికృష్ణ

మధ్య రాగం తీయరు... చరణానికి, చరణానికి మధ్య చక్కని విరుపులు విరుస్తారు. పద్యం ఆసాంతం చదివిన తర్వాతే రాగంలో సుమధుర మైన సంగతులు వేస్తారు. అందుకనే వాటికి 'అబ్బూరి సంగతులు' అన్న పేరొచ్చింది.

భావప్రకటనకు అబ్బూరి ఎంత విలువ ఇస్తారో తెలుసుకోవడానికి ఆయన పాడిన 'మడుగు సీను' పద్యాలే సజీవ సాక్ష్యం. ఆ పద్యాల్లో ఒకటి, రెండు తప్ప మిగిలినవి తిరుపతి వేంకటకవుల పుస్తకంలో కనబడవు. మడుగు సీనులో కృష్ణుడి పాత్ర వెలితిగా, తేలిపోయినట్లు ఉందని ఆయనకు అనిపించిందట. అందుకే సందర్భోచితంగా కరుణశ్రీ జంధ్యాల పాపయ్య శాస్త్రిగారి చేత కొన్ని పద్యాలు వ్రాయించి, చక్కని రాగాలతో పాడి ఆ ఘట్టాన్ని సుందరంగా తీర్చి దిద్దారు. 'మడుగు సీను'లో వినిపించే 'మడుగున దాగియున్న ప్రమాదము తప్పదు రాజరాజా... 'నీ వలనన్ సమస్త భూవలయంబున గల్గు ఎన్నియొ జీవులు అంతరించినవి; 'ధారుణిపై మహోరుధిర జ్వాలలు ఏరులై పారినగాని నీ మనసు మారినదా' ఈ పద్యాలన్నీ నిజంగా నాటక ప్రియుల్ని రంజింపజేసే మణిపూసలే...

ఇంతటి కీర్తి ప్రతిష్టల్ని ఆర్జించి, అభిమానుల గుండెల్లో చెరగని ముద్రవేసిన



తెలుగు నాటక దినోత్సవ సందర్భంగా ఏర్పాటైన 'చైతన్య స్రవంతి' ఆధ్వర్యంలో పేద మహిళకు కుట్టు మిషన్ల పంపిణీ చేస్తున్న సంస్థ అధ్యక్షుడు సుబ్బారావు

అబ్బూరి చాలా మంది కళాకారుల మాదిరే తన పతనాన్ని తానే కొనితెచ్చుకున్నాడు. 'ఇంత తెలిసి యుండి ఈ గుణమేలరా' అన్నట్లు, సురాపానానికి బానిస అయ్యాడు. ఆరోగ్యం సన్నగిలింది. క్షయ వ్యాధి ఆయన్ని పీల్చి పిప్పిజేసింది. కొన్నాళ్ళు మదనపల్లి శానిటోరియంలో ఉండి వచ్చాక కొంత తేరుకున్నాడు. మరలా ఆంధ్రదేశం పై విరుచుకు పడ్డాడు. తన గానామృతంతో నటరాజుకు నీరాజ నాలర్పించాడు. మరలా ఆరోగ్యం దెబ్బతింది. తుదకంటూ రంగస్థలంపై జైత్రయాత్ర సాగిస్తూనే, నరసరావుపేట సమీపంలోని యల్లమంద గ్రామంలో నాటకం వేయడానికి వెళ్ళి, 1966 మే నెల 19వ తేది అక్కడే కన్నుమూశాడు. షుమారు పాతికేళ్ళ పాటు ఆంధ్ర ప్రేక్షకుల్ని సమ్మోహితం చేసిన అబ్బూరి బాణీ శాశ్వతంగా మూగ బోయింది. ఆయన గతించినా, ఆ అమర గాయకుడి వాణి అక్కడక్కడా వినబడుతూనే ఉంటుంది. తెలుగు పద్యం ఉన్నతంవరకు 'అబ్బూరి బాణీ' సంగీత ప్రియుల్ని వెన్నంటే ఉంటుంది. ఈ తరం, రాబోయే తరం గాయకులు పాడే పద్యాల్లో 'అబ్బూరి సంగతులు' విధిగా విన్పిస్తూనే ఉంటాయి. పౌరాణిక నాటక రంగంపై ఆయన వేసిన 'ముద్ర' అలాంటిది.❖


**సుప్రసిద్ధ నాటక రచయిత డాక్టర్ కందిమళ్ళ సాంబశివరావు రచించిన ఆరునాటికలు ఉప్పుకప్పురంబు,**

**సారాసంహారం, ముద్రారాక్షసం, నల్లసముద్రం, వఱడు, ఖడ్గసృష్టి నాటికలు**



**అనగనగా ఆరు నాటికలు**



**పేరుతో నాటికల సంపుటిగా వెలువడింది.**

**పేజీలు : 152, వెల : రూ. 150/-, పోస్టేజి ఉచితం.**

**కావలసిన వారు తమ ఎం.ఒ./డి.డి.లను 'అభినయ' పేరిట పంపండి. మాకు అందిన వారం రోజులలో**

**అనగనగా ఆరు నాటికలు పుస్తకాన్ని మీకు పంపిస్తాము.**

**చిరునామా :**

**ఎడిటర్, అభినయ మాసపత్రిక, 6-1-181/1, ఓల్డ్ సి.ఐ.బి. క్వార్టర్స్, ఖైరతాబాద్, హైదరాబాద్ - 500 004.**

**సెల్ : 9391111622**

# 'నంది' 2005 పద్యనాటకాలపై సమీక్ష

గేదెల రామారావు

(గత సంచిక తరువాయి)

## పంచమధర్మం

**ప్రదర్శకులు : నవోదయా ఆర్ట్స్ అకాడమీ, సికింద్రాబాద్, రచన : సాయిబ్రహ్మానందం గొర్తి, సంగీతం : టి. రాజబాబు, ఆహార్యం : జి. కేశవ రామ్ (సురభి), సెట్స్ & లైటింగ్ : శ్రీ కృష్ణ దేవరాయలు (సురభి), దర్శకత్వం : ఎమ్. రమణ మూర్తి.**



'పంచమ ధర్మం'లో బాబూ రాజు, భాగి శివశంకర శాస్త్రి

**కథామూలం :** శ్రీమదాంధ్ర మహాభారతాన్ని ఆది కవి నన్నయభట్టు (11వ శతాబ్ది) ఆది, సభా పర్వాలను, అరణ్య పర్వంలోని చతుర్థాశ్వాసంతో "శారదా రాత్రులుజ్జ్వల... పరిపూరితంబులై". అనే 142వ పద్యం వరకు (1056-61 మధ్య) రచించగా సుమారు 200 సంవత్సరాల తర్వాత కవిబ్రహ్మ తిక్కన (1210-1290) విరాట నుండి స్వర్గారోహణ వరకు 15 పర్వాలు రచించగా మరో 50 సంవత్సరాల తర్వాత ప్రబంధ పరమేశుడను ఎఱ్ఱాప్రెగ్గడ అరణ్య పర్వశేషాన్ని ''స్ఫుర దరుణాంశు రాగరుచి... శారదవేళ జూడగన్". అనే పద్యంతో ప్రారంభించి చతుర్థాశ్వాసం నుండి సప్తమాశ్వాసంతో పూర్తి చేశాడన్నది అందరికీ తెలిసింది. అరణ్య పర్వాన్ని పూరిస్తే ఏమవు తుందో అనే సంశయాన్ని పక్కనబెట్టి పూరణకు పూనుకోవడం ఓ విశేషమైతే, తన కొక (వర్ణనా త్మక) శైలి వున్నా, "తద్రచ నయకా" అనునట్లు నన్నయ శైలి (ప్రసన్న కథాకథనం - అక్షర రమ్యత - సూక్తినిధిత్వం) నే సాధ్యమైనంత వరకు అనుసరిస్తూ 1599 గద్యపద్యాలను రచించి, తన పేరు చెప్పికొనక "ఇది సకల సుకవిజన వినుత నన్నయ భట్టు ప్రణీతంబైన..." అని నన్నయ పేరునే చెప్పడం, ఏ రాజరాజ నరేంద్రుడు "జన వినుత... మహాభారత... తెనుగున వచియింపు' ' మని నన్నయను కోరినాడో ఆ నరేంద్రునే సంబోధిస్తూ 250 సం॥ల తర్వాత వారి పేరు మీదనే పూర్తిచేసిన ఎఱ్ఱన ఔదార్య, ఉదాత్త, ఉత్తమ సంస్కార, నిగర్వ, నిస్వార్థ, మహోత్కృష్ట గుణాలు. కవితా లోకానికి నాటికి, నేటికి, ఏ నాటికి స్మరణీయులు - ఆచరణీయాలు. ఆ మహాను భావుడు పూరించిన అరణ్యపర్వం పంచమా శ్వాసంలో 7వ వచనం తో ప్రారంభించి. 140 గద్య పద్యాలలో చెప్పిన పతివ్రత (భానుమతి అని నాటక కర్తపెట్టిన పేరు). కౌశిక, ధర్మవ్యాధుల కథలు ఈ నాటక కథకు మూలం.

**నాటక కథా సంగ్రహం :** శంకర భగవ త్పాదులు అభిషేకం నిర్వహించే నిమిత్తం కాశీ విశ్వేశ్వరాల యానికి వస్తున్నారని, ఇతర కులాల వారిని ఆలయ పరిసరాల నుండి తరిమేస్తారు శిష్యులు. అందుకు పరమశివుడు చండాలుని రూపంలో వచ్చి శంకర భగవ త్పాదులకు కనువిప్పు కలిగించేందుకు, కులం శరీరానికే గాని ఆత్మకు కాదని, త్రేతాయుగంలో శూద్రకులంలో పుట్టిన ధర్మ వ్యాధుని, బ్రాహ్మణ కులంలో పుట్టిన కౌశికుని కథ చెబుతాడు. నాటకం ఫ్లాష్‌బ్యాక్‌కు వెళు తుంది. (భారతంలో ఈ కథను మార్కండేయుడు ధర్మరాజు కు చెబుతాడు అదో ఫ్లాష్‌బ్యాక్).


2. కౌశికుడనే విప్రుడు విద్యాసముపార్జనకై వృద్ధులైన తల్లి దండ్రులను, ఇంటిని వదిలి వెళ్ళిపోతాడు. ఒకనాడు చెట్టుకింద కూచొని వుండగా అతని నెత్తిన రెట్ట వేసిందో పిట్ట. అందుకా గ్రహించి, పైకి చూడగా కాలిపోతూ నేల రాలింది. (నిశ్చేతనంబై నేల పడినదని భారత కథకాగా, కాలిపోతూ పడటం నాటకంలోని అతిశయోక్తి).

3. భిక్షాటనకు వెళ్లిన కౌశికుడు ఓ పతివ్రత చేసిన ఆలస్యానికి ఆగ్రహించగా ఆమె, అతిథికన్న నాపతిసేవయే మిన్న, అదీగాక నీ కోపానికే చావడానికి నేను కొక్కెరనుగాను. నీవు తక్షణమే మిథిలకు వెళ్లి ధర్మవ్యాధుడను కిరాతకుని వద్ద ధర్మసూక్ష్మములు తెలుసుకొమ్మని చెప్పగా (ఆక్షణమే కదలి మిథిలకు వెళ్లినట్టు భారత కథ) ఆశ్రమానికి వెళ్లి ముందుగా శిష్యుని మిథిలకు పంపి ధర్మవ్యాధుని ఉనికిని కనుగొని వచ్చాక కౌశికుడు వెళ్లినట్టు నాటకంలో కథ.

4. మిథిలా నగరంలో ధర్మవ్యాధుని మాంసం దుకాణం దగ్గరకు వచ్చిన కౌశికుని పలకరించి, శిష్యుని ద్వారా ఇంటికి పంపి, తరువాత ధర్మ వ్యాధుడు వెళతాడు. (కౌశికుని చూసిన వెంటనే ధర్మవ్యాధుడే ఇంటికి తీసుకువెళతాడు. శిష్యుని పాత్రలేదు భారతంలో) కౌశికునికి ధర్మవ్యాధుడు, పరమధర్మాలు, కులధర్మాలు, కర్మ ఫలితాలు, శిష్టా చారాలు, అహింసా స్వరూపాలు, ధర్మ సూక్ష్మాలు, జీవలక్షణాలు మొదలైన "అఖిల ధర్మాలు సంక్షేప రూపంలో" తెలియజెప్పి, తల్లిదండ్రుల సేవయే నిజమైన మూలధర్మము. అది నీవు విస్మరించావు. వెంటనే వెళ్లు అనగానే జ్ఞానోదయమైన కౌశికుడు ఇంటికి వెళ్లి తల్లిదండ్రుల సేవలో తరిస్తాడు. (ధర్మ వ్యాధుడు కౌశికుని వెంటరాడు భారతంలో).

5. ఈ కథ చెప్పడం పూర్తయాక నాటకం మళ్లీ ఆలయంలోనికి వస్తుంది. 'పంచమధర్మ' నిర్వచనంతో పరిసమాప్తమవుతుంది.

**సందేహం :** ఈ నాటకంలోని శంకర భగవత్పాదు



'పంచమ ధర్మం'లో బాబూ రాజు, భాగి శివశంకర శాస్త్రి తదితరులు



'పంచమ ధర్మం'లో భాగి శివశంకర శాస్త్రి, రఘువీర్, శ్రీలక్ష్మి, సుభాష్

లెవరు? ఆది శంకరాచార్యులేనా? ఐతే పంచమ ధర్మ బోధనార్థమై సాక్షాత్పరమ శివుడు ప్రత్యక్షమై. ఈ కథ చెబితే గాని, ఆది శంకరులకు అందునా, 'జీవునకు బ్రహ్మమునకు భేదము లేదు. బ్రహ్మ మొక్కటే సత్యము, తక్కినదంతామిధ్య, జీవుడు ఆత్మజ్ఞానము పొందినపుడు బ్రహ్మమును పొందును అదియే మోక్షము' అని 'అద్వైతము' ను ప్రవర్తింపజేసిన ఆచార్యులకు తెలియదా? సంస్కృత భారతమును చదివియుండరా?

**శీర్షిక :** వివరించినా విశదంకాని క్లిష్టత వుందీ నాటక నామధేయంలో. ఏది ధర్మం? ధర్మము ఏకమా? అనేకమా? ఇది పంచమ ధర్మమైతే, ప్రథమాది ధర్మములేవి? 'పంచమం' తర్వాత ధర్మములెన్ని? అది ఏవి? "యధాయధాహి ధర్మస్య - ధర్మ సంస్థాపనార్థాయ - సర్వధర్మాన్ పరిత్యజ్య - ధర్మంతు సాక్షాద్భగవత్ప్రణీతమ్" - అని పేర్కొనే గీతాధర్మాలేవి? అవి ఎన్ని? అలాగే 'ధర్మస్తత్త్వ ధర్మనమ్' అనే 'దండి'గాని, 'అలౌకికత్వా... ధర్మః' అనే వాత్స్యాయనుడు, వాల్మీకి, వ్యాసాదులు ఎందరో మహానుభావులు ఎన్నో ధర్మాలను పేర్కొన్నారుగాని ధర్మాల సంఖ్య చెప్పినట్టులేదేమో?

**ఇతరుల పద్యాలు :** ఈ నాటకంలో ఎర్రనగారి పద్యాలు విరివిగా వాడుకున్నారు. **ఉదా:-** నీవు కదుధర్మ విధుడవు (5-31), ఎంతయు వృద్ధులై (5-120), నాదైన భాగ్యవశమున (5-125), జన్మమిట్టిది చరితంబు (5-136) మొ॥. ఇంకా అంబన వాంబుజోజ్వల-వేదం బుల్-జ్ఞానంబుల్ - వేదపురాణ-యాఖండేందు మొదలైన అన్యకుర్తృక ములైన పద్యాలు ఈ నాటకంలో ఉపయోగించు కున్నారు. కాని, ఆ విషయం 'నంది'కి పంపిన నాటక ప్రతిలో పేర్కొనలేదు. సరికదా నాటక ప్రదర్శనకు ముందయినా "ఇందలి పద్యములు ఫలానా వారివి" వాడుకున్నవి "ఇవి" అని చెప్ప లేదు. ఎర్రన గారు తన పేరు తనుగా బైటకు చెప్పుకోక పోయినా మనం చెప్పాలి. అది మన ధర్మం.

**సంగీతం :** పద్యాలకు కూర్చిన బాణీలు బాగానే వున్నాయి. ఎలక్ట్రానిక్ కీబోర్డు మీద నేపథ్య సంగీతం భావయుక్తంగా వినిపించారు. హార్మోణియం - కీబోర్డు, తబలా ఉపయోగించారు. శివ తాండవానికి మృదంగ వాయిద్యం టేప్‌రికార్డరు ద్వారా వినిపించారు. వాయిద్యాలతో లైవ్ ఇవ్వాల్సింది.

**సెట్స్ :** ఈ నాటకంలో ఆరు ప్రధాన రంగాలు చూపించారు. అలంకరణ బాగానే వుంది. 1. ఆలయంలో రెండుద్వారాలు, శివలింగం, నందీశ్వరుడు, స్థంభాలు. 2. కౌశికుని ఇల్లు వెనకగోడ - ద్వారం - తులసికోట - కిటికీలోంచి, ఇంటి మధ్యగా ఎత్తయిన అరుగు. 3.అడవి తెర చెట్టు కటౌట్, చెట్టుముందు అరుగు, కుడి పక్క పర్ణశాల ముందుభాగం కటౌట్. 4. భానుమతి ఇల్లు. వెనుకటి ద్వారాలే. ముఖద్వారం సజెషన్, కవ్వం, 5. ధర్మవ్యాధుని మాంసం అంగడి. మాంస శకలాల మోల్డింగ్, కత్తి, మొద్దు, వెనక తెల్లని తెర. (వీధి తెరవేస్తే బాగుండేది). 6. ధర్మ వ్యాధుని ఇల్లు. ద్వారం, చెరో పక్క కిటికీలలోంచి మంచాలపై పవలించే తల్లిదండ్రుల వెనుక ద్వారం వగైరా. రంగాలంకరణకు శ్రద్ధ తీసి కొన్నారు. శ్రమించారు.

**లైటింగ్ :** ఆలయంలో, శివతాండవానికి, ఫ్లాష్‌బ్యాక్‌కి, కౌశికుడు, భానుమతి పాత్రలను చెరో పక్క మార్చి, మార్చి చూపడానికి, ధర్మ వ్యాధుని ఇంటి కిటికీ ల్లోంచి తల్లి దండ్రులు చెరోకిటికీ దగ్గర శయనించి ఉన్న దృశ్యానికి, చక్కగా లైటింగ్ ఏర్పాటు చేశారు.

**మేకప్ :** సుమారు 29 మంది నటీనటుల పాత్రల రూప కల్పన, ఆభరణాలు, దుస్తులు బాగున్నాయి.

## పాత్రలు - పాత్రధారులు :

**1. కౌశికుడు : (భాగిశివశంకరశాస్త్రి)** శరీరం, రూపం, వేషం, పాత్రకు సరిపోయాయి. వాచికము, ఆంగికము బాగున్నాయి. కాని గొంతులో శ్రావ్యత లోపించింది. రాగాలాపనలో గమకాలు తిరగలేదు. పద్యాలకు, నాట-బిలహరి-హిందోళం-మాండ్-మధ్యమావతి మోహన్-షణ్ముఖప్రియ-వలజి-దుర్గ-సింధుభైరవి-తిలాంగ్-హంసానంది-భాగేశ్వరి. ఉదయరవి చంద్రిక మొ॥ రాగాలను వినిపించారు. ఎంచు కున్న రాగాలు మంచివైనా, గళం సహకరించక కమ్మదనమనిపించలేదు. ఇక నటన విషయానికి వస్తే, పాత్ర నిడివి ఎక్కువైనా, వివిధ భావాల ప్రకటనకు అవకాశం తక్కువ. అభిజాత్యం, ఆగ్రహం, పశ్చాత్తాపం ఈ పాత్రకున్న ప్రధాన రసాలు. తల్లి, కొడుకు కాళ్ల మీదపడి వెళ్లొద్దని ప్రాధేయపడిన సన్నివేశంలో - తల్లిదండ్రులపై ప్రేమ-జ్ఞాన సముపార్జనాపేక్షల మధ్య సంఘర్షణ లేకుండా నిర్లక్ష్యంగా విదిలించుకుని వెళ్లిపోవడం లో పాత్రకు ఔచిత్యం, పాత్రధారికి అవకాశం తగ్గేయి. భానుమతితో సన్నివేశం బాగా నడిచింది. చివర్లో ఇంటికి చేరాక తల్లిదండ్రుల దుస్థితికి ప్రతి స్పందన బాగా అభినయించారు. మిగిలిన సన్ని వేశాల్లో అభిజాత్యం, తప్పని చెబితే తలవంచడం. 'నీవు నాడు జ్ఞానబిష్' అనే మాట తడబడింది.

**2. భానుమతి (జమునా రాయలు) :** ఈ పాత్ర పరిధి సుమారుగా 20 నిముషాలు. అయినా పాత్రధారిణి మంచి ప్రతిభనే కనబరిచారు. వివిధ రసపోషణకు అవకాశమున్న సన్నివేశాలు లేవు. పతివ్రతా ధర్మం వ్యక్తపరిచే పతిశుశ్రూష, ఆపై ఆగ్రహించిన కౌశికునికి, సత్య, ధర్మ పతివ్రతా ప్రయోజన బోధన, ఈ ఘట్టంలో నటనా ప్రతిభకు అవకాశం లేదు. ఇక గానం-శ్రావ్యమైన గొంతు.



'పంచమ ధర్మం'లో రఘువీర్, బాబూ రాజు, భాగి శివశంకర శాస్త్రి



'పంచమ ధర్మం'లో హైమావతి, టి. లక్ష్మీ ప్రసాద్

సులభంగా తిరిగే గమకాలు, మంచి నాదంలో కల్యాణి - ఆనందభైరవి-అభోగి, పహాడి రాగాలలో పద్యాలు అతి మధురంగా ఆలపించారు. 'షట్కర్మల నాచరించు' అనే మాట తడబడింది.

**3. ధర్మవ్యాధుడు (టి. బాబూరాజు) :** నాటక సగభాగంలో వచ్చి చివరి వరకు వున్న మరో ప్రధాన పాత్ర. నటన, భావ ప్రకటన, వాచికం, కంఠస్వరం బాగున్నాయి. ఈతని గొంతులోనూ మంచి నాదముంది, గమకాలూ అవలీలగా తిరిగాయి. భైరవి-కల్యాణి అఠాణా-దేశ్-హిందోళం-కానడ-మోహన-చక్రవాకం-చారుకేశి-మధ్యమావతి రాగాలలో పద్యాలు శ్రావ్యంగా అన్నారు. ముఖ్యంగా చారుకేశి-చక్రవాకం రాగాలను హాయిగా వినిపించారు. ఈ పాత్ర పని కూడా ధర్మబోధనే తప్ప వివిధ రస పోషణకు ఆస్కారం లేదు.

**4. కౌశికుని తల్లి (హైమావతి) :** పాత్ర పరిధి తక్కువైనా, పద్యాలు లేక పోయినా, నటనకు అవకాశమున్న పాత్ర, సెంటిమెంట్ పుష్కలంగా పండించే సన్నివేశాలున్న పాత్ర. కొడుకును వెళ్ల వద్దని బ్రతిమాలిన సన్నివేశం కదిలించింది. అలాగే కొడుకు ఆసరా లేని వార్ధక్యాన్ని, అశక్తతను, అంధత్వాన్ని, ఆస్థితిలో కూడా భర్తపై అనురాగాన్ని మహత్తరంగా అభినయించి, అత్యున్నతమైన అభినయ స్థాయిని ప్రదర్శించారు. "చచ్చామా బ్రతికామా అని చూసి పోవడానికి వచ్చావా?... నీ జ్ఞానంతో మాకు చూపును తెప్పించగలవా?" అనే మాటలు, తలిదండ్రుల్ని వట్టించుకోని కొడుకుల గుండెల్లో గుచ్చుకుంటాయి. ఈ దృశ్యాన్ని ఇంతగా పండించిన నటులు, రచయిత, దర్శకుడు అభినందనీయులు.

**5. కౌశికుడు తండ్రి (టి. లక్ష్మీ ప్రసాద్) :** పైన చెప్పిన విశేషణాలు, ప్రశంసలు ఈ పాత్ర ధారికి కూడా పునరా వృతం చేయాలి. నటనలో పరిపక్వత కనిపించింది. కొద్ది సేపున్న పాత్రలే అయినా వీరిద్దరూ ఒకరికొకరు పోటీపడి నటించారు. కలశంలో నీళ్లు ఒలిగి పోయినపుడు, తూలి నేలపడి, ముదిమిని, అనపాయంతను చూపులేమిని బాగా అభినయించారు. ప్రతిభావంతమైన నాటకీయతకు ఉదాహరణ ఇలాంటి సన్నివేశాలే. ఇవే రచయితకూ, దర్శకునికీ, నటీనటులకు పేరు తెచ్చేవి.

**6. నకులుడు (రఘువీర్) :** ప్రాధాన్యత లేని సాధారణమైన చిన్నపాత్ర. ధర్మవ్యాధుని మాంసం అంగడిలో పనిచేసే సహాయకుడు. పద్యాలు లేవు. ఎక్కువ సంభాషణలూ, వాదోపవాదాలూ లేవు. అయితే సన్నివేశంలో అతి సహజంగా విలీనమై నటించిన తీరు బాగుంది. ధర్మవ్యాధుడూ కౌశికుడూ మాట్లాడుకునేటప్పుడు, తనపని తాను చేసుకుంటూ వారి మాటలు వింటున్న తీరు గొప్పగా వుంది. చాలా సహజమైన ప్రతిస్పందన కనబర్చారు. ధర్మవ్యాధుని ఇంట్లో భోజనానంతరం సద్బ్రాహ్మణుని సత్కరించే ఆచారముందని ధర్మవ్యాధుడంటే, కౌశికునే సత్కరిస్తాడని అతనూ, నకులుడూ (ప్రేక్షకులు కూడా) అనుకుంటారు. అయితే నకులుడే అర్హుడు, అతనే సద్బ్రాహ్మణుడు అని ప్రకటించి ధర్మవ్యాధుడే స్వయంగా సత్కరిస్తుంటే, హఠాత్తుగా అంతటి గౌరవం, అదీ కౌశికుని కాదని తనను ఎన్నుకున్నందుకు పట్టరాని సంతోషంతో ఉక్కిరిబిక్కిరై, ఒకే ఒక మాటతో, ఉచ్ఛ్వాస నిశ్వాసలతో చిన్నగా ఏడుస్తూ, ఆశ్చర్యాన్ని, ఆర్ద్రతను, ఆనందాన్ని ఏకకాలంలో మిళితంచేసి అభినయించిన తీరు బాగుంది. నాటకంలోని బలమైన, సెంటిమెంట్ పండించిన సన్నివేశాలలో ఇదొకటి.

**7. చండాలుడు (నాగేశ్వరరావు) :** ఇదీ చిన్నపాత్రే. అయినా బాగానే చేశారు. శ్లోకం, శంకరుభగవత్పాదులతో వాదన, బోధన బాగా చెప్పారు. చేశారు. పరిధి తక్కువైనా బాగా చేసిన వారిలో ఈయననూ చెప్పవచ్చు.

**8-9 ధర్మవ్యాధుని తల్లిదండ్రులు (శ్రీలక్ష్మి-సుభాష్) :** వీరివీ నామమాత్రపు వేషాలే. ఉన్నంతలో బాగానే చేశారు.

**10 నుండి 29 :** మిగిలిన 20 పాత్రలూ కథాగమనానికీ సన్నివేశంలో నిండుదనానికి తోడ్పడేవేగాని. ప్రత్యేకత లేనివి. అప్రధాన పాత్రల సంఖ్య తగ్గితే ప్రధాన పాత్రలకు మరికొన్ని సన్నివేశాలు కల్పించేందుకు సమయం మిగిలేది. మరికొన్ని పాత్రలను బలోపేతం చేయడానికి వీలుండేది.

**దర్శకత్వం :** రచయిత ఇచ్చిన నాటకాన్ని 29 పాత్రలతో రిహార్సల్సు నిర్వహించి పాత్రల స్వభావాలను ఆవిష్కరించి, గ్రూపింగ్, మూమెంట్స్, సీనిక్ డిజైన్, ఫ్రేం సెట్టింగ్ చేయడంలో దర్శకుని కృషి కనిపించింది. కథలో ఉపన్యాసం, నీతిబోధన సింహభాగాన్నాక్రమించి, నాటకీయతను, సంఘర్షణను, సెంటిమెంట్‌ను పండించే సన్నివేశాలు తగ్గినందున దర్శకుడే మీ చేయలేదు. ఇందులో ప్రధాన కథ ఎవరిది? కౌశికునిదా? ధర్మవ్యాధునిదా? అందులో ఇంకో ఉపకథ భానుమతిది. ఈ ముగ్గురి కథలకు మూలమైనది శంకర భగవత్పాదుల కథ. కథలు ఎక్కువైతే కథా శరీరం తగ్గుతుంది. మజ్జిగ చిక్కగా ఉండాలంటే మంది తగ్గాలి. మొత్తంపై నటీనటులు, సాంకేతిక నిపుణులు శ్రమించి ప్రదర్శనను రక్తి కట్టించారనే చెప్పవచ్చును. ❖



'పంచమ ధర్మం'లో హైమావతి, టి. లక్ష్మీ ప్రసాద్, భాగి శాస్త్రి

# 'నంది' 2005 సాంఘిక నాటకాలు, నాటికలపై సమీక్ష


గండవరం సుబ్బరామిరెడ్డి

(గత సంచిక తరువాయి)

## గుండెతలుపు తట్టని నాటకాలు

## షోకాజ్ నోటీస్

**రచన, దర్శకత్వం : ఎస్.కె.మిశ్రో, సమర్పణ : బహురూప నట సమాఖ్య, విశాఖపట్టణం.**



'షోకాజ్ నోటీస్'లో ఒక దృశ్యం

చలన చిత్రాల ప్రభావం నేటి సమాజం మీద ఎంతో ఉంది. ముఖ్యంగా యువతరం వాటి ప్రభావానికి లోనై ఎంతో నష్టపోతోంది. అశ్లీల, అసభ్య, భీభత్స చిత్రాలు యువతరాన్ని తప్పుత్రోవ పట్టిస్తున్నాయి. మానభంగాలు, కిడ్నాపులు, కొట్లాటలు, వింతవింత పద్ధతుల్లో హత్యలు, జుగుప్సాకరమైన నృత్యాలు, రెండర్థాల మాటలు, పాటలు – ఒకటేమిటి అన్ని దుర్లక్షణాలకు నిలయంగా ఉంటున్నాయి నేటి చలన చిత్రాలు. ఈ చిత్రాల వైఖరిని పెద్దలు ఖండించినా, నిరసించినా వాటికి సెన్సార్ సర్టిఫికెట్ లభిస్తూనే ఉంది. ప్రజలు ఆ చిత్రాలను వేలం వెర్రిగా చూస్తూ బ్రహ్మరథం పడుతున్నారు. శతదినోత్సవాలు చేసుకొంటున్నాయి ఆ చిత్రాలు ! ఆ చిత్రాల ప్రదర్శనకు సర్కారీ ముద్ర ఉంది. ప్రజల ఆమోదం ఉంది. కందకులేని దురద కత్తిపీట కెందుకు అని చిత్ర నిర్మాతలు ప్రశ్నించడంలో అర్థం ఉంది. ఎందుకంటే ప్రజలు చూస్తున్నారు గనుక వాళ్ళు తీస్తున్నారు – వీళ్లు తీస్తున్నారు గనుక ప్రజలు అలాంటి చిత్రాలు చూస్తున్నారు. ఇదొక చక్రనేమి క్రమం. ఈ విష పరిణామానికి బాధ్యులెవరు?... చిత్ర నిర్మాతలు కాదు. ముమ్మాటికీ ప్రజలే ! నైతిక విలువలు లేని ఒక చిత్రం విడుదలైతే, దాన్ని తిరస్కరించి డబ్బాలు వెనక్కి పంపించే చైతన్యం ప్రజల్లో వచ్చిన రోజు ఏ నిర్మాతా అశ్లీల చిత్రాలు తీసే సాహసం చెయ్యడు. తప్పు మన దగ్గర పెట్టుకొని కవుల్ని, నిర్మాతల్ని, దర్శకుల్ని నిందించి లాభంలేదు. As you sow so shall you reap.

పెళ్లికి ముందు కన్యలకు సెక్సు అనుభవం వుంటే ఫరవాలేదు అని ఓ సినిమా తార ఇటీవల ఓ పత్రికలో స్టేట్ మెంటు యిచ్చినందుకు తమిళనాడు ప్రజలు ఉద్యమం లేవదీశారు. వ్యవహారం కోర్టు దాకా వెళ్లింది. అలాంటి చైతన్యం తెలుగు ప్రేక్షకుల్లో వుంటే ఇద్దరు పెళ్లాలతో, అక్రమ సంబంధాలతో అర్ధనగ్న నృత్యాలతో సినిమా లొస్తుంటే చూస్తూ వూర్కుంటారా? సరే – ఆ సంగతి అలా పోనివ్వండి.


యస్.కె. మిశ్రో రచించి, దర్శ కత్వం వహించి నంది నాటకోత్సవాల్లో ప్రదర్శించిన 'షోకాజ్ నోటీసు' నాటకంలో రెండు అంశాలు ప్రధానంగా కనిపిస్తాయి. 1. సమాజం మీద దుష్పరిణామాలను చూపే, సభ్యతా పరిధుల్ని దాటిన చలన చిత్రాలను, వాటి నిర్మాతలను నిరసించడం, 2. సినిమా పరిశ్రమలో తెచ్చుకొన్న పేరును క్యాష్ చేసుకొని రాజకీయ రంగంలో ప్రవేశించే వ్యక్తుల వైఖరిని విమర్శించడం. ఇలా రెండు సమస్యలను కలగా పులగం చేసి రెండు గుర్రాల మీద స్వారీ చేయటం వల్ల ప్రధాన లక్ష్యం ప్రేక్షకులకు అంతుచిక్కకుండా పోయింది.

సినిమాకథను సంపాదించటం కోసం ప్రయత్నాలు చేయటం దగ్గర్నుంచీ అశ్లీల దృశ్యాలను చిత్రీకరించటం వరకూ ఒక భాగమైతే, రాజకీయాల్లోకి ఎగబ్రాకడానికి యత్నించడం మరో భాగమైంది. నాటకంలో ఒక నిర్దిష్టమైన కథగాని, సమగ్రమైన పాత్రచిత్రణ గాని, ఆసక్తి కలిగించి ఆకట్టుకొనే సన్నివేశాలుగాని యీ నాటకంలో మృగ్యం. ప్రదర్శన అదొక "బేబే" ప్రదర్శనలా సాగింది. అశ్లీల చిత్రాలను నిర్మించటంలో నిర్మాతలను తప్పు పట్టడంలో సారంలేదు. ఎందుచేతనంటే సినిమా నిర్మాతలు చేస్తున్నది కళాసేవకాదు – వ్యాపారం ! ఎలా తయారు చేస్తే సరుకు అమ్ముడవుతుందో అదే నిర్మాత ఆలోచిస్తాడు. సరుకు బాగుంటే ప్రేక్షకుడు కొనుక్కొంటాడు. బాగా లేదనుకొంటే కొనడు. కానీ ప్రస్తుత కాలంలో సినిమా సరుకు ఎలావున్నా కొనడానికి ఎగబడుతున్నాడు ప్రేక్షకుడు. కనుక నిర్మాత మీద వేలెత్తి చూపే అవకాశం లేదు.

ఇక సినిమా వ్యక్తులు రాజకీయాల్లో ప్రవేశించడాన్ని కూడా తప్పు పట్టలేం. గూండాలు, రౌడీలు, రేపిస్టులు, అవినీతిపరులు, సంఘ



'షోకాజ్ నోటీస్'లో ఒక దృశ్యం



'షోకాజ్ నోటీస్'లో ఒక దృశ్యం

విద్రోహక శక్తులు రాజకీయాల్లో ప్రవేశించి అందలాలెక్కి ఊరేగుతున్న ఈ కాలంలో సినిమా వ్యక్తులు రాజకీయాల్లో ప్రవేశిస్తే తప్పేమిటి? అందర్నీ సమదృష్టితో ఆదరించి అక్కున చేర్చుకొనే ఓటరు మహాశయులున్నప్పుడు సినిమా వ్యక్తుల ప్రవేశాన్ని ప్రత్యేకంగా ఆక్షేపించవలసి అగత్యం అసలే లేదు.

ఆ విధంగా తీసుకొన్న రెండు సమస్యలు రెండూ నిస్సారంగా తేలిపోయాయి. ప్రదర్శన విసుగు పుట్టించింది.

మిత్రో ఒక పరిషత్తుకి నాటకం తెస్తున్నా రంటే, వస్తువులో, ప్రదర్శనలో కొత్తదనం ఉంటుందని ఆశిస్తారు నాటకాభిమానులు. ఏ ప్రత్యేకతాలేని 'షోకాజ్ నోటీస్' లాంటి నాటకాల వల్ల నిరాశ పడతారు. సీనియర్ నటులు, దర్శకులు నేటి తరానికి ఆదర్శప్రాయంగా ఉండాలే గాని, యిలాంటి అరకొర ప్రదర్శనల వల్ల గతంలో గడించిన కీర్తికి నష్టం వాటిల్లుతుందని గ్రహించాలి. ఈ నాటక ప్రదర్శన గూర్చి ఒక్కమాటలో చెప్పాలంటే 'It is a bad play enacted by a set of good actors'.

**(వచ్చే సంచికలో మరికొన్ని నాటకాలు)**

# ఆలోచనకు ఆస్కారం ఇచ్చిన నాటికలు

## మిస్డ్ కాల్


**రచన : వల్లూరి శివప్రసాద్, దర్శకత్వం : నాయుడు గోపి, సమర్పణ: గంగోత్రి, పెదకాకాని.**

మనుగడ కోసం ప్రతిమనిషికి జీవన పోరాటం (struggle for existence) తప్పదు. సుఖంగా బ్రతకడానికి డబ్బు కావాలి. ఎంత కావాలి అనే ప్రశ్నకు సమాధానం ఆకాశమే హద్దు. ధనార్జన పట్ల ద్వేషం ప్రకటిస్తారు అందరు. కాని డబ్బు కోసం అందరూ పాటుపడేవాళ్లే – ఇది మానవ నైజం. మనిషి అవసరాలను తీరుస్తుంది కనక డబ్బు సంపాదించటంలో తప్పులేదు. అయితే – కుటుంబ జీవితంలో కాపాడు కోవాల్సిన ఆప్యాయత, అనురాగ బంధాలకు దూరంగా జరిగిపోతూ ధనార్జనకు పెద్దపీట వేసినపుడే ప్రమాదం ముంచుకొస్తుంది. అప్ర మత్తంగా వుంటే ఇది అనివార్యమైన ప్రమాదంగా భయపెట్టలేదు. నిర్లక్ష్యంగా ఉన్నపుడే అది సవరించుకోలేని విషయ సమస్యగా పరిణమిస్తుంది. డబ్బు చేజారితే మళ్లీ సంపాదించుకోవచ్చు, కాని మానవ సంబంధాలలోని మధురిమను కోల్పోతే అది తిరిగి రాదు. డబ్బు ఆ వెలితిని పూడ్చలేదు. కౌటుంబిక జీవితంలో ప్రేమానురాగాలను పదిలంగా పరిరక్షించుకోమని సందేశమిస్తుంది 'మిస్డ్ కాల్' నాటిక.

అంతే కాదు. పిల్లల కెరియర్ కోసం ఎంతైనా వెచ్చించడానికి సాహసించే తల్లిదండ్రులు, ఆ పిల్లల క్యారెక్టర్ గురించి పట్టించుకోవడం లేదు. "సెల్‌ఫోన్‌లో మిస్డ్ కాల్ చూసుకోవచ్చు. మళ్ళీ మళ్లీ మాట్లాడుకోవచ్చు. కాని కుటుంబ సంబంధాలు మిస్డ్ కాల్స్‌లాంటివి కాదు. కుటుంబంలో ఒకరి కొకరి మధ్య ఉండాల్సిన అనుబంధాలు, ఆత్మీయతలు ఒక్కసారి మిస్ అయితే మళ్లీ తిరిగి పొందలేం. వేలాది మైళ్ల దూరాన్ని క్షణాల్లో యాంత్రికంగా పట్టుకో గలుగుతున్నాం. కాని మనిషికి మనిషికి మధ్య పెరుగుతున్న దూరాన్ని మాత్రం పట్టుకోలేక పోతున్నాం... ఒకే ఇంట్లో మనుషులున్నా, మనసుల మధ్య మాత్రం అంతులేని దూరం. ఒకప్పుడు ఆ ఇంటి వాళ్లు ఈ ఇంటి వాళ్లకు పరాయి వాళ్లు... కాని ఇప్పుడు ఏ ఇంటి వాళ్లకు ఆ ఇంటివాళ్లే పరాయి వాళ్లయి పోతున్నారు" ఈ పరిస్థితిని అధిగమించక పోతే కుటుంబ జీవనం అస్తవ్యస్థమై పోతుందని బలంగా హెచ్చరించారు, రచయిత శివప్రసాద్, యీ నాటిక ద్వారా.

నగర జీవితాన్ని నేపథ్యంగా తీసుకొని మలచిన యీ నాటికలో కథ చాల చిన్నది. కిశోర్ (గుమ్మడి నాగేశ్వరరావు) పద్మ (యస్.లక్ష్మి) భార్యాభర్తలు. ఇద్దరూ ఉద్యోగం చేస్తూ పిల్లల్ని చదివిస్తుంటారు. కిశోర్ తండ్రి కుటుంబరావు (నాయుడు గోపి) కూడా వాళ్లతోనే ఉంటుంటాడు. ఉద్యోగ బాధ్యతలతో కొడుకూ కోడలు, చదువుల కోసం మనవడూ మనవరాలు ఉరుకులు పరుగులు తీస్తూ వుండటంతో, ఎప్పుడూ ఒంటరిగా మిగిలి పోతుంటాడు కుటుంబరావు.

కొడుకు, కూతురు చదువుల్లో ప్రథమ స్థానంలో నిలవాలన్న ఆరాటం తప్ప వాళ్ల ప్రవర్తన గూర్చి పట్టించుకొనే తీరికలేదు తల్లిదండ్రులకు. తత్ఫలితంగా కీర్తి (డి. విజయలక్ష్మి) ఆకతాయిల వలలో చిక్కుకొని పోలీసుల దృష్టిలో పడుతుంది. "బ్లూ ఫిలిమ్" (నీలిచిత్రం) కేసులో కీర్తిని అరెస్టు చెయ్యడానికి పోలీసులు ఇంటి కొచ్చినప్పుడు గాని కూతరు ప్రవర్తన గురించి పెద్దలకు తెలియదు. కేసు వివరాలు పత్రికల్లో ప్రకటించబడటంతో ఇంటి పరువు బజారున పడుతుంది. ఇదంతా



'మిస్డ్ కాల్'లో డి. విజయ, నాయుడు గోపి, బి. కృష్ణ



'మిస్డ్ కాల్'లో లక్ష్మీ, గుమ్మడి నాగేశ్వరరావు


జరిగిన తర్వాత తల్లిదండ్రులకు జ్ఞానోదయం అవుతుంది. చేతులు కాలిని తర్వాత ఆకులు పట్టుకొని ఏం లాభం ?

కుటుంబ సభ్యుల్లో పరస్పర సంబంధం లోపించి ఎవరికి వారుగా ప్రవర్తించినపుడు సంభవించే దుష్పరిణామాలను వివరించటం ఒక అంశమైతే – పెద్దలు పిల్లల కెరియర్‌కి ప్రాధాన్య మిచ్చి వాళ్ల క్యారెక్టర్ గురించి నిర్లక్ష్యం చేయటం మరొక అంశం. అంతేకాదు మనుషుల్లో స్వార్థ చింతన పెరిగిపోయి మనసు విప్పి మాట్లాడుకొనే లక్షణం మృగ్యమైపోతున్న ఈ కాలంలో ప్రతి మనిషి తనకు తాను ఒంటరి వాడై పోతున్నాడు – అనే యీ మూడు అంశాలను ఎంతో నేర్పుగా ఒక త్రాటిపై నడిపించి చక్కగా ఇతివృత్త నిర్మాణం చేశారు వల్లూరి శివప్రసాద్.

కుటుంబరావు (నాయుడుగోపి) ది యీ నాటికలో కీలకపాత్ర. వివిధ సంఘటనలను, ప్రవృత్తులను ఒక చోట సమీకరించి, వాటి మీద తనదైన శైలిలలో వ్యాఖ్యానించే పాత్ర. నిజానికి నాటిక పరమార్థాన్ని గురించి ప్రేక్షకుడు విడిగా ఆలోచించడానికి ఏమీ మిగల్చని రీతిలో అన్ని కోణాల్ని స్పృశిస్తూ జీవిత సత్యాలను బహిర్గతం చేసే పాత్ర ఇదే ! స్వచ్ఛమైన గాలిపీలుస్తూ, పచ్చని చేల మధ్య తిరుగుతూ, మట్టి వాసన ఆఘ్రాణిస్తూ, కల్లాకపటం తెలియని పల్లె ప్రజలతో మనసు విప్పి మాట్లాడుతూ, వాళ్లకష్ట సుఖాల్లో పాలు పంచుకొంటూ ప్రశాంతంగా కాలం గడిపిన కుటుంబరావుకు నగర జీవితంలోని డొల్లతనం, యాంత్రిక జీవన విధానం, ఇరుగు పొరుగులతో మాటా మంతీలేని 'టచ్ మి నాట్' తత్వం ఆశ్చర్య చకితుడ్ని చేస్తుంది. ఆవేదన కలిగిస్తుంది. ఈ వాతావరణంలో తాను యిమడలేనని అక్కడికి వచ్చిన కొద్దిరోజుల్లోనే తెలుసుకొంటాడు. కానీ ఉండక తప్పని పరిస్థితి. మనవడు మనవరాలు కాలేజీల కు, కొడుకూ కోడలు ఆఫీసులకి వెళ్లిపోతే తానొక్కడే ఆ ఇంటికి కాపలాగా ఉండటం దుర్భర మని పిస్తుంది. ఒక్క ఫోన్‌కాల్ వచ్చినా ఆ వైపు నుంచి ఆ వ్యక్తి మరికొంతసేపు మాట్లాడితే బావుణ్ణు అని ఆరాటపడే మానసికస్థితి అతనిది. కొరియర్ బాయ్ వస్తే అతనికి కాఫీయిచ్చి కుశలు ప్రశ్నలు వేస్తాడు. అతనితో కాసేపు మాట్లాడాలని శత విధాలా విఫల ప్రయత్నం చేస్తాడు. ఒంటరి తనాన్ని తప్పించుకోవాలని కుటుంబరావు చేసే ప్రయత్నంలో అతని మనఃస్థితి వెల్లడౌతుంది. ఇలా సంఘటనాత్మకంగా నడిపించటం వల్ల నాటికలో ఎక్కడా విసుగు పుట్టడానికి అవకాశం లేదు. కుటుంబరావు పాత్ర పోషణలో నాయుడుగోపి నటన ప్రశంసనీయంగా ఉంది. మనవడు మనవరాలుతో కబుర్లు చెపుతూ, కథలు చెపుతూ వాళ్లతో సరదాగా కాలం గడపాలన్న తన కోర్కెను వ్యక్తం చేసే ''ఊహాచిత్రం''లో నిరాశను ఎదర్కోవడం, స్వగ్రామం నుంచి వచ్చిన స్నేహితుడి పట్ల కోడలు చూపిన నిరాదరణ చూసి కుంగిపోవడం, ఒంటరి తనం భరించలేక ఎదురింట్లో ముసలమ్మ ఉరివేసుకొని చని పోయిన సంఘటన విన్నపుడు తన బ్రతుకూ అలాగే తెల్లారి పోతుందే మోనని మనసులో రేగిన అలజడి, నైరాశ్యం, నిర్వేదం అతనిని చలింప చేయడం మొదలైన సన్నివేశాలలో కుటుంబరావు పాత్ర ధారి అభినయం పరాకాష్ఠకు చేరుకొంద నటం అతి శయోక్తి కాదు.

ఈ నాటికలో కథాపరంగాను, ప్రదర్శన పరంగాను కీర్తి పాత్ర ద్వితీయస్థానం ఆక్రమి స్తుంది. వేగవంతమైన జీవన గమనంలో ఎప్పుడూ బిజీ వుంటూ తనదైన ప్రపంచంలో విహరించే అమ్మాయిగా కీర్తిపాత్రధారిణి చక్కని హావ భావాలతో పరిణత నటనాకౌశల్యంగా ప్రేక్షకులను బాగా ఆకట్టుకొంది. తన క్లాస్‌మేట్ తనను బ్లాక్ మెయిల్ చేస్తున్నట్టు గ్రహించిన కీర్తి, ఫోన్‌లో మాట్లాడే ఘట్టంలో ముఖంలో ఆగ్రహం, ఆందోళన, భయం మిళితం చేసి అభివ్యక్తం చేసి చూపరుల ఉత్కంఠకు ప్రాణంపోసింది. తల్లి దండ్రులు తిట్టిపోసినపుడు శోకంలో తన నిస్సహాయతను వెల్లడించిన తీరు, పోలీసులు అరెస్టు చెయ్యడానికి వచ్చినపుడు తాతయ్య చాటుకు వెళ్తూ భయవిహ్వల అయిన తీరు ప్రేక్షకుల్ని అబ్బుర పరిచింది. పాత్రలో లీనమై నటించటం అంటే ఇదే. పద్మ పాత్రధారిణి నటన అత్యంత సహజంగా ఉంది. తేజ (బి.కృష్ణ) నటనలో కృత్రిమత్వం తొంగి చూస్తోంది. వాచికాభినయంలో సాధన అవసరం. శేషయ్య (బి. బాబూరావు), కొరియర్ బాయ్ (ఎమ్.మధు), ఎస్.ఐ. (కె. శివనాగేశ్వరరావు), కానిస్టేబుల్ (వి.వి.బి. ఆచారి), వాచ్‌మెన్ (డి. నాగేశ్వరరావు) తమ సమిష్టి కృషితో ప్రదర్శనకు ప్రాణం పోశారు. టి. సాంబశివరావు హృద్యమైన సంగీతం, వై. శేషగిరి, డి. నాగేశ్వరరావుల దృశ్య బంధనిర్మాణం ప్రదర్శనకు ప్రత్యేక శోభను సంతరించి పెట్టాయి. శివప్రసాద్ సంభాషణలు శక్తిమంతంగా వుంటూ ఆలోచింప చేస్తాయి.

**(వచ్చే సంచికలో మరికొన్ని నాటికలు)**



'మిస్డ్ కాల్'లో నాయుడు గోపి, గుమ్మడి నాగేశ్వరరావు

# నంది 2005 పద్యనాటక విశ్లేషణపై వివరణ

గేదెల రామారావు

'**అ**భినయ' ఏప్రిల్ 2006 సంచికలో జి.ఎస్.ఎన్. శాస్త్రిగారు నా సమీక్ష పై చేసిన విశ్లేషణ చదివిన తరువాత నాటక ప్రియులకు నేనూ వివరణ ఇవ్వాల్సిన అవసరముందని భావించడమైనది.



'శ్రీ కృష్ణ రాయబారం' పడక సీనులో పి.జె. శర్మ, కె. వెంకట కృష్ణ

2. నేను న్యాయనిర్ణేతగా వ్యవహరించిన పద్యనాటకాలపై సమీక్ష 2005 జూలై నుండి 'అభినయ' కోరికపై వ్రాస్తున్నాను. నేటికి 18 పద్య నాటకాలపై వ్రాశాను – వ్రాస్తూనే ఉన్నాను. గతంలో 'నంది' నాటకాలపై పెద్దలు వ్రాసిన సమీక్షలపైగాని నా సమీక్షలపైగాని ఇంతవరకు పెదవి కదపని శాస్త్రిగారు ఎందుకో "సమ్రాట్ అశోక" నాటకంపై (అభినయ ఫిబ్రవరి 2006) నేను వ్రాసిన 13వ సమీక్షపై (విరుచుకుపడ్డారు) విశ్లేషించారు. అంటే 'అశోక' పై సమీక్ష వీరికి బాధకలిగించిందట. (అందుకు ఆ నాటక సమాజం వారు స్పందించాలి గాని ప్రాథమిక పరిశీలకులుగా వెళ్లిన వీరికెందుకు బాధ!?).

**3. నా సమీక్షలో వారికి బాధ కలిగించినవి ఈ క్రింది అంశాలట :**

(అ) భారతదేశాన్ని పాలించిన చక్రవర్తులలో అగ్రగణ్యుడు, ప్రపంచ చక్రవర్తులలో విశిష్ట స్థానాన్ని పొందిన మహావీరుడు, పాలనాదక్షుడు, ధార్మికుడు, మనసున్న మంచి మనిషి అనిపించుకున్న అశోకచక్రవర్తిని అసమర్థునిగా చిత్రించడం సరికాదు; అని కొన్ని చారిత్రక వివరాలను కొటేషన్లను ఉటంకిస్తూ "కల్పన యదార్థాన్ని కబళించ కూడదు... ఇది చరిత్ర. దీనిని ఇష్టమొచ్చినట్టు మార్చడం సబబుకాదు... అశోకుని చేతగానివానిలా చిత్రించడం క్షంతవ్యం కాదు" అని వ్రాశాను. ఈ వ్యాఖ్య ఎవరికి చెందుతుంది. నాటక రచయితకు. (మరి శాస్త్రిగారి కెందుకు బాధ?). ''అశోకుని అసమర్థునిగా చిత్రించడం అనుచిత కల్పన'' అన్నాను. అంతేగాని "కథాంశము అనుచితమ"ని వ్రాయలేదు. (మరోసారి చదవండి)

(ఆ) "కథకు ఇచ్చిన ట్రీట్‌మెంటును గురించి చర్చించ వచ్చును. నాటక ఇతివృత్తాన్ని విమర్శించుట ప్రాథమిక పరిశీలకులను కించపరిచినట్లు కాదా!" అని శాస్త్రిగారి ఆవేదన. వారు పై వాక్యంలో సమ్మతించినట్లు 'ట్రీట్‌మెంటు'నే సమీక్షించాను. 'ఇతివృత్తము' అశోకుని కథ. 'ట్రీట్‌మెంట్' అశోకుని అసమర్థునిగా చిత్రించుట. ఆ ట్రీట్‌మెంటు మీదే నా అభ్యంతరం. అశోకుని వ్యక్తిత్వాన్ని మార్చినందుకే నా బాధ. "సమాజంపై సంగీత సాహిత్యాలకున్న ప్రభావాన్ని చాటుటే ఈ నాటక ధ్యేయం" అని కథానంగ్రహంలో పేర్కొన్నారు. "అందుకే అయితే ఏ కాశీమజిలీ కథ తీసి కొన్నా సరిపోతుంది కదా? మహానుభావుడైన అశోకుని భ్రష్టు పట్టించడమెందుకు?" అని వ్రాశాను. ఈ వ్యాఖ్య ఇతివృత్తాన్ని విమర్శించడమా? ఇతివృత్తమంటే ఏమిటి? అశోకుని కథ. నేను విమర్శించింది అశోకుని కథను కాదు. ఆ కథకు ఇచ్చిన ట్రీట్‌మెంటును. ట్రీట్‌మెంట్‌ను గురించి చర్చించవచ్చునని ఓ ప్రక్క అనుమతిస్తూనే అది "ప్రాథమిక పరిశీలకులను కించపరిచినట్లు కాదా'' అని ధ్వజమెత్తారు. (చరిత్రను వక్రీకరించినందుకు బాధపడాలిగాని, రచయితను ప్రశ్నిస్తే వీరికెందుకు బాధ?)

(ఇ) పైగా ఆ ట్రీట్‌మెంట్‌ను సమర్థిస్తూ వారు "గయోపాఖ్యానం, రామాంజనేయ యుద్ధం కల్పితం కాదా?" అని ఓ ప్రశ్నలేవదీశారు. 'కావు' అని ఎవ్వరూ అనరు. అయితే "కల్పన యదార్థాన్ని కబళించకూడద'నేదే నా పాయింటు. అంటే కల్పన; మూలకథ, పాత్రల ఔచిత్యాన్ని పెంచాలి గాని అసమర్థులుగా చిత్రించరాదు. గయోపాఖ్యానం, రామాంజనేయ యుద్ధంలో, శ్రీ కృష్ణార్జునుల, శ్రీరామాంజనేయుల, ఆదర్శాలను, అభయగుణాన్ని, ఆడితప్పని ఔదార్యాన్ని, ధర్మగుణాన్ని ఆరచయితలు లోకానికి చాటినారు గాని అసమర్థులుగా చిత్రించలేదు. ఇది గమనించాలి.

(ఈ) "శకుంతల కథకు కాళిదాసు కల్పనను జోడించి అభిజ్ఞాన శాకుంతలాన్ని వ్రాయలేదా?...



విజయవాడలో తెలుగు నాటక దినోత్సవ సందర్భంగా చైతన్య స్రవంతి నిర్వహించిన కళాకారుల ప్రదర్శన



తెలుగు నాటక దినోత్సవం సందర్భంగా అభినయ ఏప్రిల్ సంచికను కందుకూరి విగ్రహం వద్ద ఆవిష్కరించిన దృశ్యం

కాళిదాసు వేదవ్యాసుని అవమాన పరిచినట్లా?" అని మరో ప్రశ్న సంధించారు. కాళిదాసు కల్పన ధ్యేయమేమిటి? బాగుజేసి, ఇది గాంధర్వ వివాహ మని చెప్పి, ముచ్చట దీర్చికొని, నిర్దాక్షిణ్యంగా విడిచి వెళ్లిపోవడమే గాక 'నేను శకుంతలను ఈ భరతుడు నీ కుమారుడు' అని శకుంతల వెళ్లిచెబితే నీవెవరో నాకు తెలియదని అసత్యమాడిన దుష్యంతుడు నా కథానాయకుడా అని నాటకం వ్రాయడానికి నిరాకరిస్తే, వ్రాసే దాకా మిమ్మల్ని చూడనని అలిగిన భోజరాజును సంతృప్తి పరచ డానికి, తన అభ్యంతరానికి తానే సమాధానం వెదుక్కొని, అభిజ్ఞానాన్ని కల్పించి ఆ కల్పన ద్వారా దుష్యంతుని పాత్రకు ఉదాత్తత చేకూర్చిన మహాకవి కాళిదాసు. (విశ్వనాథ వారి 'శాకుంతలము యొక్క అభిజ్ఞానత' చదవండి).

4. "ఈ నాటకంలోని పద్యాలు చాలా వరకు గణ భంగం, యతిభంగం, ప్రాసభంగంతో కూడుకు న్నవే. అసలు ఈ నాటక రచయిత ఛందస్సు గురించి పట్టించుకున్నట్టు లేదు. పద్యము- గేయము ఈ రెంటికి అభేదము పాటించినట్టుంది. ఇందలి కంద పద్యములు అసలు పద్యాలే కావు అని చెప్పడానికి బాధగా వుంది" ఇదీ నా సమీక్షలోని వ్యాఖ్య. ఈ వ్యాఖ్య ఎవరిపైన? 'సమ్రాట్ అశోక' నాటక రచయితపైన. దీనికి సమాధానము చెప్పాల్సి వస్తే రచయిత చెప్పాలి గాని ప్రాథమిక పరిశీలకుల కెందుకు బాధ? "రచనల గురించి మాకు సంబంధంలేదు" అని డిక్లేర్ చేశారు మళ్లీ. (అలాంటప్పుడు ఊరుకోవడం ఉత్తమం కదా ఈ విశ్లేషణెందుకు?)

5. నాటక కథను (ట్రీట్‌మెంట్‌ను) విమర్శిస్తే సమాజము వారిని కించపరచిన ట్లెలా అవుతుంది? మరోసారి చెబుతు న్నాను. (ఆ రచయిత స్పందించాలి గాని ప్రాథమిక పరిశీలకు లకెందుకు బాధ?). అయినా కించపరచిం దెవరు? వారా? నేనా? ప్రాథమిక పరిశీలకులుగా వారు చూసిన 54 పద్య నాటకాల్లో ఐదు నాటకాలు మాత్రమే, తుదిపోటీకి అర్హమైన వని, (మిగిలిన 49 నాటకాలు అర్హతలేని వని) అని వార్యమై 'గుడ్డి' (నాటకాల) కన్న, మెల్ల (నాట కాలు) నయమని భావించి ఉన్నంతలో మిగతా ఐదు నాటకాలను సిఫార్సు చేశాము అన్నారు. అంటే వారు ఎంపిక చేసిన 10 నాటకాల్లో 5 మెల్ల నాటకాలున్నట్టే కదా? (వాని పేర్లు కూడా చెబితే ఉపయోగకరమౌను కదా?) ఇప్పుడు చెప్పండి వారిష్ట మొచ్చినట్టు 49 నాటక సమాజాల వారిని 'గుడ్డి + మెల్ల' కేటగిరీ క్రింద వర్గీకరించడం కించపరచడం కాదు గాని నాటక సమీక్షకుడు తప్పులు చూపితే తప్పా? ఇదెక్కడి న్యాయం?

6. సంగీతం గురించి నా విమర్శ చిత్రంగా ఉందట. ఎందుకంటే – "బాణీలన్నీ లలిత ఫక్కీ (ఘంటసాల శైలి)లో వున్నాయి; కొన్ని పద్యాల కయినా సంప్రదాయ పద్యనాటక శైలి కూరిస్తే బాగుండేది" అని వ్రాశాను. (మరొక సారి సమీక్ష చదవండి). దానిని "కొన్నిపద్యాలను పూర్వపు బాణీలలో పాడవలసింది" అని నేను వ్రాసినట్టు వక్రీ కరించారు. అంతేకాదు "వీరి ఉద్దేశ్యంలో ఘంటసాల వారి బాణీ నాటక పద్యాలకు నప్పదన్న భావం స్ఫురించింది" అని వక్రభాష్యం ఊహిం చారు. "సంప్రదాయ పద్యనాటక బాణీ కూరిస్తే బాగుండేది" అనేనా సూచన ఎవరికి? సంగీత దర్శ కునికి. (మరి శాస్త్రిగారి కెందుకుబాధ?). సంప్ర దాయ పద్యనాటక శైలి అంటే, అబ్బూరి, షణ్ముఖి, రఘురామ య్య గార్లని వీరి కెందుకు స్ఫురించింది? "వీరే నటులా? రాఘువ, మాధవ పెద్ది, బందా, నటులు కారా?" అని నన్ను ప్రశ్నించారు. అసలా మహానుభావుల ప్రసక్తి ఎందుకు?

7. అయినా ఆ ప్రశ్నకు నేను బదులు చెప్పాలి కదా? "పరిషత్తులు – పద్యనాటక పోటీలు" అనే నా వ్యాసం "అభినయ" జూలై నుండి సెప్టెంబరు 2005 సంచికల్లో ప్రచురితమైంది. ఆ వ్యాసంలో "నాటి మేటి నటీనటులు" అనే ఉపశీర్షికతో "బళ్లారి రాఘువ, వేమూరి గగ్గయ్య, అద్దంకి శ్రీ రామమూర్తి, బందా కనకలింగేశ్వరరావు, కె. రఘు రామయ్య, పి. సూరిబాబు, సి.యస్.ఆర్. ఆంజనేయులు, మాధవపెద్ది వెంకట్రామయ్య, ధూళిపాళ సీతారామ శాస్త్రి, ఆచంట, డి.వి. సుబ్బా రావు, కన్నాంబ, కనకం, సురభి నటీనటులు మొదలైన మేటి నటీనటులెందరో తమ గాన మాధుర్యంతో నటనా కౌశలంతో తెలుగు పద్య నాటక ప్రాభవానికి, ప్రాశస్త్యానికి దోహదం చేశారు. అందుకే అది పద్య నాటక స్వర్ణయుగం" అని వ్రాశాను. (అభినయ జూలై 2005) "వీరి భావనలో అబ్బూరి, షణ్ముఖి, రఘురామయ్యలు మాత్రమే నటులేమో?" అని నన్ను శ్లేషించారు. అయితే ఈ ముగ్గురూ వీరికి నచ్చరని నేను భావించవచ్చునా? నాకులేని, నావికాని



తెలుగు నాటక దినోత్సవ సందర్భంగా కళావాణి రాజమండ్రి వారి 'మనోజ్ఞ' అవార్డు అందుకుంటున్న తమ్మారెడ్డి రఘురామారావు



తెలుగు నాటక దినోత్సవం సందర్భంగా ఆంధ్రప్రదేశ్ థియేటర్ ఆధ్వర్యంలో సురభిపూర్ణని సత్కరిస్తున్న కె.వి. రమణ ఐ.ఎ.ఎస్. చిత్రంలో దీక్షిత్ డి.ఎస్., డా॥ డి.ఎస్.ఎన్.మూర్తి, భాను ప్రకాష్, సి.ఎస్. రావు

అభిప్రాయాలని నా మీద ఆపాదించడం భావ్యం కాదు. వీరు పేర్కొన్న బళ్లారి, మాధవపెద్ది, బందా గార్లు వీరికే గాదు అందరికీ అభిమానులే. ఆరాధ్యులే.

8. "రామారావుగారి ఉద్దేశ్యంలో ఘంటసాల బాణీ నాటక పద్యాలకు నప్పదన్న భావం స్ఫురిస్తున్నది' అని మరో విసురు విసిరారు. (వారికెందుకు అన్నీ ఇలాంటి వక్రాలే స్ఫురిస్తున్నాయి?). దీనికి కూడా నా సమాధానమేమంటే – అదే వ్యాసంలో 'తెలుగు పద్యం' అనే ఉపశీర్షికతో – "ప్లే బ్యాక్ పద్ధతి వచ్చాక సుమారు 1950 నుండి 1970 వరకు ఈ తెలుగు పద్యం అమరగాయకుడు ఘంటసాల గళంలో రాగం నిడివి తగ్గి ప్రత్యేక శైలిని సంతరించుకుని హాయిగా తీయగా విన పడింది. ఇదే వరవడిలో మాధవపెద్ది సత్యం, పి.బి. శ్రీనివాస్, బాలసుబ్రహ్మణ్యం, రామకృష్ణ, ఎస్. వరలక్ష్మి, లీల, సుశీల, జానకి గార్లు తమ వైవిధ్యమైన గళాలతో తెలుగు పద్యానికి శ్రావ్యత నిచ్చారు. అంతకమ్మని బాణీలు కూర్చిన, సినీ సంగీత దర్శకులు రాజేశ్వరరావు, పెండ్యాల, సుసర్ల, ఘంటసాల, గాలిపెంచల, విశ్వనాధన్ రామమూర్తి మొదలైన సంగీత స్రష్టలకు తెలుగు వారు ఋణపడి వుంటారు" అని వ్రాశాను. ఆనా వ్యాసాన్ని ఓ సారి చదివితే ఘంటసాల వారి బాణీ మీద నాకున్న గౌరవం వీరికి తెలుస్తుంది. కపిల వాయిగారిని కాదని నేనన్నానా? ఘంటసాల గారు కపిలవాయి బాణీని స్వీకరించి మెరుగులు దిద్దుకున్నట్టు వారుగాని వారి మీద పుస్తకాలు వ్రాసిన వారుగాని పేర్కొన్నట్టులేదు. వీరిప్పుడు చెబితే తెలిసింది. సంతోషం. తెలుగు నాటక సినీ సంగీత; ముఖ్యంగా ఘంటసాల అభిమాను లకు వీరి ద్వారా ఓ పరమరహస్యం తెలిసింది. (ముందుగా అభినయలో వ్యాసాలు వ్రాసి బతికి పోయాను లేకపోతే శాస్త్రిగారు నాపై చాలా విషయాల మీద దుమ్మెత్తి పోసేవారు, దోషిని చేసేవారు).

9. "రామారావు గారు సమీక్షిస్తూ, ఫలానా నటులు, ఫలానా రాగాలను పాడేరని వ్రాశారు. చేగడ రాగాన్ని 'అఠాణా' గాను 'అమృత వర్షిణి' రాగాన్ని సునాదవినోదిని గాను అభిప్రాయ పడినారు." అని శాస్త్రిగారు నా సంగీత పరిజ్ఞానాన్ని తప్పుపట్టారు. సంతోషం. నాటకం జరుగుతుండగా నటీనటులు పాడుతుండగా విన్నరాగాల పేర్లను సమీక్షలో స్టాటిస్టికల్ డేటా కోసం నోట్స్ రాసుకోవడం నా అలవాటు. వినడంలో గాని, రాసుకొనడంలో గాని పొరబడి వుండవచ్చునేమో! (అన్నట్టు ఆరాగాలు కావు ఈ రాగాలు అని, ఎప్పుడో ప్రాథమిక పరిశీలనలో విన్న వీరికెలా గుర్తున్నాయి? ఎవరెవరు ఏయే రాగాలు పాడినారో జాబితా వ్రాసుకొన్నారా? మరి "ఈ రాగాల ప్రసక్తి ఎందుకు? ఏ నటుడు ఏ రాగంలో పాడేడో మన విమర్శలో రాయాలా?" అని నన్ను ఎద్దేవా చేశారే, వీరెందుకు వ్రాసుకున్నారు? లేకపోతే నాపై విశ్లేషణ తయారు చేయటానికి ఆ నాటకం సమాజం వారిని సంప్రదించి వివరాలు తీసి కొన్నారా? ఏమిటంత ఇంట్రస్ట్?) (అ) అయినా ఈ క్రింది విధంగా కూడా జరగ డానికి ఆస్కారముందని ఎందుకు అనుకోరాదు? చేగడ – అఠాణా రాగాలు రెండూ 29వ మేళకర్త యైన ధీరశంకరాభరణ రాగ జన్యాలు. 'చేగడ' కు ఆరోహణలో "సగరిగమ పధనీధపస" అనే సర్వ సంచారముంటే. 'అఠాణా' కు ఆరోహణలో "సరిమపనిస" అని వుంది. రెంటికీ అవరోహణ సంపూర్ణమే. కాబట్టి ఆరోహణలో గాంధార, ధైవతాలను వర్జిస్తే, చేగడ అఠాణా రాగంలా అనిపిస్తుంది – వినిపిస్తుంది. (అందుచేత వారంత నిర్దుష్టంగా పాడేరని, నేను పొరబడ్డానని వీరికెందు కంత విశ్వాసం?)

(ఆ) 'అమృత వర్షిణి' 39వ మేళకర్త ఝాల వరాళి రాగజన్యం. 'సునాదవినోదిని' 65వ మేళకర్త మేచ కళ్యాణి జన్యం. అమృత వర్షిణికి రెండు (శుద్ధ + చతుశృతి) రిషభాలు పడతాయి. అందుకే రెండవ రిషభాన్ని 'శుద్ధగాంధారమ'ని వ్యవహరిస్తారు. కాబట్టి వారు శుద్ధరిషభ పంచమాలను సరిగా పలక (లే) నందు వల్ల అలా వినిపించి ఉండవచ్చు కదా! (వారు అమృత వర్షిణిని అంత ఖచ్చితంగా పాడేరని వీరేలా చెప్పగలరు?)

10. (అ) "రస ప్రధానమైన నాటక ప్రదర్శనను సమీక్షించేటప్పుడు ఈ రాగాల ప్రసక్తి ఎందుకో! ఏ నటుడు ఏ రాగంలో పాడడో మన విమర్శలో వ్రాయాలా?" అని నాపై మరో వ్యంగ్యబాణం ప్రయోగించారు. (ఆ) "రసావిష్కరణ జరిగిందో లేదో వ్రాస్తే సరిపోదా" అని మరో ఉచిత సలహా ఇచ్చారు. ఈ రెంటికి నా సమాధానమేమంటే – సమీక్ష ప్రారంభించే ముందు, ఏయే విభాగాలను పరిశీలించి న్యాయ నిర్ణయం చేశామో వ్రాశాను. అలాగే ఏయే విభాగాలకు 'నంది' బహుమతులు



పాండిచేరిలో జరిగిన పద్యనాటక ప్రదర్శనలో శ్రీకృష్ణునిగా నటించిన కుందర్తి వెంకటకృష్ణను సత్కరిస్తున్న దృశ్యం

కేటాయించారో ఆ అంశాలను ఉపశీర్షికలుగా పెట్టి ప్రతి నాటకాన్ని సమీక్షిస్తూ వస్తున్నాను. నాటకం జరుగుతుండగా ప్రతి విభాగం డిస్క్రిప్షన్ నోట్స్ రాసుకుంటాను. వ్యక్తిగత బహుమతులు నిర్ణయించడానికి, మాట, పాట, పద్యం, రాగం, చతుర్విధాభినయాలు పరిగణనకు తీసికోవాలి. పరిశీలించాలి. ఆ వివరాలు సమీక్షల్లో వ్రాస్తే ఉపయోగముంది. అలా వ్రాయాలనేది నా పద్ధతి, నాశైలి, నా పోకడ, నా విధానం. వీరు చెప్పినట్టు "రసావిష్కరణ జరిగింది" అందుకే బహుమతి ఇచ్చాము. అంటే సరిపోతుందా? వారు అలాగే న్యాయ నిర్ణయం చేస్తారేమో! అది వారిశైలి. ఎవరిశైలి వారిది. (నా శైలిని విమర్శించే హక్కు అగత్యం వారికి లేదు).

11. (అ) "రామారావు ఈ దృష్టితో పరిశీలించి ఉత్తమ నటుడు, ఉత్తమ నటి, ఉత్తమ ప్రతి నాయకులను ఎంపిక చేశారా?" అని డైరెక్ట్‌గా మాజడ్జిమెంట్ మీద దాడికి దిగేరు శాస్త్రిగారు. నా సమీక్షలోగాని, వేరెవరితోగాని, ఇతరుల జడ్జిమెంట్ మీద గాని వీరి జడ్జిమెంట్ మీదగాని ఎక్కడా, ఎప్పుడూ నేను నోరు మెదపలేదు. (మెద పడం సభ్యత కాదు). నాటకాల్లోని లోటు పాట్లు రాస్తేనే అది ప్రాధమిక పరిశీలకులను కించ పరిచినట్లు కాదా? అని బాధపడిపోయారే! మరి సూటిగా మా జడ్జిమెంట్‌నే తప్పు పడుతున్నారే! ఇది మమ్మల్ని (నన్ను, బుఱ్ఱా సుబ్రహ్మణ్య శాస్త్రి గారిని, కె.యస్. వీవరాఘవులు గారిని) కించ పరచినట్లు కాదా? (ఇది సభ్యతా? సంస్కా రమా? విజ్ఞతా? ప్రాజ్ఞతా?)



*శ్రీ గౌతమ కళా సమితి నిజామాబాదు వారు ప్రదర్శించిన స్టేజి రాజరికం నాటికలో దృశ్యం*

(ఆ) మాచే ఉత్తమ నటుడు (ఎన్. రవి కుమార్ - పల్నాటి భారతం), ఉత్తమ నటి (ఎం. లక్ష్మీ తులసి - పల్నాటి భారతం), ఉత్తమ ప్రతినాయకుడు (టి.వి. జయప్రకాష్ రెడ్డి - రాణిరుద్రమ)గా ఎంపికయిన నటీ నటులు "అపశృతులలో కొన్ని పద్యాలు చదవలేదా?" అని ఇంకో ప్రశ్న మాపై సంధించారు. మరి ఈ వ్యంగ్య, వ్యాఖ్య ఆ నటీ నటుల్ని, వారిని ఎంపిక చేసిన మా''జ్యూరీ''ని కించ పరిచినట్టు వేమెందుకు అనుకో కూడదు? (ఇలా వ్యాఖ్యానించే హక్కు ప్రాధమిక పరిశీలికు లకు ఎవరిచ్చారు? వారే సర్వజ్ఞులను కుంటు న్నారా?)

(ఇ) "ఉత్తమ ప్రతినాయకునిగా ఎంపికైన నటుడు ఎన్ని పద్యాలు చదివారు"? అని ఇంకో ప్రశ్న. అంటే బహుమతి వారికెలా ఇచ్చారని వీరీ తాత్పర్యమా? పోనీ వీరు చెప్పగలరా ఆ బహుమతి అతనికి గాక వేరెవరికివ్వాలో... వీరు చెప్పినట్టు మేము జడ్జిమెంట్ ఇవ్వాలా? వీరునుకున్న 'వారి' కి బహుమతులిస్తే మా జడ్జిమెంట్ మంచిది లేకపోతే కాదా ? వీరి సలహాలు, సూచనలు, సిఫార్సుల ప్రకారం జడ్జిమెంట్ ఇస్తే ఇక మే మెందుకు?

(ఈ) "ప్రేక్షకాగారంలో ఉన్న విజ్ఞులు ఈ విషయం (అంటే మా తప్పుడు జడ్జిమెంట్) గమనించ లేరు అనుకొనడం మన అజ్ఞానం" అని మరో శ్లేషబాకు తో పొడిచారు మమ్మల్ని, ఎంత మాటండీ! అలా ఎందుకనుకుంటాము? అయినా "మన అజ్ఞానం" అని వీరిని కలుపు కోవడమెందుకు? వీరే విజ్ఞులు. మేమే అజ్ఞానులం (వీరి విజ్ఞత ఏ పాటిదో తెలుస్తూనే వుంది).

12. "రంగాలంకరణ - రంగోద్దీపన విమర్శించా రెందుకు? అవి నటీనటుల స్థాయిని పెంచదు కదా?'' అని మరోప్రశ్న. ఇంతకు ముందే చెప్పాను. బహుమతులు కేటాయించిన ప్రతి విభాగం యొక్క మెరిట్స్ మరియు డీమెరిట్స్ సమీక్షిచడం నా పద్ధతి అని.

13. దర్శకత్వం విభాగంలో డిస్కస్ చేసిన పాయింట్లపై మాత్రం దర్శకుడే చెబుతాడని దాటవేశారు. అవి కూడా వీరు చర్చించలేక పోయారా?

14. దృశ్య బంధ నిర్మాణం చేసికొనే వ్యవధి లేని, మైకులు పని చెయ్యని వ్యతిరేక పరిస్థితుల్లో సమ్రాట్ అశోక్ ప్రదర్శన ఇచ్చారు. అని వీరు సమర్ధిస్తున్నారు. (మనలో మనమాట. ఈ విషయం సమాజాలు చెప్పుకోవాలి గాని, వీరి కెందుకండీ! వారికీ వీరికీ ఏమిటి సంబంధం?)

15. "కొసమెరుపు" అనే ఉపశీర్షికతో వీరిచ్చిన మెరుపు ఏమిటంటే - నాటక నిర్వహణకు 70 లేక 80 వేలు వ్యయమవుతుంది. ఉత్తమ ప్రదర్శన బహుమతి వచ్చినా వారు పెట్టిన ఖర్చులో సగం కూడా రాదు అని కొన్ని సాధకబాధకాలు. సానుభూతిలో కలిపి నాకు బోధించారు. వీరికంటే రెండింతల సానుభూతి నాకూవుంది. 'అభినయ' సెప్టెంబరు 2005 సంచికలోని వ్యాసంలో ''వ్యాసకర్త అభ్యర్థన'' అనే ఉపశీర్షికతో చర్చించాను. దయచేసి చదవండి.



*బళ్ళారి రాఘవ వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాల వేస్తున్న అభినయ ఎడిటర్*



తెలుగు నాటక దినోత్సవ సందర్భంగా కళావాణి రాజమండ్రివారు డా॥ పి. బాలకోటయ్యకు 'అభిజ్ఞ' అవార్డు అందజేస్తున్న దృశ్యం

16. "అభిప్రాయాలను సున్నితంగా చెప్పాల"ని శలవిచ్చారు. మంచిమాటే. మరి వీరెందుకు పాటించరో! (ఉదాహరణలు ముందు పేరాల్లో చూపించారు. అదీ వీరి సున్నితత్వం. ఎదుటి వాడికి చెప్పడానికే నీతులు. మన మాచరించము కదా!)

17. "మన విమర్శలు, సమీక్షలు, పద్యనాటక సమాజాల వారిని ఉత్సాహ పర్చాలిగాని నీరు కార్చ కూడద"ని ముగింపుగా ఓ ఆణిముత్యం లాంటి సలహాపారేశారు (అక్కడకు అది మాకు తెలియనట్టు). ''అభినయ'' జూలై నుండి సెప్టెంబరు 2005 సంచికల్లో ప్రచురితమైన నా వ్యాసానికి ముగింపుగా ఇలా రాశాను. – "చెప్పిన వారంతా గొప్పవారు కాదు. నాకు తెలిసిందే సర్వోత్తమం, సర్వాంగీకారం కాదు. చెప్పడం సులభమే, చేయడంలో చాలా కష్టాలున్నాయి. అవి పడిన నాకూ తెలుసు అందులోని సాధక బాధకాలు. అయితే ఎంపిక చేసుకొనే వారికి వస్తువు నాణ్యతే కావాలిగాని, ఆ వస్తువును ఉత్పత్తి చేయడానికి పడిన కష్టాలతో కొనుగోలు దారుకు పనిలేదు. పొరపాట్లను సానుభూతితో సర్దుకు పోయే స్వాతంత్ర్యం న్యాయ నిర్ణేతకు లేదు. అలా తప్పిదాలు నా పరిజ్ఞానాన్ని ప్రదరించడానికో, సమాజాలను కళాకారులను విమర్శించడానికో, నిస్పృహ కలిగించడానికో కాదు – కానేకాదు. ఈ సూచనలు పాటించి మంచి ఫలితాలు సాధించ గలరనే ఆశాభావంతో చెప్పాను. నా ఈ సూచనలు సమాజా లకు ఉపకరిస్తే, ఉపక రించా యని ఎవరైనా అంటే అది నాకు మహదా నందకరం. ఈ వ్యాసం ద్వారా ఆశించే ప్రయోజనం కూడా అదే." అని వ్రాశాను. చదవండి. (నేను వ్రాసినవి నాకే బోధిస్తున్నారా?)

**18. విమర్శ అంటే ఏమిటి? :** ఆచార్య దివాకర్ల వేంకటావధాని గారు తన "సాహిత్య సోపాన ములు" అనే గ్రంథం లో ఇలా అన్నారు – 'విమర్శ' లేక 'విమర్శన ము' అనుశబ్దము 'వి' అను ఉపసర్గ తో కూడి, 'మృశ్' ధాతువు నుండి ఏర్పడినది. ఆధాతువుకు పరామర్శించుట – పరిశీలించుట – పరీక్షించుట – పరిశోధించుట – ఆలోచించుట – చర్చించుట – విచారించుట – వివేచించుట – శోధించుట – సమీక్షించుట మొదలైన నిఘంటు అర్థాలున్నాయి.

(2) సమీక్ష అంటే ఒక పని తాలూకా గుణదోషాలను (మెరిట్స్ & డీమెరిట్స్) ప్రజ్ఞావంత ముగ పక్షపాతరహితముగ, సహృదయ పూర్వకముగా చర్చించుట. అలా సమీక్షించువాడే సద్విమర్శకుడు అంటారు ఆచార్య జి. నాగయ్య తన 'తెలుగు సాహిత్య సమీక్ష'లో.

(3) ముదిగొండ వీరభద్రయ్య గార్లన్నట్లు ఒక పని బాగుంది అని ప్రకటించినప్పుడు ఎందుకు బాగుంది? ఆ బాగు ఎక్కడుంది? అని చెప్పాలి. బాగులేదని అంటే ఎందుకు బాగు లేదు ఎక్కడ బాగులేదో చెప్పాలి.

19. ఈ పైన ఉటంకించిన నిర్వచ నాలు, మరి కొందరు మహాను భావుల సూచనలు నా సమీక్షకు ప్రాతిపదికలు – శిరోధార్యములు. శాస్త్రిగారు సూచించి నట్టు ఇంత రాయాలా? ఇదెందుకు? అదెందు కు? ఇలా ఎందుకు? అలా ఎందుకు? అని నా వ్యాసాలు, సమీక్షలపై ఎవరైనా అను కుంటే వారిని ఈ పై నిర్వచనాలను చదవమని విజ్ఞప్తి చేస్తున్నాను. ఒక నాటకంలోని అన్ని విభాగాలను క్షుణ్ణంగా పరిశీలించి బాగోగులను సహేతుకంగా చర్చిస్తూ పక్షపాత రహితంగా, సిఫారసులకు, ప్రలోభాలకు లోనుగాక, తన, మన భేదం లేక నటరాజు పాదాల సాక్షిగా న్యాయ నిర్ణయం చేస్తున్నాను పాతిక సంవత్సరాలకు పైబడి నాటక–సంగీత–సాహిత్య శాఖల అధ్యయనంలో, సాధనలో 50 సంవత్సరాల అనుభవముంది అని సవినయంగా చెప్పుకుంటున్నాను.

20. సంగీత – నాటక విభాగాలకు న్యాయ నిర్ణేతగా వెళ్లడం నా వృత్తికాదు – దాంతో వ్యాపారం చేయాల్సిన ఖర్మ నాకు లేదు. తపాలా శాఖలో గెజిటెడ్ ఆఫీసరుగా రిటైరైన వాణ్ణి. నిజాయితీ నా ఊపిరి. శాస్త్రిగారూ మీరు పొర బడ్డారు. నా నిజాయితీ మీద పొడిచారు గనక బాధతో ఇది వ్రాశాను. మిమ్మల్ని బాధిస్తే మన్నిం చండి. చిన్నవాణ్ణి, బి.పి. ఉన్నవాణ్ణి. *




కటక్‌లో ఆల్ ఇండియా యూత్ కల్చరల్ ఫెస్టివల్ 2006లో 'నాట్యభూషణ్' అవార్డు మేజర్ జనరల్ బి.కె. మహాపాత్ర నుండి అందుకుంటున్న శ్రీకేతన్ సంస్థ అధ్యక్షులు సి.వి. చౌదరి

# కిరీటం లేని సమ్రాట్ 'కవిగారు'

డా|| ద్వా.నా. శాస్త్రి

"నీతలంపేమొ సర్వజ్ఞ, నేనెఱుంగ
కాని స్వర్గంబు మోక్షంబు కాంక్షచేయు
టరయ, స్వార్థపరత్వమే అగును; కాన
పరులకై సదా ఇటపాటు పడనెతలంతు"

అని సమాజ శ్రేయస్సుకే జీవించిన వారు మారేపల్లి రామచంద్ర శాస్త్రి. విశాఖ జిల్లాలో అందరూ ''కవిగారు'' అనే పిలిచేవారు.



*మారేపల్లి రామచంద్ర శాస్త్రి*
*(1874 –1951)*

కృష్ణాజిల్లాలో ఉయ్యూరుకు సమీపంలో కనకవల్లి అగ్రహారంలో 3-11-1874న రామచంద్ర శాస్త్రి జన్మించారు. నాటకరంగంలో తొలినాళ్ళలో కవిగారు చేసిన కృషి అపూర్వం. అసామాన్యం. "శాస్త్రి గారు నీతివంతులు. సంస్కర్త, నటుడు. దేశనాయకులు. విశాఖలో కవిగారు కిరీటంలేని సమ్రాట్టు" అని కవిగారి శిష్యులు పురిపండా అప్పలస్వామి ఉన్నమాట పలికారు.

కవిగారు నటులు నాటకకర్త. నాట్యాచార్యులు నాటక సమాజ నిర్వాహకులు. 1895లో సెట్టి లక్ష్మీనరసింహకవి, ఆకెళ్ళ సత్యనారాయణ ప్రభృతులతో కలిసి "శ్రీ కళాభిలాషక నాటక సమాజము'' స్థాపించింది కవిగారే. అదే సంవత్సరం "వేణీ సంహారం" నాటకాన్ని ప్రదర్శించారు. విశాఖపట్నంలో అంతకు ముందు 'జగన్మిత్రనాటక సమాజము' ఉంది. ఈ రెండు సమాజాలు పోటీపోటీగా ప్రదర్శనలు ఇస్తూండేవారు.

'శ్రీ కళాభిలాష సమాజం' వారు కవి గారు, సెట్టి కవిగారు, ఆకెళ్ళ సత్యనారాయణ గారు రచించిన నాటకాల్నే ప్రదర్శిస్తూండేవారు. కవిగారి నాటకాల ప్రదర్శనలు హెచ్చుగా ఉండేవి. కవిగారు స్వయంగా నటులు. సూత్ర ధారుడు, కృష్ణుడు, పాండురాజు, ధర్మ రాజు, అర్జునుడు మొదలైన పాత్రలు ధరిస్తూండేవారు. కవిగారిని "బాలషేక్స్పి యర్" అని ప్రశంసి స్తూండేవారు.

ఆరుట్ల రామ దాసు నాయుడు గారిచ్చిన "ధర్మాశ్రమం" నాటకశాలకు, శిక్షణకు అనువుగా ఉండేది. భాషాజ్ఞానంలేని నటులకి, తెలుగు ఉచ్చారణ సరిగారాని మహ్మదీయులకు కవిగారు శిక్షణ ఇచ్చేవారు. నటులను తయారు చేయడంలో కవిగారికి మంచి పేరు ఉండేది. "క్రమ శిక్షణ ముందు – నటన తరువాత" అన్నది కవిగారి సిద్ధాంతం. నాటకానికి కావలసిన దుస్తులు, సెట్టింగులు సమాజం చేతనే తయారు చేయించేవారు. నాటకాల వల్ల లాభం వస్తే దానిని బీద పిల్లలకు విద్యాదానం కోసమో, ప్రజోపయోగ కార్యం కోసమో వినియో గించాలని కవిగారు నిబంధన ఏర్పరిచారు.

సెట్టి లక్ష్మీ నరసింహం, చావలి వేంకట రమణ శర్మ, భాగవతుల కృష్ణా రావు, తదకలూరి కుప్పుస్వామి, అబ్దుల్ అజీజు సాహెబు, శివకోటి అప్పలరాజు, ద్వారము వెంకట రెడ్డి నాయుడు, పక్కి ప్రకాశం, ఎమ్. రత్నవేలు మొదలియారు మొదలైన వాళ్ళు ఈ సమాజంలో కవిగారి తర్ఫీదులో నటనలో ఆరితే రారు.



'పానకంలో పుడక'లో జ్యోతి, హరిబాబు, సురేంద్ర, మహేంద్ర, ఐ.రాజ్ కుమార్

శ్రీ కళాభిలాషక సమాజం నాటక ప్రదర్శనలతో అనతి కాలంలోనే జనాదరణ పొందింది. కవిగారి పేరు మార్మోగింది. కొందరు అసూయపరులు కవిగారిపై కేసులు పెట్టారు. ఒకసారి పురపాలక సంఘం వారి అనుమతి లేదని గొడవ చేసారు. మరొకసారి ఆసుపత్రి ప్రక్కన నాటకాలు ఆడటం అనర్థదాయకం అని అల్లరి చేసారు. కొమ్మిరెడ్డి వారి భవనంలోను, హిందూ కళాశాలలోనూ నాటకాలు ప్రదర్శించారు. "గుడిసెన గుళ్ళ" సాలను అద్దెకు తీసుకుని నాటకాలు ఆడించారు. అయినా కవిగారికి చికాకు పరిచే ప్రయత్నాలు, విరోధులు చేస్తూనే ఉన్నారు. 'జయంతజయపాలము', 'కంసవధ', 'హరిశ్చంద్ర', 'బిల్హాణీయము', 'కిరాతార్జునీయము', 'ద్రౌపదీ స్వయంవరము', 'భీముని విజయము' మొదలైన నాటకాలు కవిగారు ప్రదర్శించేవారు. సమర్థుడైన నటుడు దొరికినప్పుడు తను తప్పుకొని అతనిచే పాత్రను ధరింపచేసేవారు. తన సమాజం కాబట్టి ప్రధాన పాత్ర తానే ధరించాలని కవిగారు ఎప్పుడూ అనుకోలేదు.

నాటక రచయితగా కవిగారికి సముచిత గౌరవం లభించింది. వీరి ''పారిజాతా



'నోట్ దిస్ పాయింట్'లో ఎస్.ఎం. భాషా, చి॥ మునీర్ భాషా

పహరణము', 'బిల్హణీయము', 'రామాయణము' నాటకాలు చాలా చోట్ల ప్రదర్శించబడ్డాయి. ప్రేక్షకుల మెప్పుపొందాయి. నటులు కూడా కవిగారి నాటకాలంటే ఇష్టపడేవారు. అందుకు కారణం సంవాదశైలిలో కథాగమనంలో వేగాన్ని పాటించడమే. శైలి కూడా సరళమైనది – నుడికారంతో కూడుకున్నది. కవిగారి నాటకాలలో పద్యాలతో పాటు పాటలు కూడా చోటు చేసుకుంటాయి. కవిగారు –

నలనాటకము, కిరాతార్జునీయము, సావిత్రీ విజయము, విజయవిరానము, పాండవజననము, కుమారాస్త్ర విద్యా సందర్శనము, భీమ విజయము, కంసవధ, ద్రౌపదీ స్వయంవరము, కన్యకాంబికా విజయము, బిల్హణీయము, పారిజాతాపహరణము, సారంగధర విజయము, నాటక రామాయణము

మొదలైన ఇరవై ఎనిమిది నాటకాలు రచించినట్టు తెలుస్తోంది. వీటిలో కొన్ని అసంపూర్ణాలు – మరికొన్ని అలభ్యాలు. 'కన్యకాంబికా విజయము', 'బిల్హణీయము', 'పారిజాతాపహరణము'. ఈ మూడు నాటకాలు మాత్రమే ముద్రితమయ్యాయి. వీటిలో 'కన్యకాంబికా విజయము' ప్రస్తుతం లభ్యం కావటం లేదు. 1910 సం॥లో జూలైనెలలో 'బిల్హణీయం', డిసెంబరు నెలలో 'పారిజాతాపహరణం' ప్రథమ ముద్రణలయ్యాయి. 'బిల్హణీయం' రెండుసార్లు, పారిజాతాపహరణం మూడు సార్లు పునర్ముద్రణకు నోచుకున్నాయి. పారిజాతాపహరణం 1910 సం॥లో ముద్రితమైనా 1901లోనే రచించి నట్టు పీఠికలో కవి గారు పేర్కొన్నారు. 1902లో సురభి వారు కోరినట్లు మరింత పెంచి రచించారు. బిల్హణీయం కూడా 1902లోనే వ్రాయ బడింది.

"ఇందలి కథ నీతిబోధకము కొందరు దీనిని తారాశశాంక విజయము''తో జతచేసి నిందింతురు అని 'బిల్హణీయము' గురించి చెప్తూ కవిగారు "ఇది కన్యలకు, ఉపాధ్యాయులుగా ఉండువారును – కన్యలతోడ కలసిమెలసి చదువుకొనుచుండు వారును – మిక్కిలి జాగ్రత్తగా మెలగుచు ఇంద్రియనిగ్రహము కలిగి ఉండ వలయునని నీతి చక్కగా బోధించును" అని నొక్కి వక్కాణించారు.

ఇదే విధంగా 'పారిజాతాపహరణం' నాటకానికి ముందు మాటలు వ్రాస్తూ కవిగారు "ఇది, పలువురు భార్యలున్న వాఁడెట్టివాఁడైన బాధల పాలగుననియు, గర్వము నొందు వారికి తప్పక శృంగభంగమగుననియు, కలహ ప్రియుల మాటలకు చెవులొగ్గువారు చెడిపోవుదురనియు బోధించును" అంటారు.

కవిగారు పూర్వలాక్షణికుల నిషేధించిన వాటిని నాటకాలలో ప్రవేశపెట్టారు. ఇది వారి స్వతంత్ర ఆలోచనకు నిదర్శనం – నాటక ప్రదర్శన రక్తికట్టడమే ఆయనకు ప్రధానం. అందుకే శయ్యాగారం, భోజనం, యుద్ధం కవిగారు తమ నాటకాలలో ప్రవేశ పెట్టారు. ఆయాదృశ్యా ల్ని రసవత్తరంగా ప్రదర్శింపజేశారు. రాజదర్బారులో నృత్య ప్రదర్శన కూడా కవిగారే ప్రారంభిం చారని అంటారు.

సంభాషణలు పద్యరూపంలో సాగేటప్పుడు ఒక పాదం ఒక పాత్ర చేత, మరొక పాదం రెండవ పాత్ర చేత చెప్పించడం కవిగారి నాటకాలలో కనిపించే ప్రత్యేకత. ఉదాహరణకు 'బిల్హణీయం'లో కళావతి అనే సఖికి, రాజకుమారి యామినీ పూర్ణతిలకకి జరిగిన పద్యరూప సంభాషణను చూడవచ్చు.

(వివాహం లేకుండా ఉంటాను అని అంటూ)

యామి : ఊరకుండిన ఏమి ఉసురులు పోవునా
కోరిన వరుడు చేకూరకున్న

కళా : అందరుఙిన్ ఇట్టుల ఆచరించినయెడ
సుందరీ లోకంబు సున్న కాదె?

యామి : అందరిమాట నాకరయగ పని యేమి?
నా మది వచ్చు చందమున నడతు

కళా : లోకులతో పాటు నీకును చేయఁగా
తగుఁగాక ఒందు విధంబు తగునె?

యామి : ఎవరి కర్మమునకు ఎవ్వరు కర్తలే?
ఎవ్వరి కేమి నేనిటులొనర్ప?

'పారిజాతాపహరణం' నాటకాలలో సంభాషణలు మరింత పదునుగా ఉంటాయి. కథను బట్టి ఆవాడి వచ్చింది. ప్రేక్షకులను దృష్టిలో పెట్టుకుని రసానుభూతికై రచించే సంభాషణలు ఇలా వుంటాయి.

రుక్మిణీ : మగనిని వలలో వేసి కొనినదానవు నన్ను గెంటింతువా? వండ్లు రాఁగొట్టెద; తప్పుడు మాటలాడకుము. ఈ పారిజాత పుష్పము ఎవరి అబ్బ గారి సొమ్మను కొని జటపై చెక్కుకుని, కులుకుచున్నావు? మాయ మాటలు చెప్పి ఆ పుష్పమును ఈ గయ్యాళికిచ్చి



తెలుగు నాటక దినోత్సవం సందర్భంగా కళావాణి రాజమండ్రి వారి 'విస్మృతి' అవార్డు అందుకుంటున్న గువ్వల కెనడి



*తెలుగు నాటక దినోత్సవం సందర్భంగా స్నేహమయి సాంస్కృతిక సమాఖ్య నిజామాబాద్ వారి 'ఊరు బంద్' నాటికలో ఒక దృశ్యం*

నాడు.

సత్యా : ఓసీ, ఎవతెవే నీవు నన్నీ పువ్వడుగుటకు? పెద్దమాటలాడక మర్యాదగాపో. ఎవతెయే గయ్యాళి? నీవు గయ్యాళివి; నీ అమ్మ గయ్యాళి, నీ అవ్వ గయ్యాళి, నీ ముత్తవ్వ గయ్యాళి, ఎవతెయే గయ్యాళి.

ఇలా ఈ సవతుల కలహం వచనంలో కొంత, పద్యరూపంలో కొంత సాగిపోతుంది.

1914లో "రామాయణ నాటకం" రచించి రామలీలా ఉత్సవాలలో ప్రతి సంవత్సరం ప్రదర్శిస్తూండేవారు కవిగారు. ఆ నాటకం ఇప్పుడు శిథిలావస్థలో చెదలు పట్టి ఉంది.

కవిగారు నాటకాలలో పద్యాలకు చాంతాడులా రాగాలు తీయించేవారు కాదు. "ఇది సంగీత కచేరి కాదు" అనేవారు. పద్యాలు, పాటలు లేకుండా వచన నాటకాలు కూడా వ్రాసి ప్రదర్శింప జేసిన ఘనత కవిగారికే దక్కింది. "ఎంతటి మొద్దునైనా చక్కని నటునిగా మలచే మహత్తర శక్తి కవిగారిలో వుండేది. ఉత్తమ ప్రయోక్తలు వారు. రంగస్థల విజ్ఞాన నిష్ణాతులు' ' అని పూడి పెద్దిలక్ష్మణ మూర్తి గారు యధార్థం పలికారు.

ఆ రోజులలో స్త్రీ పాత్రలు పురుషులే ధరిస్తూండేవారు. స్త్రీ పాత్రలు స్త్రీలే ధరించాలని కవిగారంటుండే వారు. 'రామాయణ నాటకం' లో ప్రస్తావనలో ఇలా అనిపిస్తారు కవిగారు – "మూడు పిలకలు ఒక చోట ఇముడును గాని మూడు కొప్పులు ఇమడవనునట్లు, ముప్పది మగవేషములను తయారు చేయ వచ్చును గాని మూడు ఆడ వేషములు తయారు చేయుట కష్టము. స్త్రీలు వేషములు వేయుట అయిన రుక్మిణీ దేవి పైట మార్చి సీతాదేవి అయినట్లు సులువుగా తేలును. ఆ ఏర్పాట్లు మనలో తక్కువ".

శ్రీ కళాభిలాషక సమాజం తరపున కవిగారు విజయనగరం, రాజమహేంద్ర వరము, అనకాపల్లి మొదలైన నగరాలలో నాటక ప్రదర్శనలు చేయించారు. అయితే నటుల్లో కొందరు మరణించటం చేత, మరికొందరు ఉద్యోగాలకు వెళ్ళి పోవడంచేత శ్రీ కళాభిలాషక సమాజం 1912లో మూతపడింది.

1916లో రాజా విక్రమదేవవర్మగారి అధ్యక్షతన ఏర్పడిన 'విశాఖపట్టణం ఆంధ్ర నాటక పరిషత్తు'కు కవిగారు కార్యదర్శిగా పనిచేశారు. 1931లో భమిడిపాటి చినయజ్ఞ నారాయణ శర్మ, పురిపండ అప్పలస్వామి ప్రారంభించిన నాట్యకళాభిషక సభకు కవిగారు అధ్యక్షులు గా ఎన్నికయ్యారు. విక్రమ్ దేవవర్మగారు ఏర్పర చిన "ఆంధ్ర నాటక కళా పరీక్షా సమితి"కి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ గారు ఉపాధ్యక్షులుగా ఉండేవారు. మామిడిపూడి వెంకట రంగయ్య, మల్లాది సూర్య నారాయణ శాస్త్రి, మారేపల్లి రామచంద్ర శాస్త్రి గార్లు ఈ ఆంధ్ర నాటక కళా పరీక్షా సమితిలో సభ్యులుగా ఉండేవారు. విశాఖ పట్నం జిల్లా నాటక సంఘాలు తప్ప ఇతర నాటక సంఘాలు మాత్రమే ఈ పోటీల్లో పాల్గొనటానికి అర్హత లుగా నిర్ణయించారు.

పురాణం సూరిశాస్త్రి గారి "ఆంధ్ర నాటక సంస్కరణము"లో వ్రాసిన పలుకులు స్మరణీయాలు.

"ఇది మారేపల్లి రామచంద్ర శాస్త్రి, సెట్టి లక్ష్మీ నరసింహం గార్లచే స్థాపించబడింది. శాస్త్రి గారే నాయక పాత్రను ధరించుచుండిరి. వచన మును, వచనప్రాయమగు పద్యమును, అభినయ మును, ప్రధానాంశములగానెందుచుండిరి. నాటకశైలి సులభము. భాష పాత్రోచితము శాస్త్రి గారు గొప్ప నాట్యశిక్షకులు. నాటక సభ్యులు వడ్రంగము, కూలి పనులు తమకు తామే చేసుకుని కళాభిలాషక నాటకశాలను కట్టుకొనిరి. రత్నం గారు మహోద్భుతమైన సీనరి తయారు చేసెను. నాటకములందు పాత్రోచిత గ్రాంథిక భాషను విరివిగాను ఉపయోగించదగునను సిద్ధాంతము, వచన నాటకములనెక్కుడు రసమతముగనొనర్చి తేలిక శైలిలో ప్రేక్షక సుబోధకంబుగ రచించి ఆడవలెననియు, సంగీతమును తగ్గించవలె ననియు, ఇప్పుడిప్పుడు ప్రాకుచుండిన నాట్య సిద్ధాంతమును, యెంతో కాలము వెనుకనే మానేపల్లి రామచంద్ర శాస్త్రిగారూహించి నడిపించుచుండిరి."

విశాఖపట్నంలో 'కవితా సమితి' సంస్థ ద్వారా శ్రీశ్రీ, ఆరుద్ర, తెన్నేటి విశ్వనాథం వంటి వారిని అభివృద్ధిలోకి తీసుకువచ్చిన, కవిగారు 9-9-1951న సెలవంటూ ఈ లోకాన్ని వదిలి వెళ్ళిపోయారు. ✻




*పాండిచ్చేరిలో జరిగిన శ్రీకృష్ణ తులాభావంలో పి.జె. శర్మ, కుందర్తి వెంకట కృష్ణ, గణేష్ కుమార్*

# నంది నాటక న్యాయనిర్ణేతల వాదులాటలు
# పద్యనాటకపు బ్రతుకు బాటలు

రామానుజసూరి సమత

అభినయ ఏప్రిల్ సంచికలో జి.యస్.యన్. శాస్త్రి గారి విశ్లేషణ వ్యాసం చదివాక, "అభినయ" ద్వారా పై రెండు విషయాలకు వివరణనిస్తూ ఈ వ్యాసం వ్రాస్తున్నాను –

వ్యాసాల ద్వారా కాక, ముఖాముఖి నాకు




'అభినయ' ఆధ్వర్యంలో తెలుగు నాటక దినోత్సవ సందర్భంగా కందుకూరి వీరేశలింగం విగ్రహానికి పూలమాల వేస్తున్న అభినయ ఎడిటర్ చిత్రంలో డి.సురేష్ కుమార్, దీక్షిత్ డి.ఎస్.

గేదెల రామారావు గారితో పరిచయం లేదు. శాస్త్రీయ ధృక్పథం, సాహిత్యాభినివేశం. కలవారుగా అభిప్రాయం కలిగింది.

ఐతే ! స్తనశల్యపరీక్ష వంటి (ఘాటైన పదమైనా) పద్య నాటక విమర్శ రాగవివరణలో నాకు బాధ కలిగించింది. పద్యనాటకరంగంలో శాస్త్రీయ సంగీతం పాడేవారు చాలా అరుదు. ఏ అద్దంకి శ్రీరామూర్తి గారో, పి. సూరిబాబు, ముప్ప వరపు భీమారావు అయాచితంగా అబ్బిన శాస్త్రీయ సంగీతం, సామోదకరంగా ఆలపించే మోదుకూరి సుబ్బారావు గారో, కర్ణాటక బాణీగా పిలచే సంగీతపు బాణీని, సుగమ మార్గంగా ఆలపించే వారు... అసలు చేతనైతే, శ్రీరాగం, మధ్యమావతి, రాగాలలో ఏడ్వవచ్చు... శివరంజని అసావేరి వంటి రాగాలాపనలలో ఆనందాన్ని వ్యక్తం చేయవచ్చు. అనుస్వరాలతో అలరింపవచ్చు ఆరాగం, భావం ప్రధానంగా భాషాపరంగా, అది లలితంగా, మృదుమధురంగా, గాత్ర పౌశలతతో వుండాలి. ఆ విధంగా రాగంలో కూడా భావాన్ని చూపుతూ, నటించి పాడిన సహజ నటులు యే కొద్దిమందో దొరుకుతారు. చరిత్రలో అటువంటి నటగాయక శిఖా మణులు ఇరువురు నాకు నచ్చినవారు. ప్రేక్షక లోకం మెచ్చిన వారు. సి.యస్.ఆర్. ఆంజనేయులు గారు, బందారు రామారావు గారు. కనుక పద్య నాటకంలో షాడవ, ఔడవ రాగాలు స్వరని షిద్దాలు అవసరంలేదు. లలితమూ... మృదు మధురము కావాలి, వారి వారి గాత్రానుగుణ్యంగా రాగనిర్ణయం చేసుకుంటా రని మనవి.

ఇక జి.యస్.యన్. శాస్త్రి గారు 'కొందరు పూర్వపు నటులను ఉదహరించి వారు నాటక మహానటులు కారా! అబ్బూరి, కె. రఘు రామయ్య, షణ్ముఖి ఆంజనేయ రాజు వంటి వారు నటులా? అనే భావం. వ్యక్తీకరించారు ! నాటక కళ పుట్టినప్పటి నుండి కొందరు గాత్ర సౌలభ్యత లేక పద్యంలో రాగం పాడుట కలవిగాక. తపోదీక్షతో వాచకం–అభినయం–ఆహార్యా లతో రాణకెక్కారు–కొందరు తమ గాత్ర మాధుర్యంతో కొంతైనా అభినయాన్ని జోడించి, పద్యనాటకాభిమానుల మదిలో కలకాలం మెదలే వారున్నారు. అందువలన, పూర్వం నుండి ఆడేవారున్నారు. పాడేవారున్నారు. నటన అయినా నేర్చితే వస్తుందేమో గానీ, సహజ గాంధర్వ కళ పుట్టుకతో రావాలసిందే ! అటువంటి వారికి, నటనలో కొంత మెళుకువలు దిద్దవచ్చు, ఈ విషయం అభిజ్ఞులైన వారందరెరిఁగినదే !

రఘురామయ్యగారు అబ్బూరి వర ప్రసాదరావు గారు, షణ్ముఖి ఆంజనేయ రాజుగారు నటులే కాదనే భావం శాస్త్రిగారి మాటలలో ధ్వనించింది. నాకు చాలా చాలా బాధ కలిగిం చింది. కారణం అసలు పద్య నాటకానికి ప్రాణం పోసి, బహుళ ప్రచారం గావించింది అబ్బూరి వరప్రసాద రావు గారే అనటం అతిశయోక్తి గాదు ప్రతిపట్టణంలో, ప్రతిపల్లెలో పద్య నాటకానికి ప్రాభవాన్ని చేకూర్చి గొప్పవారి నుండి గొడ్లను కాయు బుడ్డోడి నోటా తిరుపతి వేంకటకవులు సాహిత్య సంపదను పలికించింది ప్రసాదరావు గారి పద్యాలే ! అదే, నాటక రంగంలో అబ్బూరి శకం. ఇక కల్యాణం రఘురామయ్య గారు తన గాత్ర మాధుర్యంతో స్ఫురద్రూపంతో పారుపల్లి వారి శుశ్రూషలో ఆరితేరి ఆనాటి సినీరంగంలో హీరోగా నటించి, పాడి, పండిత పామరుల ప్రశంసలందుకొని, శృతి లయల విన్యాసాలతో, కళా ప్రియులనానంద పరచి, 74 ఏండ్లు వయస్సు వరకు హీరోగానే రంగస్థలంపై విరాజిల్లి చనిపోవు నాటి మూడు రోజులు ముందుగా, హైదరాబాద్ మహానగరంలో రవీంద్రభారతిలో షణ్ముఖి, రేబాలరమణ, షహీదా, కాశిదాసు, సూరవరపు



'పంచమ ధర్మం'లో ఒక దృశ్యం

వంటి మహానటులతో నటించారు, (జై హింద్ సుబ్బయ్యగారి ఆధ్వర్యంలో) హీరోగానే ! మరో లోకం చేరారు ! ఇది హార్మోనిష్టుగా (రేబాల రమణ గారికి) ఆనాటకంలో నేనుండి తిలకించిన సత్యం. అంతటి అందమైన రూపం, గాన మాధుర్యం, నట సంస్కారం, మరల మనం తిల కించగలమా? నట సంస్కారం అంటే తులాభారం లోని శ్రీ కృష్ణుడిగా, పాండవోద్యోగంలోని రెండవ సీను (ఉపప్లావ్యం) వారు నటించి, గాన సంపద ప్రజలకందినదే! ఆ విధంగానే అబ్బూరు వారి గాన మాధుర్యాన్ని అనుసరించి తాను బాలమిత్ర సమాజంలో మరియు కర్ణాటక గాన సమ్రాట్ మహావాది వేంకటప్పయ్యగారి శిష్యరికంలో సంప్రదాయ సంగీత మభ్యసించి, అబ్బూరి వారి గానానికే వినూత్న శోభను చేర్చుకుని – శ్రీ కృష్ణుడి గా, నారదుడిగా, అశేష నాటకాభిమానుల ఆదరాభిమానాన్ని చూరగొన్న షణ్ముఖి ఆంజ నేయరాజుగారు పద్య నాటక సంగీత శిరో భూషణం అనటం అభ్యంతరం కాదు. వారు ఫిడేలు వాయిద్యంలో హార్మోనియం వాయిద్యంలో ప్రతిభామూర్తులు.

వారిని నాటకాభిమాన లోకం మరువ గలదా? అందువలన కొందరు మాటలతో, కొందరు ఆటలతో, (అంటే నటనతో) కొందరు పాటతో వంద సంవత్సరాలకుపైగా, “తెలుగు కళా భారతి”గళ మందలి మణి హారాలుగా విరాజిల్లారు! గ్రంధాలు చూచి, పెద్దలన్న మాటలుగా పద్యం చదవాలే కాని, పాడుకూడదు అనే వాదం నిలువదని నా అభిప్రాయం. అయితే ! శిక్షణ, దక్షత కోల్పోయి కాసెట్టుల రూపంలో యిటీవలి కాలంలో నాటకం శ్రమలేనిదై, తప్పుల తడకలుగా మారి మసి వారిపోతుందన్నది అక్షరసత్యం. ఆనాడు మైలవరం మహారాజా వంటి వారో, ఏ గున్నేశ్వరరావు కంపెనీ వంటి వారో లేక ధనవంతులలో, పద్యనాటకాభిమానంతో కళాకారులను పోషించారు. శిక్షణ నిప్పించారు. అవి అన్నీ ప్రస్తుత కళాకారులు మరచారు నాటక కళారంగం దిగజారినా, నటీనటుల కిరాయిలు తురాయిలుగా కళా హృదయుల నెత్తినెక్కినా, 360 రోజులు ఆంధ్రదేశంలో యెచ్చోటనో టిక్కెట్లతోనో ఉత్సవాలలోనో ప్రదర్శనలు జరుగుతూనే ఉన్నాయి. ఇది మా సమతా నాటక గురుకులం స్వానుభావంతో చెప్పే వాక్యం. ఇక న్యాయ నిర్ణేతల వాదులాటకు వద్దాము.

(1) చందస్సు – అలంకారాలు – శార్దూల, మత్తేభ విక్రీడితాలు, సీసాల భాషావిలాసం, ఆట వెలదుల తేటగీతుల నీటుదనం. కందపద్యాల అందపు నడకలు, పంకాల సొంపులు ఎఫ్.డి.సి. వారే పరిశీలించాలి అన్నారు? వారే పరిశీలిస్తే ప్రాథమిక న్యాయ నిర్ణేతలెందుకు? వారు పౌరాణిక మైనా, చరిత్రాత్మకమైన, సాంఘికమైనా యిది పద్యనాటకం కనుక దానిని లెక్కలో వేసుకొని నాటకాల అంకె చెప్పటమే వారి బాధ్యత. కనుక ఛందోబద్ధమో, గ్రాంధిక భాషో, శిష్ట వ్యవహారి కమో, లేక కలగాపులగమో పరిశీలించేది గుణ నిర్ణేతలు, ప్రాథమిక పరిశీలకులే !

(2) గాత్రం శృతిపక్వమా లేక అపశృతి బద్ధమా! లయవుందా! లేక లయ విన్యాసమా, రూపాను గుణమా లేక పీత్రాచిత భంగీకరమైన కురూపమా ? పరిశీలించి యెన్నిక చేయవలసింది ప్రాథమిక న్యాయనిర్ణేతలే! తొలి న్యాయనిర్ణేతలు ఎన్నికజేసిన ప్రదర్శనలలో నంది నాటకాలలో ప్రథమ బహుమతి వచ్చిన నటీనటులకు శృతి పక్వత ఉన్నవారేనా ? రూపసంపదకలవారేనా? అని బాహాటంగా ప్రశ్నిస్తే తాను సంధించిన బాణం వెను తిరిగి తనకే తగిలినట్లవుతుంది.



‘పానకంలో పుడక’లో మహేంద్ర, జ్యోతి, సురేంద్ర

ఎందులకనగా ? శ్రుతి, లయలు పుట్టుకతో వచ్చే వరాలు : ప్రాథమిక పరిశీలనలో, శృతిలయలు క్రమబద్ధమై మలి ప్రదర్శనలో అపశృతులుగా మారవు. నటులు నటించిన నాటకాలను మీరే యెన్నిక చేసి ప్రథమ బహుమతు లందుకో గానే లయ విన్యాసం, శృతి సమ్మేళనం లేని నటులకు ప్రథమ బహుమతిచ్చారు అనటం న్యాయనిర్ణేతలు అనే పదానికే అన్యాయం జరగడమే. నేను తిలకించక పోయినా, వారి వారి వాదనలను బట్టి గ్రహించి, నిర్భయంగా చెప్తున్న నిజం ఇటువంటి వివాదాలు కళాత్మక విలువలను దిగజార్చుతాయని మనంః పూర్వంగా అంటున్నాను.

## నంది నాటకాల పరిస్థితి

ఐదంకముల పద్య నాటకం రెండున్నర గంటలకు కథ వెలితి లేకుండా మదించు కుంటున్నాము. కాని, ప్రధానమైన పద్యనాట కాంశం మరుగునపడి సన్నివేశానుగుణంగా పది నిముషాలైనా లేకుండా సహజ సన్నివేశాల పేరుతో ట్రిక్కులు హంగులు ఆర్భాటాలతో, పదుల, నాలుగు పదుల నటీనటులతో దృశ్య ప్రబంధం ప్రదర్శిస్తే, అసలు పసతరిగి సీనరీ సెట్టింగులు పెరిగి పద్యనాటకం మరుగున పడిపోతుంది. ప్రదర్శనకలవిలేనిదై కొన్ని వేల రూపాయల ఖర్చులతో పరిషత్తులలోనే తప్ప ఇతర చోట్ల ప్రదర్శించుటకు భారమై, పద్యనాటకం పాతాళాన పడిపోయి పతనమై పోతుంది. నాటకంలో ఒక భాగమైన సెట్టింగులు, సీనరీల భారం పెరగకూడదని నా అభిప్రాయం. నటనా వైదుష్యం భాషా పాండిత్యం, సంగీత మాధుర్యం పద్యభావానుగుణంగా సాధిస్తూ, నాటకం. అందుబాటులో వుండి ఆదరింపబడుతుంది. ట్రిక్స్, సెట్టింగుల ప్రయోగాలు వందేళ్ళ ముందే సురభివారు వనారస గోవిందరావు, చిన రామయ్య, పెదరామయ్య, ఆవేటి నాగేశ్వర రావు, పూర్ణిమా దేవి సిస్టర్స్, ప్రకాశరావు సోదరుల వంటి ఉద్దండులు ప్రయోగించారు. పద్య నాటకాటకానికి కావలసింది స్వారద్రావం, గాత్రమాధుర్యం, సాహిత్యం – వాచకం, పద్యానికి తగు మాత్ర సంగీతం : యివి లేకుండా బ్రతుకదు. అందుకు శిక్షణ నిచ్చే గురు కులాలు. బోధకులు అవసరం.


**పౌరాణిక నాటకాలకు**
**పెయింటింగ్ కర్టెన్స్**
**తయారు చేసి ఇవ్వబడును**

దర్బారు, ఫారెస్ట్, గార్డెన్, స్ట్రీట్ మొదలైన అన్ని రకాల కర్టెన్స్ ఆర్డర్‌పై తయారు చేయబడును. సంప్రదించండి.

**కె. ఆనంద్, ఆర్టిస్ట్**


దీప్తి ఆర్ట్స్, మారుతీనగర్, 2వ లైన్,
పాత గుంటూరు, గుంటూరు – 522 001
సెల్ : 94407 57280
94415 04570

# కళాతరంగాలు

✍ టి.వి. రంగయ్య

## శ్రీ వెంటేశ్వర నాట్య కళాపరిషత్‌లో ఎంపికైన నాటకాలు, నాటికలు

శ్రీ వెంకటేశ్వర నాట్య కళా పరిషత్



'నోట్ దిస్ పాయింట్'లో ఒక దృశ్యం

తిరుపతి వారు 51వ వార్షిక నాటకోత్సవాలను జూన్ 5 నుంచి 12వ తేది వరకు నిర్వహించ తలపెట్టారని పరిషత్ ప్రధాన కార్యదర్శి మునిరత్నం రెడ్డి తెలియజేశారు.

ఈ సందర్భంగా ప్రాథమిక పరిశీలనా నంతరం ఎన్నికైన పౌరాణిక నాటకములు / పౌరాణిక / చారిత్రక / భక్తిరస ప్రధాన నాటికలు, సాంఘిక నాటికలు, ఏకపాత్రభినయముల జాబితాను విడుదల చేశారు.

పౌరాణిక నాటకములు నాట్య భారతి విశాఖపట్నం వారి 'శ్రీకాంత కృష్ణతాండవం', లలిత కళా సమితి కర్నూలు వారి 'మహారథి కర్ణ' , శ్రీ శ్రీనివాస నాట్య కళామండలి, హైదరా బాదు వారి ప్రభావతీ ప్రద్యుమ్నము, అక్కినేని సాంస్కృతిక సమాఖ్య, విజయనగరం వారి 'రుక్మిణి కళ్యాణం', శ్రీ రామప్రసాద కళా నిలయం, నెల్లూరు వారి 'శశిరేఖా పరిణయం', మేకా ఆర్ట్స్ హైదరాబాదు వారి 'పరశురామ్', తిరుపతి కళాకారుల ఐక్యవేదిక, తిరుపతి వారి 'అముక్త మాల్యద', శ్రీ షిర్డిసాయి నాట్యమండలి, విజయ వాడ వారి 'మోహినీ భస్మాసుర' ఎన్నికయ్యాయి.

చారిత్రక / పౌరాణిక నాటికల విభాగంలో శ్రీ శ్రీనివాస నాట్య మండలి హైదరాబాదు వారి 'విష్ణుపథం'. జ్యోతిర్మయి వారి విజయవాడ 'రావణ కళ్యాణం'. కె.పి.హెచ్.బి. కాలని కల్చరల్ అసోసియేషన్, హైదరాబాద్ వారి 'బాల నాగమ్మ' , అభినయ ఒంగోలు వారి 'నర్తనశాల' శ్రీ మల్లాది సూర్య నారాయణ మెమెూరియల్ ఆర్ట్స్, హైదరాబాదు వారి 'జై భారత్' శ్రీ భవానీ కళానికేతన్, తిరుపతి వారి 'అమర త్యాగి', శ్రీ విజేత ఆర్ట్స్, రాజంపేట వారి 'తారా శశాంకం' ఎన్నికైనాయి.

సాంఘిక నాటికల విభాగంలో కళాలయ గుంటూరు వారి 'పుట్టింది ఎందుకో', భాగ్యశ్రీ ఫైన్ ఆర్ట్స్ కల్చరల్ అసోసియేషన్, విశాఖ పట్నం వారి 'మానవత్వానికి మరో కోణం' ధాత్రి కళాంజలి, హైదరాబాదు వారి 'కంటిపాప' శ్రీ జయా ఆర్ట్స్, హైదరాబాదు వారి 'ఇచ్చుటలో ఉన్నహాయి' విజేత ఆర్ట్స్ యునైటెడ్ క్లబ్, కర్నూలు, 'సువ్వోసగం – నేనోసగం' గురజాడ కళా మందిరం, విజయవాడ వారి 'అని తెలుస్తుంది' , కొండవీటి కళా స్రవంతి లింగారావు పాలెం, గుంటూరు వారి 'అభయారణ్యం', కల్పన కళా నికేతన్, నరసరావుపేట గుంటూరు వారి 'నోట్ దిస్ పాయింట్', మందుల మెమోరియల్ ఆర్ట్స్, విశాఖపట్నం వారి 'పితృవరం' కరుణశ్రీ కళా సమితి, బరంపురం ఒరిస్సా 'నారీ–భేరీ' ఎంపిక అయ్యాయి.

ఏకపాత్రల విభాగంలో మాయలఫకీర్ – ఎం. వెంకటసుబ్బయ్య, చెరుకుపల్లి, సుయేధన– బి. జ్ఞానసాగర్, మధిర, అన్నమయ్య – పి. వెంకటేశ్వర్లు, ప్రొద్దుటూరు, కుచేలుడు – ఎన్. ఆనందం, గుంతకల్లు, నారదుడు – నెల్లూరు శ్యామల రావు , విజయనగరం. అల్లూరి సీతా రామరాజు – ఎం. అర్జున రావు, హైదరాబాదు, శకుంతల – సాదినేని జయశ్రీ, హైదరాబాదు, దుర్యోధన – మేకా రామకృష్ణ, హైదరాబాదు, శ్రీనాధుడు – వి. వాయునందన శాస్త్రి, చీరాల, కుంతి – ఆర్. కృష్ణవేణి, గూడూరు, మాయల మరాఠి – డి. వేణుగోపాల్, గుత్తి, శకుని – పి.హరిప్రసాద రావు, ఒంగోలు, దుర్యోధన – డి. పాండురంగారావు, కందుకూరు, నక్షత్రక – బి. సత్యనారాయణ, బెలగాం, వీరపాండ్య కట్టబ్రహ్మన – పి. యతీంద్ర నాధ్, చీరాల, అశ్వత్థామ – జె. మెహన్ నాయక్, పెబ్బేరు, మరాఠీ – ఎ. సర్వారెడ్డి, పెబ్బేరు, భృగు మహర్షి – కె. హేమారెడ్డి, దుప్పల్లి, దుర్యోధన – జి. సుధాకర బాబు, హైదరాబాదు, దృతరాష్ట్ర – జి.కె. సుందవం, తిరుపతి, దుర్యోధన – శిల్పి వీరాచారి, తిరుపతి, భక్త రామదాసు – ఎ. ముని కృష్ణారెడ్డి, తిరుపతి ఎంపిక అయినట్లు నిర్వాహకులు తెలిపారు.



'అభినయ' ఆధ్వర్యంలో తెలుగు నాటకరంగ దినోత్సవ వేడుకల్ని ట్యాంక్‌బండ్‌పై జరుపుతున్న దృశ్యం



తెలుగు నాటక దినోత్సవం సందర్భంగా కళావాణి రాజమండ్రి వారు 'సుప్రజ్ఞ' అవార్డు కె.ఎస్. వెంకట్రావుకు అందజేస్తున్న దృశ్యం

## చెన్నైలో శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి నాటక ప్రదర్శన

తెలుగు ఉగాది, శ్రీరామ నవమి పండుగల సందర్భంగా శ్రీ వెంకటసాయి నాట్య మండలి చెన్నై వారు నరసింహ నగర్ పులియాన్ తోపు, చెన్నైలో ఏప్రిల్ 8వ తేది శ్రీ మద్విరాట్ పోతులూరి వీర బ్రహ్మేంద్ర స్వామి చరిత్ర పద్య నాటకాన్ని ప్రదర్శించారు.

తారక బ్రహ్మం దర్శకత్వం వహించిన ఈ నాటకంలో టి. బాబు, డి. సూర్యనారాయణ, డి. ఆదినారాయణ, జనమాల శ్రీనివాసులు, రామ మూర్తి, పంచా నారాయణ, దవనం వెంకటేశ్వర్లు, బి.ఎల్. నరసింహం, కె. మాలకొండయ్య, మార్తాటి రాఘువేంద్ర, వెంకటేశ్వరరావు, మర్రగంట్ల చెన్నయ్య, బొచ్చా చెన్నయ్య మొదలైన వారు నటించగా ఈ కార్యక్రమానికి అతిధులుగా వై. జయమూర్తి, ఎన్. మాలకొండయ్య, వి. వెంకటేశ్వర్లు, సి. మోహన్‌రావు, జి. శేఖర్, మురళిశెట్టి, శ్రీరాములు, జి. చెన్నయ్య, దేవదాసు పాల్గొనగా ఆర్.ఆర్. సురేంద్ర, సి. మోహన్ రావు పర్యవేక్షించగా సంస్థ ప్రధాన కార్యదర్శి దామ వరపు ఆదినారాయణ కార్యక్రమాన్ని విజయ వంతంగా నిర్వహించారు.

## పాలమూరు జిల్లా రంగస్థల వారోత్సవాలు

జిల్లా సాంస్కృతిక శాఖ, పాలమూరు జిల్లా రంగస్థల కళాకారుల సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో మార్చి 27 నుండి ఏప్రిల్ 2వ తేది వరకు పాల మూరు జిల్లా రంగస్థల నాటక వారోత్సవాలను మున్సిపల్ టౌన్ హాలునందు ఏడు రోజుల పాటు అత్యంత వైభవంగా కన్నుల పండుగగా నిర్వహిం చారు. ఈ కార్యక్రమం లో జిల్లా నలుమూలల నుండి కళాకారులు వివిధ కళా నైపుణ్యాలను ప్రదర్శించారు. పూర్తి నాటకాలు ఏకాంకికలు ఏకపాత్ర, భక్తిసంగీతం, భక్తి గీతాలను దాదాపు 35 కళాసంస్థలు, 200 కళాంశాలు, 500 మంది కళాకారులు తమ కళా నైపుణ్యాన్ని ప్రదర్శించి ప్రేక్షకుల నీరాజనాలను అందుకున్నారు. పూర్తి నాటకాలలో భాగంగా సంస్కార భారతి షాద్‌నగర్ వారిచే 'బాలనాగమ్మ' , పాలమూర్ ఆర్ట్స్ థియేటర్ మహబూబ్‌నగర్ వారిచే 'చింతామణి', జనతా సేవా సమితి మహబూబ్‌నగర్ వారిచే 'విప్రనారాయణ', సరస్వతీ కళా సమితి పెబ్బేర్ వారిచే 'సతీసావిత్రి' శ్రీ సత్య సాయి కళాసమితి అచ్చంపేట వారిచే 'రామాంజనేయ యుద్ధం', బళ్ళారి రాఘవ నాటక సమితి, జడ్చర్ల వారిచే 'హాలికుడు', శ్రీ మిత్ర కళా నాట్య మండలి వారిచే 'సత్యహరిశ్చంద్ర' నాటకములను ప్రదర్శించారు. ప్రతిరోజు ప్రదర్శనలకు ప్రేక్షకులు కుటుంబ సమేతంగా నాటకాన్ని చూడం చూస్తుంటే కార్యక్రమ నిర్వహకులకు, కళాకారులకు అంతులేని ఆనందం కలిగి కళలకు పూర్వవైభవం త్వరలోనే తప్పక వస్తుందనే నమ్మకం కలిగింది.

ఈ కార్య క్రమానికి అతిథులుగా జిల్లా కలెక్టర్ యం.జగ దీశ్వర్, యం.ఎల్.ఏ. స్వర్ణ సుధాకర్ రెడ్డి, జెడ్.పి. ఛైర్ పర్సన్ సీతాదయాకర్ రెడ్డి, పులివీరన్న, శివ కుమార్, సత్తూరు రాములు గౌడ్, మనోహర్ రెడ్డి, పల్లెర్ల రామ్మోహన్ మొదలైన వారు కార్యక్రమాలకు హాజరై కళాకారులను కళా సంస్థల ప్రతినిధులను సన్మానించి అభినందిం చారు.

ఈ కార్యక్రమాన్ని ఎన్.రాజేశ్వర రెడ్డి, వి. నారాయణ, శంకర్ గౌడ్, టి. కృష్ణ, బాగన్న గౌడ్, దుర్వాసురాజు, నరహరిరాజు, శివకుమార్, ఉమామహేశ్వర్, శ్రీరాములు, వెంకటేశ్వర రావు నిర్వహించారు.

## అభినయ ఆధ్వర్యంలో తెలుగు నాటక రంగ దినోత్సవం కందుకూరి జయంతి, బళ్లారి వర్ధంతి

అభినయ నాటకరంగ మాసపత్రిక ఆధ్వర్యంలో ఏప్రిల్ 16 సాయంత్రం 5 గంటలకు హైదరాబాద్ ట్యాంక్‌బండ్‌పై గల కందుకూరి వీరేశలింగం పంతులు విగ్రహం వద్ద తెలుగు నాటకరంగ దినోత్సవాన్ని జరిపారు. ఈ సందర్భంగా కందుకూరి విగ్రహానికి పూల మాలతో అలంకరించారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన నాటకరంగ ప్రముఖులు తాళ్ళూరి శివరామకృష్ణా రావు 'అభినయ' ఏప్రిల్ సంచికను ఆవిష్కరించి ప్రసంగిస్తూ ప్రభుత్వం తెలుగు నాటక రంగ దినోత్సవాన్ని కందుకూరి జన్మదినమైన ఏప్రిల్ 16వ తేదీని ప్రకటించటం పట్ల తన ఆనందాన్ని ప్రకటించారు. ఈ కార్యక్రమ అనంతరం ట్యాంక్ బండ్‌పై గల అంతర్జాతీయ నటుడు బళ్ళారి రాఘవ వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి కూడా పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో నాటకరంగ ప్రముఖులు డా॥ డి.యస్.యన్.



అభినయ ఆధ్వర్యంలో జరిగిన బళ్ళారి వర్ధంతికి విచ్చేసిన నాటకరంగ ప్రముఖులు ఆయనకు నివాళులర్పిస్తున్న దృశ్యం



నిజామాబాద్‌లో ఏప్రిల్ 15న మురళీకృష్ణ కళానిలయం వారు ప్రదర్శించిన 'అబ్బే ఏం లేదు' నాటికలో దృశ్యం

మూర్తి, డి.యస్. దీక్షిత్, విజయ ప్రకాష్, డా॥ ప్రసాద్ రెడ్డి, కోన హేమచంద్, టి.ఆర్. అడబాల, యం. రమణమూర్తి, డి. సురేష్‌కుమార్, వనం శంకరయ్య, భాగి శివశంకర శాస్త్రి, వి. బాబూరావు, కామేశ్వరరావు, జి.ఎల్.ఎన్. మూర్తి, బుజ్జి మరియు అనేక మంది రంగస్థల నటులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా తెలుగు నాటక రంగ దినోత్సవ సందేశాన్ని ఈ సంవత్సరం చాట్ల శ్రీరాములు ఇవ్వగా డా॥ ప్రసాదరెడ్డి చదివి వినిపించారు. ఈ కార్యక్రమాన్ని 'అభినయ' మాసపత్రిక ఎడిటర్ గద్దె శ్రీనివాసరావు విజయవంతంగా నిర్వహించారు.

## ఎ.ఎస్. రాజా నాటకోత్సవములు

విశాఖపట్నం-"కళాభారతి" ఆధ్వర్యం లో రాష్ట్రస్థాయి ఆహ్వాన సాంఘిక నాటికల పోటీలు ఏప్రియల్ 14, 15, 16, తేదీలలో నిర్వహించారు. సి.ఎస్.ఎన్. రాజు, ఎ.ఎస్. రాజా & డా॥ మంగళగౌరి, జ్యోతి ప్రజ్వలన జరిపగా ముఖ్య అతిధిగా :- ఎం. అప్పారావు, డాల్ఫిన్ మిల్క్‌ప్రొడక్ట్స్ (విశాఖ), ప్రధాన వక్తలుగా : కాత్యూర్తి భాస్కరరావు, సుంకరి ప్రభాకర్, చీఫ్ కన్వీనర్ కోట అప్పారావు (రావుజీ) నేతృత్వంలో 8 నాటికలు రాష్ట్రం నుండి ఎంపిక చేసి ప్రదర్శించారు. ఈ పోటీలకు ప్రాధమిక పరిశీలన స్క్రిప్ట్, స్క్రూటిని ఎ. రామలింగశాస్త్రి, వి. వాసుదేవరావు, డా॥ కె.జి. వేణు ఎంపిక చేశారు.

ఉత్తమ ప్రదర్శన : శ్రీ సద్గురు కళా నిలయం, గుంటూరు వారి బహురూపి, ద్వితీయ ఉత్తమ ప్రదర్శన : అభినయ, ఒంగోలు వారి తేరేనామ్, తృతీయ ఉత్తమ ప్రదర్శన : కళావాణి, ఉభయ గోదావరులు, రాజమండ్రి వారి మిధునం, ఉత్తమ రచన : ఎం.వి.ఎస్. హరనాధ రావు, (తేరేనామ్), ఉత్తమ దర్శకత్వం : పిళ్ళా సన్యాసిరావు, (కిరాతక ప్రశ్న), ఉత్తమ నటుడు : బసవరాజు జయశంకర్, (బహురూపి), ఉత్తమ నటి : సుజాత (మిధునం), ద్వితీయ ఉత్తమ నటుడు : ప్రసాదమూర్తి (మిధునం), ద్వితీయ ఉత్తమ నటి : ఎం. రత్నకుమారి (తేరేనామ్), ఉత్తమ ప్రతి నాయకుడు : సి.హెచ్. రజిత మూర్తి (ఆంబోతు), ఉత్తమ హాస్యనటుడు : సి.హెచ్. శివప్రసాద్ (తేరేనామ్), ఉత్తమ క్యారక్టర్ యాక్టర్ : ఎం.వి.ఎస్. హరనాధరావు (తేరేనామ్), ఉత్తమ సహాయ నటుడు: ఐ.రాజ్‌కుమార్ (పృథ్వీసూక్తం), ఉత్తమ రంగాలంకరణ : వి.నానాజీ & రామ చంద్రుడు (కిరాతకప్రశ్న), ఉత్తమ ఆహార్యం : టి. మురళీ & కోటేశ్వరరావు (బహురూపి), ఉత్తమ సంగీతం : సాంబశివరావు & కోటేశ్వర రావు (బహురూపి), జ్యూరీఅవార్డ్స్ : ఎస్.ఎ. శ్రీరామమూర్తి (దేశానికో కానుక) నాయుడు గోపి (ఆంబోతు)లకు బహుమతులు లభించాయి.

## అలహాబాద్‌లో నాటక పోటీలు

39వ జాతీయ బహు భాషా నాటక పోటీలు అలహాబాద్‌లో మార్చి 10 నుండి మార్చి 23, 2006 వరకు జరిగాయి. ఈ పోటీల్లో 8 రాష్ట్రాలనుండి ప్రాంతీయ భాషల్లో 65 టీములు పాల్గొన్నాయి. ఆంధ్రప్రదేశ్ నుండి విశాఖపట్నం వారి ఎన్.ఎన్.టి.ఎల్. కల్చరల్ కమిటి ప్రదర్శించిన "కాలుతున్న పూలతోట'' నాటిక ఉత్తమ ప్రదర్శన గా అలహాబాద్ నాట్య సంఘ్, ప్రెసిడెంట్ అవార్డు గెల్చుకుంది. ఈ నాటికను పైడిపాల రచించగా ఎ.ఎస్. ప్రకాశరావు దర్శకత్వంలో కె. అప్పారావు, టి.ఎ.రాజారావు, ఎల్.వి.రమణ,ఎస్.జి. జగన్నాధ రావు, ఆర్. శ్రీనివాసరావు, కె. ప్రకాశరావు ప్రధాన పాత్రలు పోషించగా కె.పి. నాదం సంగీత సహకారంతో బి. అప్పారావు, ఎ.ఆర్. మూర్తి సాంకేతిక సహకారంతో బహుమతి గెలుచుకున్నామని ప్రకాష్ తెలిపారు. కళాకారులను ఎన్.ఎస్.టి.ఎల్., డైరెక్టర్ వి. భుజంగ రావు, ఎన్.ఎస్.టి.ఎల్ కల్చరల్ కమిటీ చైర్మన్ సీనియర్ సైంటిస్ట్ కె.పి. గాంధీ, వర్క్ కమిటీ యూనియన్ నాయకులు, పలువురు సైంటిస్టులు అభినందించారు.

## పొన్నూరు కళా పరిషత్‌లో ఎన్నికైన నాటికల వివరాలు

గుంటూరు జిల్లా పొన్నూరులో గత 6 సంవత్సరాలుగా విజయవంతంగా జరుపుతున్న పొన్నూరు కళా పరిషత్ ఈ సంవత్సరం మే 12,13,14 తేదీలలో నిర్వహించనున్నట్లు అధ్యక్షులు ఆంజనేయులు నాయుడు తెలియజేశారు 12-5-2006 శుక్రవారం 'మిస్‌డ్ కాల్', 'వడ్లగింజలో బియ్యపు గింజ', 'అని తెలుస్తోంది'. 13.5.06 శనివారం 'నోట్ దిస్ పాయింట్', 'ఏరువాక సాగాలి', 'పానకంలో పుడక'. 14-5-06 ఆదివారం : 'ఆలోచించండి' , 'పుట్టింది ఎందుకో', 'మిధునం' నాటికలు ప్రదర్శించనున్నారు.



అలహాబాదులో ప్రదర్శించిన 'కాలుతున్న పూల తోట' నాటికలో నటించిన కళాకారులను సత్కరిస్తున్న ఎన్.ఎస్.టి.ఎల్. డైరెక్టర్ డా॥ వి. భుజంగ రావు



పాండిచ్చేరిలో ప్రదర్శించిన రాయబార దృశ్యంలో పి.జె. శర్మ, కుదర్తి వెంకటకృష్ణ, గణేష్ కుమార్

## పాండిచ్చేరిలో పద్యనాటక ప్రదర్శన

ఉగాది పర్వదినాన పాండిచ్చేరి ఆంధ్ర మహాసభ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన కార్యక్రమాలు ప్రేక్షకుల్ని ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ప్రముఖ సినీ, రంగస్థల నటుడు, పి.జె. శర్మ ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. సంస్థ అధ్యక్షులు చెవెలియర్, డా|| నల్లాం వెంకట రామయ్య స్వాగతోపన్యాసము చేశారు. పాండిచ్చేరి ప్రభుత్వ తెలుగురత్న అవార్డు గ్రహీత సుంకర రంగారావ్‌ని సన్మానించారు. సాంస్కృతిక కార్యక్రమంలో భాగంగా శ్రీ భాస్కర కళా సామ్రాజ్యం, హైదరాబాద్ వారు సమర్పించిన చారిత్రాత్మక, పౌరాణిక నాటకాలు రక్తి కట్టించాయి. ప్రతాపరుద్రీయంలో యుగంధర్ పాత్రధారి ప్రొ.జి.బి.రామకృష్ణశాస్త్రి నటన ప్రేక్షకుల మన్ననలనందుకొంది.

తెలుగుభాషలో ఎంతో ఆదరణ పొంది, తెలుగువారికే సొంతమైన పద్యనాటకం, తెలుగు వారి ప్రతిభను, ప్రతిపత్తిని చాటిచెప్పే పౌరాణిక నాటకం 'పాండవోద్యోగ విజయాలు' పడక సీను ప్రేక్షకుల్ని అలరించింది. ఇందులో బహుళ ప్రజాదరణ పొందిన పద్యాలను పాత్రధారు లందరూ రాగ, భావయుక్తంగా అవలీలగా గానం చేసి ప్రేక్షకుల మన్ననలను పొందారు.

నందినాటకాల పోటీలలో ప్రధమ బహుమతులు పొందిన శ్రీ కృష్ణ తులాభారం, శశిరేఖా పరిణయంలకు సంగీత దర్శకత్వం వహించిన బి.యజ్ఞనారాయణ తన ప్రతిభను హార్మోనియం వాయిద్యంలో కనబరిచారు. పాండిచ్చేరి శివకుమార్ తబలా వాయిద్యంలో సహకరించారు. నంది నాటక పోటీలలో ఆహార్యంనకు బహుమతి పొందిన పరమేశ్వర్ పాత్రధారుల్ని చక్కగా తీర్చిదిద్దారు.

పౌరాణిక నాటకంలో శ్రీ కృష్ణునిగా నైవేలి లిగ్నైట్ సంస్థలో అడిషనల్ చీఫ్ మేనేజర్‌గా పనిచేస్తున్న కుందర్తి వెంకటకృష్ణ, ధుర్యోధనుడిగా పి.జె. శర్మ, అర్జునుడుగా విజయవాడకు చెందిన గణేష్ కుమార్ తమ పాత్రలను సమర్ధవంతంగా పోషించారు.

## పద్యనాటక ఏకపాత్ర పోటీలు

వరంగల్‌లో పోతన విజ్ఞాన పీఠంలో పద్య నాటక పరిషత్ వారు 28,29 ఏప్రిల్ 2006 లో వరంగల్ జిల్లా స్థాయిలో పద్యనాటక ఏకపాత్ర పోటీల నేర్పరచగా 11 బృందాలు పాల్గొన్నాయి. నటులకు వేదిక, ధ్వని-రంగోద్దీపనం-దుస్తులు ఆహార్యంతో పాటు భోజన వసతి కల్పించి యీ పోటీలను నిర్వహించారు.

## వరంగల్‌లో తెలుగు నాటక దినోత్సవం

రంగస్థల కళాకారుల ఐక్యవేదిక చతుర్ధ వార్శికోత్సవాన్ని, కందుకూరి వీరేశలింగం జన్మదినం. తెలుగు నాటక దినోత్సవ వేదిక పై ఉదయం డా|| భండారు ఉమామహేశ్వర రావ్ వ్రాసిన 'కవి హృదయం' కవితా సంపుటి ఆచార్య కోవెల సుప్రసన్నాచార్య ఆవిష్కరింపగా ఆచార్య పేర్వారం అధ్యక్షతన, అద్దేపల్లి రామమోహన రావ్, శీలావీర్రాజు, డా|| అంపశయ్య నవీన్ ప్రముఖులు పాల్గొన్నారు.


16 ఏప్రిల్ సా|| డా||నేరెళ్ల వేణుమాధవ్ జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభమైన తెలుగు నాటక రంగ దినోత్సవ ప్రాధాన్యతను ప్రముఖ నటులు ఎస్.ఎన్.చారి వివరించి, స్వాగతం పలికారు. స్థానిక శాసన సభ్యులు బస్వరాజు సారయ్య ముఖ్య అతిధిగా పాల్గొని, వరంగల్‌లో 1.5 కోట్ల ఖర్చుతో కాకతీయ కళాక్షేత్రం కల్చరల్ కాంప్లెక్స్ త్వరలో నిర్మాణం కాగలదని అందుకు ప్రభుత్వ అనుమతి, నిధులు విడుదలైనట్లు తెలిపారు. విశిష్ట అతిధిగా ఎంబాడి రవీందర్, సన్మానితులుగా వనం లక్ష్మీ కాంతారావు, టి. సత్యనారాయణ, మట్టివాడ అజయ్‌లకు ఐక్యవేదిక పురస్కారాలనందిం చింది. చాట్ల శ్రీరాములు గారి తెలుగు నాటక రంగ దినోత్సవం సందేశాన్ని సభలో చదివి వినిపించారు. డా|| ఉమామహేశ్వర్రావ్ అధ్యక్షతన జరిగినయీ వేదికపై శతపతి శ్యామ్రావ్ కార్యదర్శి నివేదికను, సి.ఎస్.ఎన్.మూర్తి ఆర్ధిక నివేదికను అందించారు.

యీ సందర్భంగా నందిరాజారెడ్డి దర్శకత్వంలో ఆదివిష్ణు 'పండగొచ్చింది' నాటిక గిలిగింతలు పెట్టింది. ఇందులో శ్యామలర్రావ్, లింగంగౌడ్, జి.వి.బాబు, ప్రభాకర్, శ్రీధరస్వామి, మాధవి పాల్గొన్నారు. అనంతరం కృష్ణమూర్తి, వీరభద్రా చారి కృష్ణార్జునులుగా గయోపాఖ్యాన ఘట్టం ప్రదర్శించి ప్రశంసలందుకున్నారు.

## లలిత కళాంజలికి ఎంపికైన నాటికలు

లలిత కళాంజలి నాటక అకాడమీ (పాలకొల్లు) వారు. మే 25, 26, 27, 28 తేదీలలో నిర్వహించు 24వ అఖిల భారత స్థాయి నాటకోత్సవాలకు ఎంపికైన నాటికల వివరాలు.

గంగోత్రి - పెదకాకాని వారి 'మిస్స్‌డ్ కాల్', అరవింద ఆర్ట్స్ - తాడేపల్లి వారి 'ఏరువాక సాగాలి', కల్పనా కళానికేతన్ - నర్సరావు పేట,



'నోట్ దిస్ పాయింట్'లో ఒక దృశ్యం



డా॥ విజయకు సాహిత్య పురస్కారాన్ని అందజేస్తున్న డా॥ బోయి వెంకటేశ్వర రావు, ఐ.ఎ.ఎస్. (రిటైర్డ్)

'నోట్ దిస్ పాయింట్', నవజ్యోతి ఆర్ట్స్ – కావలి, 'అమ్మఒడి', కళాలయ – కొలకలూరి, 'పుట్టింది ఎందుకో', రంగయాత్ర – గుంటూరు "ఆలోచించండి'', వంశీనిరంజన్ కళాకేంద్రం – హైదరాబాద్, 'నకుదీర్ఘమిస్తే', మల్లాది క్రియేషన్ – హైదరాబాద్, 'తోడొకరుండిన' నాటికల్ని ఎంపిక చేసినట్లు కరస్పాండెంట్ మానాపురం సత్యనారాయణ తెలియజేశారు.

## డా॥ విజయకు సాహిత్య పురస్కారం

దాదాపు నలభై సంవత్సరాల చరిత్ర కలిగిన ఆంధ్ర సారస్వత సమితి మచిలీపట్నం వారు 2006 సంవత్సరానికి గాను సాహిత్య పురస్కారాలను ఏప్రిల్ 23వ తేది సువర్ణ కళ్యాణ మందిర్ మచిలీపట్నంలో వివిధ రంగాలలో సేవలందించిన వారికి ప్రదానం చేశారు. స్త్రీలు నాటకాన్ని చూడని, నటించని, రాయని ఈ రోజుల్లో నాటక రంగంపై ఇటీవల డాక్టరేట్ పుచ్చుకున్న డా॥ సమ్మెట విజయకు ఈ సంస్థ నాటక రంగం నుండి సాహిత్య పురస్కారానికి ఎన్నుకొని, సత్కరించారు. డా॥ బోయిన వెంకటేశ్వర రావు, ఐ.ఎ.ఎస్. (రిటైర్డ్), టి.ఎస్. నరసింహ రెడ్డి, ఐ.పి.ఎస్., మంగళగిరి ఆదిత్య ప్రసాద్, కొట్టి రామారావు మొదలైన వారు అతిథులుగా పాల్గొనగా 'నానీల నాన్న' బిరుదును డా॥ యన్.గోపికి ప్రదానం చేశారు.

## మార్కాపురంలో అభినయ ముఖచిత్రాల ఎగ్జిబిషన్

ప్రపంచ రంగస్థల దినోత్సవం సందర్భంగా శ్రీ కోడిరామమూర్తి, హెల్త్, స్పోర్ట్స్ & గేమ్స్ డెవలప్‌మెంట్ సొసైటీ మార్కాపురం (ప్రకాశం జిల్లా) ఆధ్వర్యంలో నాటక రంగంపై వ్యాస రచన పోటీలు, ఏకపాత్రా భినయ పోటీలు, అభినయ ముఖ చిత్రాలను లామినేషన్ చేయించి ఎగ్జిబిషన్ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమాన్ని సంస్థ అధినేత కాళంగి శ్రీనివాసులు విజయవంతంగా నిర్వహించారు.

## శిలువదారి నాటక ప్రదర్శన

ఇటీవల హైదరాబాదు రవీంద్ర భారతిలో అమృత వర్షిణి కల్చరల్ అసోసియేషన్ హైదరాబాదు వారు శిలువదారి పద్య నాటకాన్ని ప్రదర్శించారు. ఈ నాటకాన్ని కొల్లిపాటి జేమ్స్ రచించగా కనకాంబరం దర్శకత్వం వహించారు. ఇందులో కనకాంబరం, వారియర్, సి.వి.ఎన్. ప్రసాద్, దానం బొమ్మల, గాబ్రియల్, బాబురాజు, వి. బాబురావు, నవీన మొదలైన వారు నటించారు. ఈ కార్యక్రమాన్ని సంస్థ కార్యదర్శి వి.బాబురావు విజయవంతంగా నిర్వహించారు.

## కళ్ళు నాటక ప్రదర్శన

పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వ విద్యాలయం రంగస్థల కళల శాఖ ఆధ్వర్యంలో ప్రపంచ రంగస్థల దినోత్సవ సందర్భంగా మార్చి 28 నుండి ఏప్రిల్ 5 వరకు జరిగిన నాటక ప్రదర్శనలో భాగంగా గొల్లపూడి మారుతీరావు రచించిన 'కళ్ళు' నాటకాన్ని ఆర్. వినోద్ కుమార్ దర్శకత్వంలో మార్చి 28 తేది ప్రదర్శించారు. ఈ కార్యక్రమానికి తెలుగు విశ్వ విద్యాలయం ఉపాధ్యక్షులు ఆవుల మంజులత, సినీ దర్శకులు, నిర్మాత తమ్మారెడ్డి భరద్వాజ, మారుతీ శివాత్మ హాజరయి కళా కారులను అభినందించారు. ఈ నాటకంలో ఖాజా పాషా, నిరుపమాసునేత్రి, జి.రవి, ఎస్. రమేష్, పి. సాయిలు, కోనరంగస్వామి, కొమ్మూరి ప్రసాద్, గోపాల కృష్ణ, ఆర్. వినోద్ కుమార్ నటించారు.

## బకాసుర నాటక ప్రదర్శన


శ్రీ కళానికేతన్ సంస్థ ఏప్రిల్ 24వ తేది హైదరాబాద్ రవీంద్ర భారతిలో 'బకాసుర' నాటకాన్ని ప్రదర్శించారు. ఇందులో పి. నారాయణ రావు, వి.ఎల్. నరసింహారావు, పి.వి.ఎస్.ఆర్. కృష్ణమూర్తి మొదలైన వారు నటించారు. ఈ నాటకాన్ని ఎన్. తారక రామారావు నాటకీకరణచేయగా టి. సుందరం దర్శకత్వం వహించారు.

## చాట్ల శ్రీరాములుకి ప్రతిభామూర్తి పురస్కారం

శ్రీ కళానికేతన్ సంస్థ ఏప్రిల్ 16వ తేది హైదరాబాద్ రవీంద్ర భారతి ప్రాంగణంలో ఘంటసాల విగ్రహం వద్ద తెలుగు నాటక దినోత్సవ వేడుకల్ని జరిపింది. ఈ కార్యక్రమానికి శాసన సభ స్పీకర్ సురేష్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరవగా ఈ కార్యక్రమంలో ప్రతిభామూర్తి పురస్కారాన్ని తెలుగునాటక ప్రముఖులు చాట్ల శ్రీరాములుకి అందజేసి సత్కరించారు. ఈ కార్యక్రమాన్ని సంస్థ కార్యవర్గం విజయవంతంగా నిర్వహించింది.

## బి.వి.ఆర్. కళాకేంద్రం ఉగాది నాటకోత్సవాలు

బి.వి.ఆర్. కళాకేంద్రం తాడేపల్లి గూడెం వారు ఉగాది ఆహ్వాన నాటక పోటీలను మార్చి 30, 31, ఏప్రిల్ 1వ తేదీలలో తాడేపల్లి గూడెం ఆఫీసర్స్ క్లబ్ ఆవరణలోని మిలీనియం ఓపెన్



మార్కాపురంలో అభినయ ముఖచిత్రాల ఎగ్జిబిషన్‌లో కళాకారుల గురించి వివరిస్తున్న కాళంగి శ్రీనివాసులు



తెలుగు నాటక దినోత్సవ సందర్భంగా కళావాణి రాజమండ్రి వారు 'రసజ్ఞ' అవార్డును సి. హెచ్. రజిత మూర్తికి అందజేస్తున్న దృశ్యం

ఎయిర్ థియేటర్ నందు ఆనందోత్సాహాల మధ్య నిర్వహించారు.

ఈ కార్యక్రమానికి అతిథులుగా అద్దెపల్లి శేషుబాబు, కొట్ట సత్యనారాయణ, ఈతకోట భీమ శంకరరావు, డాక్టర్ ఆర్. రాము, పళ్ళావఝుల రామకృష్ణ శర్మలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నూతలపాటి సాంబయ్య ఉగాది పురస్కారాన్ని అందించి ఘనంగా సన్మానించారు. అనంతరం, ఆ! అమ్మఒడి, నేషనల్ ఫ్లాగ్, 'సీనియర్ సిటిజన్', 'వీలునామా', 'ఆలోచించండి', కిరాతక ప్రశ్న', 'మేనరికం' నాటికలను ప్రదర్శించారు. బహుమతి ప్రధానోత్సవ కార్యక్రమానికి పత్తి శేషయ్య, శ్రీనివాస జీవన్, వేమన, పి. సాయికుమార్, అనంతరామ్, టి.ఆర్. త్యాగరాజు విజేతలకు బహుమతి ప్రధానం గావించారు.

## ఆంధ్రప్రదేశ్ థియేటర్ ఆధ్వర్యంలో తెలుగు నాటకరంగ దినోత్సవం

ఆంధ్రప్రదేశ్ థియేటర్, అక్కినేని గురుకుల అభినయ విద్యాలయమ్ వారి సంయుక్త ఆధ్వర్యములో సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఏప్రిల్ 16వ తేది తెలుగు నాటక దినోత్సవాన్ని జరిపారు. తొలి తెలుగు రచయిత, దర్శకులు, ప్రయోక్త అయిన కందుకూరి వీరేశ లింగం పంతులుచే రచింపబడి ప్రదర్శింప బడిన తొలి ఆధునిక నాటకం 'వ్యవహార ధర్మ బోధిని' ని ప్రదర్శించారు.

సభకు ముఖ్య అతిథిగా కె.వి. రమణ, ఐ.ఎ.ఎస్., కమీషనర్, సమాచార, పౌర సంబంధాల శాఖ ప్రత్యేక ఆహ్వానితులుగా ఆచార్య మొదలి నాగభూషణశర్మ, రంగస్థల, దర్శకులు, డా॥ డి.ఎస్.ఎన్. మూర్తి అసోసియేట్ ప్రొఫెసర్, కేంద్రీయ విశ్వ విద్యాలయ, ఆత్మీయ అతిథులుగా జి.ఎస్.ఎన్. శాస్త్రి, భానుప్రకాష్, సి.ఎస్.రావు, అబ్బూరి ఛాయాదేవి, నటి విజయలక్ష్మి పాల్గొన్నారు.

సభానంతరం అక్కినేని గురుకుల అభినయ విద్యాలయం విద్యార్థి కళాకారులచే నాటికల ప్రదర్శన కావించారు. అందులో 'రాయి' , రచన గోపాల రాజు, దర్శకత్వం పరవాడ శ్యామ్ ప్రసాద్, 'గుడుగుడు గుంజం' రచన : బలరాం మూర్తి, దర్శకత్వం : డా॥ భరద్వాజ 'అదీసంగతి' రచన : ఎన్.ఎస్. నారాయణ బాబు, దర్శకత్వం : డా॥ భరద్వాజ, 'బెస్ట్ ఆఫ్ లక్' రచన : ఎన్.ఎస్. నారాయణబాబు, దర్శకత్వం డా॥ భరద్వాజ ఈ నాటికలను ప్రదర్శించారు. ఈ కార్యక్రమాన్ని దీక్షిత్ డి.యస్. విజయవంతంగా నిర్వహించారు.

## కళావాణి అవార్డుల ప్రదానోత్సవం

కళావాణి రాజమండ్రి వారి వార్షికోత్సవ ఉత్సవాలను తెలుగు నాటక రంగ దినోత్సవం ఏప్రిల్ 16న నిర్వహించడం గత ఎనిమిది సంవత్సరాలు రివాజుగా వస్తున్నది. ఈ సందర్భంగా నాటక రంగ ప్రముఖుల పేర నెలకొల్పిన వివిధ అవార్డులను, ప్రతిభ గలిగిన నాటక రంగ ప్రముఖులకు అందించి వారిని సత్కరించుకుంటున్నది. అందులో భాగంగా ఏప్రిల్ 16న టౌన్‌హాల్ కళామందిరంలో ఈ వేడుకలను మనో హరంగా నిర్వహిం చారు. ఆ నాటి సభా కార్యక్రమానికి గూడూరి రాధిక, శ్రీకాకుళపు శివరామ సుబ్రహ్మణ్యం, డా॥ వేణు కుమార్, డా॥ పి. చిరంజీవినీ కుమారి, తల్లావఝుల పతంజలి శాస్త్రి, డా॥ ఆర్. రాము, డా॥ గూడూరి శ్రీనివాస్, రాయప్రోలు భగవాన్, బాలచందర్, గుంటూరు, డా॥ చెలికాని స్టాలిన్, తుమ్మిడి రామ్ కుమార్, జవ్వాది రామారావు, కె.ఎస్.ఎన్.గుప్త, గంధం వెంకట రామా రావు, జగన్నాధం, వెంకట రెడ్డి, ఆకుల వీర్రాజు, వెత్సా నాగేశ్వరరావు, వేమన నాగభూషణ రావు, బొడ్డు బుల్లబ్బాయి పాల్గొని సభకు నిండుదనాన్ని తెచ్చారు.

సభలో కీ॥శే॥ ముదునూరి రామన్న పేరు మీద అందిస్తున్న 'విస్మృతి' అవార్డును చిత్రకళ ప్రముఖులు గువ్వల కెనడికి కీ॥శే॥ టి.జె. రామ నాధం పేరున 'అభిజ్ఞ' అవార్డును దర్శకులు డా॥ పి. బాలకోటయ్యకి, కీ॥శే॥ అమర ప్రసాద్ పేరున 'రసజ్ఞ' అవార్డును నటులు, సి. హెచ్. రజితమూర్తి కి, కీ॥శే॥ మలిరెడ్డి బాబి పేరున 'మనోజ్ఞ' అవార్డును విశ్లేషకులు తమ్మారెడ్డి రఘురామారావు కు, కీ॥శే॥ బి. ఇంద్రకుమార్ పేరున 'సుప్రజ్ఞ' అవార్డును కళాపోషకులు, కోటపల్లి సత్యవెంక ట్రావుకు, కీ॥శే॥ గంధం నాగసుబ్రహ్మణ్యం పేరున 'కౌముది' అవార్డును సామాజిక, కళారంగ సేవకులు, డా॥ జి. రవికృష్ణకు ప్రదానం చేసి వారిని ఘనంగా సన్మానించారు.

సభలో ముందుగా కళావాణి ఉభయ గోదావరుల వారు 'నేషనల్ ఫ్లాగ్' నాటికను రసవత్తరంగా ప్రదర్శించారు. కొత్తపల్లి బంగార్రాజు రచించిన 'నటశిక్షణాలయం' గ్రంధాన్ని కళా పోషకులు పంతం సీతారామ్మూర్తి ఆవిష్కరించారు.

ఈ కార్యక్రమాన్ని కళావాణి కార్యదర్శి యం. ప్రసాదమూర్తి మరియు కార్యవర్గ సభ్యులు విజయవంతంగా నిర్వహించి అందరి మన్ననలను అందుకున్నారు.

## వనపర్తి 'స్వర్ణముఖి' అకాడమి వారి ఉగాది పురస్కారాలు

మహబూబ్‌నగర్ జిల్లా వనపర్తి స్వర్ణముఖి ఆర్ట్స్ అకాడమి వారు ఉగాది సందర్భంగా నాటి–



జాబిల్లి కల్చరల్ అసోసియేషన్ నిజామాబాదు వారు సమర్పించిన నల్ల బంగారం నాటికలో ఒక దృశ్యం

నేటి-మేటి కళాకారులకు 'నటకాస్తుభాల' పేరిట ఉగాది పురస్కారాలను అందించారు.

ఈ కార్యక్రమానికి అతిథులుగా సీనియర్ న్యాయవాది జగన్నాథ్‌రెడ్డి, డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్, బి.ఎల్.ఎన్. మూర్తి ఉపన్యాసకులు రంగస్వాతి తదితరులు పాల్గొని కళాకారులను సత్కరించారు.

సన్మానగ్రహీతలు, రంగస్థల నటులు, దర్శకులు, టి.వి. రంగయ్య, నటులు విద్వాన్ బృంగి పుల్లయ్య, నటులు పి. బాలస్వామి, బహుముఖ ప్రజ్ఞాశాలి బైరోజు దామోదరాచార్య, నటులు కోట్లహేమారెడ్డిలను ఘనంగా సన్మానిం చారు. ఈ కార్యక్రమాన్ని సంస్థ డైరెక్టర్ వంగిపురం నీరజాదేవి, కార్యదర్శి వి. మురళిలు విజయవంతంగా నిర్వహించారు.

## కళాకౌశల రంగస్థల పురస్కారాలు

జి.వి.ఆర్. కల్చరల్ ఫౌండేషన్ చతుర్థ వార్షికోత్సవ వేడుకలను శ్రీ త్యారాయ గానసభ హైదరాబాదు నందు ఏప్రిల్ 3వ తేదిన వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డా॥ ఎం. మంజులత, ఉపాధ్యక్షులు పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వ విద్యాలయం, ఆత్మీయ అతిథులుగా యం.వి. రామచంద్రరాజు, డి.ఐ.జి., రవికొండబోలు యు.యస్.ఎ., పి. విజయబాబు, డా॥ పావులూరి శివరామయ్య, డి. సురేష్‌కుమార్, ప్రగతి తదితరులు పాల్గొని కళారంగానికి విశేష సేవలందిస్తున్న కళామూర్తులకు 'కళాకౌశల రంగస్థల' పురస్కారాలను అందజేశారు. నాటక రంగంలో విశేష సేవలందించిన చాట్ల శ్రీరాములు, నూతలపాటి సాంబయ్య, జీడిగుంట రామచంద్ర మూర్తి, ఈదర ప్రభాకరరావు, కె.యస్.ఆర్. ప్రసాద్‌లకు అంద జేశారు. అలాగే 'పొట్ట పల్లి సీతా రామయ్య స్మారక సాహితీ విమర్శ' పురస్కారాన్ని డా॥ గాజులపల్లి రామచంద్రారెడ్డికి అందజేశారు. ఈ కార్యక్రమాన్ని గుదిబండ వెంకటరెడ్డి, కె.మురళీకృష్ణ విజయవంతంగా నిర్వహించారు.



కళాకౌశల అవార్డుతో ఈదర ప్రభాకరరావును సత్కరిస్తున్న రవి కొండబోలు, డా॥ పావులూరి శివరామయ్య, చిత్రంలో జి.వెంకటరెడ్డి, కె.మురళీ కృష్ణ

## త్యాగరాయ గానసభలో మధుశ్రీ జయంతి ఉత్సవం

కీ॥శే॥ చుండూరి మధుసూదనరావు (మధుశ్రీ) 79వ జయంతి ఉత్సవాలను హైదరాబాదలోని శ్రీ త్యాగరాయ గానసభలో ఆంధ్రప్రదేశ్ థియేటర్ వారి ఆధ్వర్యములో ఏప్రిల్ 7వ తేదిన పండుగగా నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో సభాధ్యక్షులుగా ఎన్.టి.ఆర్. రంగస్థల పురస్కార గ్రహీత, ఆచంట వెంకటరత్నం నాయుడు, ముఖ్య అతిథిగా మాడుగుల నాగఫణిశర్మ, ప్రత్యేక ఆహ్వానితులుగా సి.ఎస్.రావు, ఓలేటి పార్వతీశం, మొక్కపాటి కృష్ణమోహన్, ఎన్. దుర్గాప్రసాద్, వేమూరి రామయ్య, బుఱ్ఱా సుబ్రహ్మణ్యశాస్త్రి, కవిపురవు కామేశ్వరరావు, గుమ్మడి గోపాలకృష్ణ, జె. సిద్దప్ప నాయుడు, చిల్లర కృష్ణమూర్తి, జి.ఎస్.ఎన్.శాస్త్రి, ముత్తినేని లక్ష్మి పాల్గొని అభినవ రామదాసు, నటకా వతంస, సహజనటనా ధురీణ, అభినయాభిజ్ఞ వంటి బిరుదులు పొంది కళా రంగానికి విశేష సేవలందించిన మధుశ్రీ విరచిత మధుమానస పుస్తకా విష్కరణ మరియు 'మధుశ్రీ కళా వేదిక' సంస్థను ప్రారంభిం చారు. సభానంతరం భాగి శివశంకర శాస్త్రిచే 'రామదాసు' కారాగార సన్నివేశ దృశ్యాన్ని ప్రదర్శించారు. ఈ కార్యక్రమాన్ని అక్కినేని అభినయ గురుకుల విద్యాలయం డైరెక్టర్, ఆంధ్రప్రదేశ్ థియేటర్ వ్యవస్థాపకులు దీక్షిత్ డి.యస్. విజయవంతంగా నిర్వహించారు.


# అభినయ నేషనల్ థియేటర్ ఫెస్టివల్ - 2006

*అభినయ నాటక రంగ మాసపత్రిక అగస్టు 9,10,11, తేదీలలో భారతదేశంలో వివిధ భాషలలో ప్రఖ్యాతి చెంది, దేశ విదేశాలలో సైతం ప్రదర్శించబడుతున్న 6 నాటకాలను మూడు రోజుల పాటు రోజుకు రెండు నాటకాల చొప్పున హైదరాబాద్‌లో జరుగనున్న నేషనల్ థియేటర్ ఫెస్టివల్-2006లో ప్రదర్శించనున్నారు. వైవిధ్యమైన ప్రదర్శనా రీతులు కల ఈ నాటకాలు తెలుగు నాటక రంగానికి ప్రయోజనకారిగా ఉంటాయని చెప్పవచ్చు. అలానే దేశంలో నాటకరంగ పోకడలు తెలుసుకునే వీలు మన కళాకారులకు, దర్శకులకు, రచయితలకు కలుగుతుంది. మూడు రోజుల పాటు జరిగే ఈ ఉత్సవంలో నాటకాభిమానులు ఎవరైనా పాల్గొనవచ్చు కేవలం డెలిగేట్స్‌కి మాత్రమే ఈ ఉత్సవంలో మాత్రమే ప్రవేశముంటుంది. మూడు రోజుల ఉదయం 10 గంటల నుండి రాత్రి 9 గంటల వరకు జరిగే ఈ కార్యక్రమాలలో పాల్గొనే డెలిగేట్స్‌కి భోజన, వసతి సౌకర్యం కల్పించ బడుతుంది. ఇందులో కేవలం ఏడు వందల డెలిగేట్స్‌కి మాత్రమే ఇందులో పాల్గొనే అవకాశం ఉంది. మిగతా వివరాలకు క్రింది చిరునామాలో సంప్రదించండి. లేదా ఫోన్ చేయండి.*

**అభినయ, నాటకరంగ మాసపత్రిక, 6-1-181/1, ఓల్డ్ సి.ఐ.బి. క్వార్టర్స్, ఖైరతా బాద్, హైదరాబాద్ - 500 004.**

**ఫోన్ :9391111622.**

# ESSENCE OF ABHINAYA

It is heartening to note that the Government of Andhra Pradesh have taken initiative to give official recognition to 'Telugu Theatre Day' (16th April) which has hitherto been conducted by various drama organizations in the State at their own accord. A G.O. to this effect has also been issued by Government which means that 'Telugu Theatre Day' will be conducted every year as State function. The theatre-lovers all over the State are immensely pleased to hear the decision. They feel like placing the drama on the pedastal of glory. But it is yet to see what the Government would offer on such occasions to the theatre world.

In 'Abhinaya' reviews on 'Nandi Drama Festivals' are being published. The intention behind review is to offer an opportunity to artists, directors and playwrights to rectify the defects, if any, pointed out therein. Merits and demerits do find place in the review. In any case the reviewers do not resort to mudslinging or try to belittle any artist in the drama. We always take assiduous care so that no harn word is crept into the criticism. Participants in drama cimpetitions are therefore expected to take the comments in lighter vien and with sportsman's spirit. In this connection, we also make it clear that the views expressed in reviews are the individual opinions of the reviewers concerned and as such, they need not be construed necessarily as the opinions of Abhinaya.

No theatre can be said to be complete and self sufficient unless it proceeds in tune with the times. It must watch the changes and developments taking place in other places and languages as well. Exchange of views and techniques will go a long way in bringing about revolutionary changes in any field of activity. Theatre is not an exception to it. With this view 'Abhinaya' proposes to conduct 'National Theatre Festival 2006' in Hyderabad in order to fecilitate theatre-persons of different languages to come under one roof to exhibit their histrionic talents in their native language. This will surely enable them to learn latest trends in the field of drama and in turn get themselves enlightened and equiped with modern developments prevailing in various theatres of our country. Thus the three items referred to above have been mentioned in the editorial of this issue.

As usual, variety of articles appear in this issue. Kanamala Raghavulu in his article gives out exhaustive material on Abburi Varaprasada Rao, a great actor who rendered a good deal of dedicated service to the field of Telugu drama for four decades.

The article on 'Children theatre' written by Altaf develves into the origin and evolution of children theatre.

Dr. Dhwana Sastry in his illuminating article on "kavigaaru" reveals interesting and valuable information about the life and services of Kavigaru, all round genius of Telugu field. The circumstances under which he served the theatre are revealed in Chronological fashion in this article. This will certainly inspire the present generation to emulate his ideals.

The reviews on the 'Nandi Drama Festivals' written by Gedela Rama Rao and Gandavaram throw light on merits and demerits of each play and playlets staged at Tirupathi.

In the last issue of Abhinaya, G.S.N. Sastry, a Veteran actor and director made certain comments disagreeing with the views expressed by Gedala Rama Rao. For this, Rama Rao, while adhering to his original stand, sent his reply. He has substantiated his views. His point of view is published in this issue for the benefit of our readers as well as theatre-lovers. Reaction of Ramanuja Suri, another artist is also published simultaneously.

In 'Kalatarangalu' T.V. Rangaiah gives out elaborate information regarding the cultural activities taken place in different parts of Andhra Pradesh.

# J. SIDDAPPA NAIDU

## A Luminary of Telugu Stage

Gandavaram Subbarami Reddy

Sri Siddappa Naidu is one of the stalwarts of Telugu theatre who has been serving the field for the last six decades in different capacities as actor, director and producer. He is also an enthusiastic spectator of dramas. His presence is inevitable in every cultural programme conducted in twin cities. He is the first man to come to any cultural programme and the last one to leave the hall. Even at this age of 82 he seldom fails to watch any play, particularly mainden performance.


Siddappa Naidu is affectionately called as 'Daddy' by youngsters by virtue of his amiable, friendly and pious nature. He is considered to be 'Ajatha Sathru'. Sri Naidu endeared himself with one and all. He is old among the old generation and young among the young generation.

Siddappa hails from B.R. Palli, a remote village in Chittoor district of Andhra Pradesh. He belongs to agricultural family. He was born on 7th December, 1923. He completed primary education in his native place high school and college education at Madanapallli.

In his boyhood days Siddappa used to watch puppet shows and other indigenous folk arts exhibited by itinerant troupes. He had also occasion to watch the plays staged by Gubbi Veeranna Company and also Surabhi Company. All these made powerful impact on Siddappa so as to make him ready to step into the theatrical field in the years to come.

In the meanwhile Siddappa was attracted towards freedom struggle. At the age of twelve he involved himself with freedom fight and actively participated in quit India Movement and incurred the displeasure of the district authorities. As a result he was arrested as many as 17 times by the police. But as he was minior in age the police let him off with severe warning. This shows how he inbibed the spirit nationalism and patriotic zeal even at that tender age.

His course of life turned a different turn in 1946. He got appointment in Secretariat where he found a congenial atmosphere for fulfilling his cherished desire for participating in dramas. He has taken initiative to start Secretariat Cultural Association by collecting like-minded employees. This Association is still flourishing with flying colours. As actor and director Siddappa Naidu acted in Prataparudriyam, Alexander, Vasanthasena, Sakunthalam, Sri Krishna Rayabaram, Nayakuralu, Chanakya, Malapalli, Galivana, Kappalu, Lepakshi, Padayulu Pedavulu, Bobbili Yudham and a number of plays. Secretariat Cultural Association bagged many prizes in drama competitions. In civil services drama competitions organised at National level Siddappa Naidu was adjudged 'Best Actor' three times. It is an extraordinary achievement in dramatic sphere.



J. Siddappa Naidu

Under Siddappa's direction hundrreds of amateur artists have become gems. Naidu even after retirement did not keep quiet. He went on his extending helping hand to a number of Associations.

Siddappa Naidu is an adept in directing historical plays and social plays with rural background. In recognition of his outstanding services to the theatre, Government of A.P. honoured him with the prestigious N.T.R. Theatre Award. Many cultural organisations in and around the state have also honoured him - Potti Sreeramulu Telugu University, Sri Kala Niketan, Yuvakalavahi, Kala Sagar etc to name a few.

Siddappa Naidu strongly believes in sicentific approach to theatre arts. This is evident in his active participation in the activities taken by A.R. Krishna, Vetaran actor and director. Siddappa has given fullest cooperation to A.R. Krishna in conducting 'Acting School' and Repertory attached to it. As a member of erstwhile A.P. Sangeetha Nataka Akademy he rendered a good deal of service for the amelioration of Telugu drama and theatre.

Telugu theatre is surging ahead with selfless and dedicated workers like Siddappa Naidu. His commitment and attachment to theatre are indeed leading lights to the present and future generations. Siddappa Naidu is unique in his own way ! ❋

# THE REAL PICTURE OF TELUGU DRAMA

**Gandavaram Subbarami Reddy**

**(From the Last Issue)**

Raavi Kondala Rao occasionally writes for the stage. To his credit he wrote fifteen plays and playlets. He is a stage actor and cine artist besides a play wright. All his works are humour-oriented.

'Kukkapilla Dorikindi' (Got the Missing Dog) is a comedy aimed at ridiculing the opportunistic tendencies in our society. A gentleman's dog is found missing. The worried gentlemen annuounces a reward for dog-restoration. Thereupon a number of people approach him with different dogs and start harassing him. Unable to bear that nuisance he makes announcement afresh that he got the missing dog.

'Katha Kanchiki' (Story went to Kanchi), 'Swayamvaram' (self selection of bridegroom) of the same writer were also staged successfully.

Angara Surya Rao yet another writer is also noted for his humorous playlets. 'Kalodha rakulu' (Saviours of Art), 'Streelaku Pratyekam' (Special for ladies) are message oriented comedies. The later playlet consists of all female characters.

**Miscellany :**

G. Narayana Rao, popularly known as 'Kavya Sri' wrote some one-act plays of which 'Manavudu' (The Man) and 'Sweekaram' (Receiving) are praise worthy both for thier literary and production values.

A person is sent to jail for no fault of his. After completing term he is released from the Jail. On his way to native place he stops at a railway station. Incidentally he meets the persons who are responsible to send him to jail. He thought of killing them but could not do so after listening to their explanations. He exonerates them with divine heart. In fifties this was a favourite play for all amateur assocaitions. No of performances is countless. His second playlet 'Sweekaram' deals with 'black mail'. A married woman is very much annoyed by the harrassment of her past lover. After coming to know of her mental suffering, her husband takes the initiative of punishing the culprit and takes her into confidence with generous heart. This playlet also enjoyed appreciation of all sections of audience.

'Vimuktudu' (The man who is relieved) of Hitha Sri is also one of the prominent playlets of this period. This playlet is about a person who is relieved of his guilt. A youngman who is unemployed, on a spur of the moment committed an offence of theft. But from that very moment he is involved in mental struggle. According to the dictates of his conscience he replaces the stolen amount and the next moment feels a great relief.

N.R. Nandi made his mark as a playwright with his first one-act play 'punyasthati' (Holy place) in which he describes undersirable practices in holy, places. In his other play 'Chavakudadu' (one should not die) the author laid emphasis on moral values. One may die but should not lose moral strength is the message.

Before I conclude this review of special mention has to be made about Karepu Apala Swamy who wrote 15 plays and playlets during 1950 and 60. His dramatic literature reveals that he always stands for the cause of the downtrodden.

'Eeroju Bracket' (Today's Bracket), 'Cutjoker', 'Balipeettam' (Altar) and 'Sangharshana' (Struggle) - In all these plays he ventilated the problems of the suffering community. He also tried to inculcate a spirit of oneness among them to face any challenge. To take the message to the doorsteps of the sweated labour class he employed simplest style of writing. The dialogues appear sometimes rough and crude. His play-lets are subjected to blanket criticism. It is a pity that his plays seldom find place in the literary criticism of drama critics and research scholars.

**Retrospection :**

Taking into consideration of the plays and playlets produced during this decade (1950-59) it may be conceived that significant changes have taken place in content and form in the realm of Telugu drama.

Apart from welcoming

changes some undesirable changes are also conspicuous during this period.

Change in dialect : In the latter part of 19th century, play writing was only in classical style (Grandhika or Bookish Style). The situation has gradually been shifted to spoken language in 20th century. Gurajada Appa Rao with his famous 'Kanya Sulkam' (Bride's Price) had spearheaded the movement of Spoken language as far back as 1892. To this end, News Papers, Journals have had their share in bringing the language to the doorsteps of the common man. Needless to say that 98% of the dramatic literature published in this decade was only in 'Vaduka Bhasha' (Spoken language). However, some play writers continued to write historical and muthological dramas in classical style only. Some Pandits compulsorily adopted classical style while preparing text books intended for High Schools and Colleges. Variety of themes : Variety in subject matter is quite evident in the dramtic literature of this decade. dramatist of this period bade goodbye to Saints, Maharshies, Rajas and Zamindars in their dramas. The common man and the man below the poverty line have become heroes in the newplays.

Burning problems such as hunger, unemployment, poverty, exploitation by big landlords, untold suffering of the middle class and labour class, misuse of power by the officers as well as politicians, corruption, dowry system, atrocities in the name of God and religion, outmoded customes, economic inequalities and the like, have become favourite subjects for the playwright's pen. The writers have come down from the Himalayas to the earth and drew inspiration from day-today life, contemporary society and environment. Some writers seemed to have leaned towards humanism, with the motto 'Hate the sin not the sinner'. The writers sympathised with the Victim of circumstances.

In this era some writers wrote protest plays questioning the persons at the helm of affairs as to their inactivity and complacency towards people's problems. They criticised the leaders for their self aggrandizement - Eg. 'Ida Swarajyam' (Is it independence). 'Evarudonga' (Who is the thief?) etc., Very few historical and mythological plays saw the light of the day during this decade. Infact, writing of historical and puranic plays in on the verge of extinction. Only reputed plays such as 'Pandavodogam', 'Gayopakhyanam' Tulabharam, harischandra and a few others have been performed. They are still being staged in all parts of the state especially in villages even in ths present times.

For want of encouragement and patronage new dramas in traditional style are not being attempted to either by the play wrights or performers. Unless the traditional drama is revitalised, revived and reshaped so as to suit the tastes of present generation there is no hope for survival of traditionala drama in future. Necessary steps need be taken to protect, preserve and propagate for the generations to come. In this context it is not out of place to mention here that the Government of Andhra Pradesh recently seems to have taken up a project to preserve the plays & players in the shape of Videos. This is indeed a welcome step in the right direction which has to be emulated by others too.

Back again - Although playlets outnumber the plays produced in this period, qualitatively the plays stand in the first row by virtue of their literary excellence and production values.

**New Experiments :**

Some writers produced plays with scientific and rational approach to the problem. (Eg. Viswasanthi, Pragati, Prardhana - to mention a few) Mime plays came into existence (Santhi, Atom Rickshawwala etc.) Crime Plays have been introduced to Telugu Theatre by Prakhya Sree Rama Murthy. It is surprising to note that no other writer ever attempted to write crime plays after Prakhya. Plays based on Psychology have been popular in this decade.

**To be continued .....**

Printer, Publisher & Owned by : Gadde Srinivas Rao, on befalf of Sree publications, # 6-1-181/1, Old C.I.B. Quarters, Khairatabad, Hyderabad - 500 004.
Phone: 040-55883036. Cell: 9391111622, Printed at: Plano Graphers, 5-8-300, Chirag Ali Lane, Mahesh Nagar, Hyderabad. Ph: 23203390
**Editor: Gadde Srinivasa Rao**